విజ్ఞానప్రచారిణీ గ్రంథమాల — 9

సంపాదకుడు:

పింగళి లింబాద్రిరెడ్డి.

UNIVERSITY OF HYDERABAD
LIBRARY

# విషములు: తచ్చికిత్సలు.

గ్రంథకర్త:

డాక్టర్ ఓ. రాఘవరంగారావు ఎం.బి. (హెంచ్.)

1926

సర్వస్వామ్య సంకలితము

మొదటికూర్పు.
1,000 ప్రతులు.

University of Hyderabad
LIBRARY
Acc. No. 29401
Dated 13.9.87
Hyderabad - 500 134.

ఇనుగుర్తి:
విజ్ఞాన ప్రచారిణీ ముద్రణాలయము.

2 అజూర్ సన్ 1336 ఫసలి.
క్షయ సం॥ర ఆశ్వయుజ శు ౧

వెల: రూపాయి ఎనిమి దణాలు.

# మహారాజపోషకులు.

మహారాజరాజశ్రీ శ్రీ శ్రీ చాకుంట శివశంకర రావు. [దేశముఖ్, దేశపాండ్యా.] గారీ గ్రంధమాలకు మహారాజ పోషకులుగా చేరి యుద్ధరించుటకు వాగ్దాన మొసగి యున్నారు. రాబోవు గ్రంథము యందు వీరియుదార భావము వెల్లడించుట కవకాశ మొసంగెదరని నమ్ముచున్నారము.

## రాజపోషకులు.

౧ మ. రా. రా. శ్రీమాన్ పండిత మాడపాటి హనుమంత రావుగారు (హైకోర్టుప్లీడర్) దక్షిణ హైదరాబాదు.

౨ మ. రా. రా. శ్రీమాన్ కోట వెంకటరామ నృసింహా రెడ్డిగారు. మడక (హుజూరాబాదు)

౩ మ. రా. రా. శ్రీ పునుగోటి మంగారావుగారు. కొడిమేల, (జగిత్యాల తా॥)

---

## పోషకులు.

౧ మ. రా. శ్రీ కామగంటి నారాయణరావుగారు. ముత్యంపేట (జగత్యాల)

౨ మ. రా. శ్రీ ఊట్కూరి వీరారెడ్డిగారు. చప్యాల.

౩ మ. రా. శ్రీ ఊట్కూరి వేంకటరెడ్డిగారు. పూడూరు

౪ మ. రా. శ్రీ నెమలికొండ వేంకటేశ్వరరాయ శర్మగారు. పూడూరు

౫ మ. రా. శ్రీ కటంగూరు రాఘవరెడ్డిగారు వకీలు,
(హనుమకొండ)

---

## సహాయులు.

౧ మ. రా. శ్రీ కోటకృష్ణారావుగారు (కంట్రాక్టరు అబ్కారి)
జగిత్యాల.

౨ మ. రా. శ్రీ ఆర్. కృష్ణయ్యగారు. (తాలూకా ఆఫీసర్
ఆప్కారి) జగిత్యాల.

---

## అభిమానులు.

(ఈగ్రంథమాలకు గ్రంథముల వ్రాసియొసంగి దేశోప)
(కార మొనర్ప వాగ్దాన మొసంగిన అభిమానులు)

౧ మ. రా. రా. శ్రీమాన్ డాక్టర్. బి. సీతారామచంద్ర
రాయశర్మ ఎచ్.ఎం.డి. గారు. తెనుగుపత్రికాధిపతులు

౨ మ. రా. రా. శ్రీమాన్ డాక్టర్ బి. రాఘవరంగారావు
గారు ఎం బి. (హెచ్)

3 మ. రా. శ్రీ గంగులశాయిరెడ్డి గారు.(గౌరవప్రచారకులు.

౪ మ. రా. శ్రీ రామసింహ కవిగారు, రాఘవపట్టణము.

౫ మ. రా. శ్రీ శేషాద్రి రమణ కవులుగార్లు, (నందిగామ)

---

# రెడ్డిబోర్డింగు, హైదరాబాదుదక్కన్

రెడ్డి మహాశయులారా!

తమ బాలుర విద్యాభివృద్ధి కొఱకే స్థాపింపబడిన ఈబోర్డింగుపై ఆదరముంచి తమ బాలుర నిచటకు దోలుదురు. అన్ని సదుపాయములు గలవు. వివాహాది శుభకార్యములందు మీ మీ సంతోషముతో నొసంగు నెంతమాత్రపు విరాళమైనను కృతజ్ఞతతో స్వీకరింపబడును.

---

# తెనుఁగుపత్రిక-ఇనుగుర్తి

ఈపత్రిక అయిదు సంవత్సరములనుండి పలువిధముల గు కష్టనష్టములు ప్రాప్తించినను దేశసేవ చేయుచున్నది. అనేక విషయము లీపత్రికయందు గాంచనగును. టపాఖర్చుతో సంవత్సరము చందా 3—౧౨—౦ మాత్రమే.

---

# యస్. రాయ. అండ్ బ్రదర్సు

ఇనుగుర్తి.

తిక్త — [సకల జ్వరములకు మంచిమందు] ౦—౧౨—౦

గుణమీయనిచో సొమ్ము తిరుగ నిచ్చివేయబడును.

# విషయసూచిక.


| విషయము. | పుటసంఖ్య |
|---|---|
| విషలక్షణము. | 1 |
| విషవిభాగము, | ,, |
| ధ్వంసకములు, | 2 |
| శోధకములు. | ,, |
| మాదకములు. | 3 |
| మాదకశోధకములు. | ,, |
| విషప్రయోగమైనటుల తెలిసికొనుట. | 4 |
| రక్షణవిధానము. | 7 |
| అజ్ఞాత విషచికిత్సలు | 8 |
| వాంతికరములగు చికిత్సలు | 10 |
| విరేచనకరములగు ఔషధములు | 12 |
| ఉద్రేకకౌషధము | 13 |
| శామ్యకములు | 14 |
| (విషములు) మిశ్రితులు, బలమైన ధ్వంసకములు | ,, |
| ఆసిడ్ కార్బాలిక్ | 17 |
| ఆక్సాలిక్ ఆసిడ్ | 19 |
| ఆసిడ్ ప్రూసిక్ | 20 |
| అకోనైట్ | 22 |
| ఆల్కహాల్ | 23 |
| ఆల్కలిసు | 25 |
| అంటిమని | 27 |

| | |
|---|---|
| ఆర్సెనిక్ | 29 |
| అంటిపైరిన్ | 32 |
| బెలడోనా | 33 |
| కంతరైడ్సు | [illegible] |
| కర్పూరము | 36 |
| కాస్టిక్ లూనార్ | 37 |
| ఆముదము | ,, |
| క్లోరల్ | 38 |
| క్లోరైన్ గ్యాస్ | 39 |
| క్లోరోఫారం | ,, |
| రాగి | 41 |
| కొకైన్ | 43 |
| క్రోటన్ ఆయిల్ | 44 |
| కురానియం | 45 |
| డిజిటలిసు | 46 |
| ఎర్గోట్ అఫ్ రై | 57 |
| ఈథర్ | 48 |
| ఎలాటెరినం (ఎలాటెరియం) | ,, |
| కుక్కగొడుగులు; లేక పుట్టగొడుగులు | ,, |
| విష వాయువులు | 50 |
| హాలిజేరిన్ | 51 |
| అయోసియామస్ | 52 |

| | |
|---|---|
| అయోడిన్ | 52 |
| అయొడైడ్స్ | 53 |
| అయొడోఫారం | 54 |
| జాలప్ | 55 |
| లాబర్నం | 56 |
| లెడ్ | ,, |
| పాదరసము | 57 |
| నైట్రసు ఆక్సైడుగాసు | 60 |
| నైట్రోబెంజాల్ | 60 |
| పొగాకు | 61 |
| విషముష్టిగింజలు | ,, |
| నల్లమందు | 63 |
| సల్ఫోనల్ | 69 |
| పారాఫిన్ ఆయిల్ | 66 |
| పాస్ఫరసు | 67 |
| టిన్ | 70 |
| టర్పెంటైన్ | ,, |
| జింక్ | 71 |


## ద్వితీయ భాగము.

# ఆయుర్వేదచికిత్సలు- స్థావరగరములు


ఖనిజములు 73

వృక్షజనితములు 80

## ఆయుర్వేదచికిత్సలు-జంగమవిషములు.

పాముకాటుకు 83
తేలుకాటుకు 89
ఎలుకలకాటుకు 91
జెఱ్ఱి 92
బల్లి ,,
నెత్తికుఱ్ఱ ,,
కందిరీగ 93
జోఱీగ ,,
పేనులు ,,

## ఆయుర్వేదచికిత్సలు-కృత్రిమవిషములు

పెట్టుమందులు 94
విరుగుడులు 98
శంకావిషములు 101

## ౧ అనుబన్ధము.

వస్తికర్మ (ఇంజక్షన్) 102
చర్మవస్తి 106

మాంసవస్తి 107
సిరావస్తి 108
సుషుమ్నావస్తి 110

## 2 అనుబంధము - [శ్వాసనిరోధము]

చికిత్సకు సామాన్య ముఖ్యవిషయములు. 113
కృత్రిమశ్వాస కల్పనము 115
ప్రొఫెసర్ స్కాపర్ యొక్క విధానము 116
డాక్టర్ సిల్వెస్టరు విధానము 119
డాక్టర్ బెంజిమిన్ హవార్డు గారియొక్క
ప్రత్యేక విధానము 122

## 3 అనుబంధము.

బార్లీవాటరు 124
ఆరోరూటుగంజి 124
బీఫ్‌టీ 124
లిన్‌సీడుటీ 126
వేడినీటి సీసాలనుంచుట 126

# సంపాదకీయము.

విజ్ఞానప్రచారిణీ గ్రంథమాల ఇనుగుర్తియం దుత్పన్నమై ఎనిమిది గ్రంథములను ప్రకటించి కారణాంతరమున జీవమాత్రశేషమైయుండెను. గ్రంథమాలా వ్యవస్థాపకులీగ్రంథమాల నేదేశనుండియైనను ప్రకటించుట కెవరేని పూనుకొనినచో వారి కీగ్రంథమాలను హస్తగతమొనరించుటకు సంకల్పించిరను విషయము నేనెరుగకున్నను ప్రస్తావవశమున దెలిసికొనగలిగి దేశసేవజేయుటకుఉఱ్ఱట్లూగుచున్న నేను దేశీయుల సాయమున నెమిలికొండ (తాలూక జగత్యాల, జిల్లే కరీంనగరము — నైజాం) నందీకార్యస్థానమును నెలకొల్ప సంకల్పించి గ్రంథమాల యందలి తొమ్మిదవ కుసుమమగు "విషములు తచ్చికిత్సలు" అను గ్రంథమును వెడలదీయజాలితిని. ఇట్టియవకాశమును నాకొసంగిన భగవానునకు వందనము. గ్రంథమాలా వ్యవస్థాపకులకును, విషములు తచ్చికిత్సలను గ్రంథమును దయతో వ్రాసియిచ్చిన డాక్టర్ ఒ. రాఘవరంగరావు ఎం.బి.(హెచ్) గారికిని ఈకార్యదీక్షగొనుటకు నన్ను ప్రోత్సహించిన శ్రీమాన్ మాడపాటి హనుమంతరావు పంతులుగారు, శ్రీమాన్ కోటవేంకటనారసింహారెడ్డిగారు మొదలగు మహాశయులకును కృతజ్ఞుడను.

ఈగ్రంథమాలకు శ్రీయుత అక్కినేపల్లి జానకీరామరావుగారు పూర్వము సంపాదకులుగా నుండిరి కాని గ్రంథమాల

కినుగూర్చి సంబంధములేమి జేసియు, కార్యభారమంతయు నేనేవ హించుటచేతను నేనే సంపాదకుడనుగానిలచి పూర్వసంపాదకుల కు వారిదివర కొనరించిన భాషాసేవనుగురించి కృతజ్ఞత గనబర చుచున్నాడను.

ఈ గ్రంధమాలయందు సంవత్సరమునకు నాలుగుగ్రంధము లను ప్రకటింపవలయునని యుద్దేశము. ఆగ్రంధములు నవలలు గాను, నాటకములుగాను, శాస్త్రములుగాను, జీవితచరిత్రములు గానుండును. నవలలు, నాటకములు సాధ్యమైనంతవరకు చారి త్రాత్మికములుగను, శాస్త్రము వైద్య, వ్యావసాయిక, పారిశ్రా మికాది విషయములకు సంబంధించి అనుభవజ్ఞులచేతను వ్రాయ బడినవిగా నుండును.

దేశసేవ, భాషాసేవాది మహోద్యమములయెడల కృ షిసలుపుట దొరకినవశమునను, ఆదరించుట పలువురి వశమున ను నుండు, ఈ కార్యమును వహించుటకు శక్తుడనో, అశక్తుడ నో, విచారింపక పూనుకొంటిని. దేశీయ మహాజనులందరా దరించిన నీకార్యము నిర్విఘ్నముగా గొనసాగునని నమ్మకము. సర్వేశ్వరుడట్లాశీర్వదించుగాత!

— సంపాదకుడు.

# మొదలు.

నాకు కొంతకాలమునుండి ఆంగ్లేయవైద్యమును తెనుగున పరివర్తనము చేయవలయునని కోరికయుండెను. అందుకై గృహవైద్యము అను గ్రంథమును వ్రాయుచు దానికంగముగా నీవిషములు చికిత్సలు అను గ్రంథమును వ్రాసి ప్రకటించితిని. కొందరు ఆయుర్వేదమే వైద్యము; అవితప్ప యితరములయినవన్నియు నిస్సారములు, నిరర్థకములని వాదించెదరు. ఆయుర్వేదము గొప్పదికాదని నాయభిప్రాయము కాదు. అయినను తక్కిన వైద్యములుగూడ సామాన్యములైనవి కావని నాయభిప్రాయము. అదియుగాక ప్రస్తుత మాంగ్లవైద్యము దేశమందు విరివిగ వ్యాపించియున్నది. దానివలన నెందరో బాగుపడుచునేయున్నారు. కావున నట్టివైద్యముకూడ మన యాంధ్రభాషలోనుండుట అనవసరముగాదు.

మందులపేళ్ళు:— మందులపేళ్ళన్నియు యేయే దేశమున బుట్టినవాటికి ఆయానామములతోనే వ్యవహరించుట మంచిది. ఇదివరకెందరును అటులనే వ్యవహరించినారు. మన హిందూదేశమున పంటలేని సాలామిశ్రీ, సఫేదుమిశ్రి, ఖురాసాని ఓమ మొదలగునవి ఆదేశపుపేళ్ళతోనే వాడియున్నారు. ఆంగ్లేయులు తమదేశములోలేని పప్పు, నెయ్యి మొదలుగాగలకొన్నిటిని "డాల్, ఘీ" అనునామములతోనే వ్యవహరించుచున్నారు

వైద్యశాస్త్రమందుకూడా కేవల హిందూదేశౌషధులను హిందూనామములతోనే తమ వైద్యగ్రంథము వ్రాసినారు. ఉదాహరణముగా "చిరాటా, కాలమేఘ్, జంబుల్" మొదలగునవి హిందూనామములే. కావున యేదేశపు మందులపేళ్ళు ఆదేశనామములతో నుండుటయే బాగని అట్టులనే యుంచనైనది.

దీనియందు "ఆరోరూటుగంజి, లిన్సీడుటీ, బీఫుటీ, బార్లీవాటరు," అని కొన్ని పదార్థములు వ్రాయబడియున్నవి. అట్టివిచేయువిధానము అనుబంధమందు వ్రాయబడినది.

ఇంజక్షన్ [వస్తికర్మ], కృత్రిమశ్వాసకల్పనము అనుబంధములుగా వ్రాయబడినవి. పాఠకులకు సుగ్రాహ్యములుగానుండుటకు పటములు సైతమీయబడినవి. సలైన్, మార్ఫియా, స్ట్రిక్నైన్ మొదలగునవి ఇంజక్షన్లు చేయుటకు చికిత్సయందు వ్రాయబడియున్నవి, అట్టిమందులు పరిమాణప్రకారము తూనిక చేసుకొని వైద్యుడు వస్తి చేయవచ్చును. విదేశ "బర్రోసు వెల్కం, పార్కు డేవిస్" మొదలగు సుప్రసిద్ధ ఔషధనిర్మాతలు మాపాళ్ళప్రకారము మందులనిర్మించియున్నారు కావున వానిని తెప్పించుకొని వాడుటయుచితము. ఇంజక్షన్ మందులలో కలుపునీరు అతిపరిశుద్ధమై యుండవలయును. కాని బావిలోనీరుగాని, చెరువులోనీరుగాని, వాననీరుగాని యెంతమాత్రము పనికిరాదు.

దీనియం దాయుర్వేదవిధానానుసారముగా కొన్ని విష వైద్యములు పొందుపరచియున్నవి, అట్టివానిని పొందుపరచుట కు కావలసిన విధానాదివిజ్ఞానము సాధించిపెట్టియుంచిన శ్రీ పింగిలి లింబాద్రిరెడ్డిగారికి నేనెంతయు కృతజ్ఞుడను.

ఈ గ్రంథరచనకు తోడ్పడిన గ్రంథములు వార్విక్ - టన్ స్టాలుగార్ల ప్రారంభ చికిత్స, హేల్లిగారి యోగములు, బరోస్ వెల్కంవారి వైద్యసంగ్రహము మొదలయినవి.

శాస్త్రగ్రంథము వ్రాయుట కిదియే ప్రథమప్రయత్నము గావున దీనియందు పెక్కులోపములుండవచ్చును. కావున సుప్రసిద్ధ వైద్యశిఖామణులా లోపముల తెలియజేసిన యెడల రెండవకూర్పునసరి జేసుకొనబడును. ఈ గ్రంథమును ప్రకటించుటకవకాశ మొసంగిన విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాలా ప్రకటన కర్తలకే నెంతయు కృతజ్ఞతాబద్ధుడను. దైవానుగ్రహము కలదేని కొలదిదినములలోనే గృహవైద్యము ప్రకటించుట కేర్పాటు చేయబడును.

ఇందు వాడబడిన కొలతలు మొదలయినవి చేయుటకు అనువైన గ్లాసు పాత్రలు, తూనికెరాళ్ళు ఇంగ్లీషు మందులమ్ము వారియొద్ద చిక్కును. కావున వానినికొని యుపయోగించు కొనవచ్చును.

# విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాల.

నెమలి కొండ — (నైజాం)

## ప్రకటింపఁబడిన గ్రంథములు

| | |
|---|---|
| ౧ రుద్రమ దేవి | రూ. 1—0—0 |
| ౨ బ్రాహ్మణ సాహసము | 1—0—0 |
| 3 భక్తిసార చరితము | 0—8—0 |
| ౪ అనురాగ విపాకము | 1—10—0 |
| ౫ వీరావేశము | 0—10—0 |
| ౬ శౌర్యశక్తి | 0—10—0 |
| ౭ వరాహ ముద్ర | 0—10—0 |
| ౮ భ్రమర | 0—10—0 |
| ౯ విషములు తచ్చికిత్సలు | 1—8—0 |

## ప్రకటింపఁబడు గ్రన్థములు.

౧ రక్తాంజలి. ( ఒ. సీతా రామచంద్రరావుగారి కృతము )

౨ వ్యవసాయ సంగ్రహము ( గంగుల శాయిరెడ్డిగారికృతము )

3 కొండల రాయచరిత్ర (పింగలి లింబాద్రి రెడ్డిగారికృతము)

# విషములు: తచ్చికిత్సలు.

## విషలక్షణము.

లోపలికి ఉపయోగింపబడినపుడు కాని, అనగా తిన్నపుడుగాని లేక దేహాము పైభాగమున రాచినపుడుగాని ప్రాణము పోవుటగాని లేక ప్రాణముపోవునంతటి ఆయాసముగాని కలిగించు వస్తువులెల్లను విషము లనబడును.

## విషవిభాగము.

విషములు: ధ్వంసకములు, శోధకములు, మాదకములు, మాదక శోధకములని ఆంగ్లేయ వైద్యశాస్త్రమున నాలుగు విధములుగా విభజింపబడినవి,

## ధ్వంసకములు.

ఇవి చూచుటకు స్వచ్ఛముగా నీటివలెనుండును. కాని శరీరముయొక్క యేభాగముగుండ నివి వెళ్ళునో లేక యేభాగమునకివి తగులునో అట్టి ప్రదేశములను తాకిన వెంటనే ధ్వంసముచేయునవిగాన వీనిని ధ్వంసకములని పిలువబడుచున్నవి. ధ్వంసక విషముల కుదాహరణముగా ధాతుసంబంధములగు ద్రుతులు, వ్యాకారములగు సారాయములు, ధ్వంసకభస్మములు, ద్రుతూలు, పారములు, ధ్వంసకలవణము. (జింక్ క్లోరైడు, టిన్, అంటిమని, నైట్రేట్ ఆఫ్ సిల్వర్) అక్జాలికాసిడ్ మొదలయినవానిని గానవచ్చును.

---

## శోధకములు.

ఏభాగమున నీపదార్థము లుపయోగింపబడునో ఆభాగము (అనగా సామాన్యముగా విషపదార్థములను కడుపులోనికి తినియెదరు కావున జీర్ణనాళము) వాచును. శోధక విషములుగా ఉల్లిపాషాణము, తుత్తినాగము సంబంధమైన ఉప్పులు (యశదలవణములు) తదితరములకు ధాతుసంబంధ లవణములు, ఎలాటెరియం, సత్తులుగా చేయబడినవూనెలు,

స్పైన్ దేశపు యీగలవిషము మొదలయినవానిని గొన వచ్చును. శోధకము లనగా వాపును కలిగించునవి.

---

## మాదకములు.

ఇవి ముఖ్యముగా నరములమీద పనిజేయును. మత్తు, సన్నిపాతము, అపస్మారము, మూర్ఛ, కలుగచేయును. మాదకవిషముల కుదాహరణముగా నల్లమందు, ప్రూసిక్ ఆసిడ్, బెలడోనా, క్లోరోఫారం, క్లోరల్, విషవాయువులు మొదలగువానిని ఉదాహరణములుగా గ్రహింపవచ్చును. మాదకము లనగా మత్తును గలిగించునవి.

---

## మాదకశోధకములు.

ఇవి కొంచె మెచ్చుతచ్చుగా మత్తుగలిగించు విషములయొక్కయు, వాపునుగలిగించు విషములయొక్కయు గుణములు కలిగియుండును. మాదకశోధక విషముల కుదాహరణముగా స్ట్రిక్నైన్, నాభి, హెమ్లాక్, విషపు కుక్కగొడుగులు మొదలయినవానిని జెప్పవచ్చును.

---

## విషప్రయోగమైనటుల తెలిసికొనుట.

విషము ప్రయోగింపబడెనని ఆయా గుణములనుబట్టి తెలిసికొనవచ్చును. ఎట్లనగా:—

౧ విషముయొక్క సామాన్యగుణములు అనగా వాంతులు, విరేచనములు, అంగకములు తిమురుపట్టుట, కడుపులో లేక ప్రేవులలో నొప్పి, సన్నిపాతము, విస్మృతి మొదలగు గుణములు స్పష్టముగా కలుగుట, అనగా ఒక ఆరోగ్యముగల మనుష్యుడే దేనివిషపదార్థము తినదగినవి త్రాగదగినవిగాని లేక ఔషధముగాని కొంచెము పుచ్చుకొనినతోడనే పైగుణములు కనుపించినయెడల విషప్రయోగమని యోచనలయును.

౨ కొందరు మనుష్యులొకే వస్తువును తినినట్లయిన వారందరికి ఒకేవిధములయిన విషలక్షణములు కానుపించినను విషప్రయోగమని తెలిసికొనవచ్చును.

3 చుట్టుపట్టున్న వస్తువులనుబట్టి యనగా బాధితుని చుట్టుపట్టేదయున సీసా (బుడ్డి) కాని, గిలాస (పానపాత్ర) కాని అనుమానముగా తోచినయెడలను, అనగా విషపదార్థములు దానియందు కలిసియున్నట్లనుమానమయినయెడలను, బాధితుడున్న ప్రదేశమున కలిగిన వాసననుబట్టియు, లేక

బాధితుని ముఖమునుండి కలుగుచున్న వాసననుబట్టియు విషప్రయోగమైనదని తెలిసికొనవచ్చును.

౪ విషయగ్రహణమువలన అనగా బాధితు డంతకుపూర్వము దుర్భరమగు మనోవైకల్యము వలనను లేక మరియేయితర కారణములవలనను తన ప్రాణముల దీసికొను తలంపుజాడ కనబడచేసినను, లేక అతడు కనుపింప జేయకున్నను అతని స్థితిగతులనుబట్టి అట్టి సూచనలు మనకు తెలిసినను, లేక హృదయము కలచు విషయము లాతడు కలిగియున్నను, ఇట్టివే మరికొన్ని విషయముల వలనను విషప్రయోగ మయినదని మనము గ్రహింపవచ్చును.

ఆయుర్వేదమునందు విషభేదములు నాలుగు విధములుగా విభజింపబడియున్నవి. అవి యేవనగా:—

(౧) స్థావర విషములు,

(౨) జంగమ విషములు,

(3) కృత్రిమ విషములు

(౪) శంకా విషములు.

(౧) స్థావరములయందు కాలకూటము మొదలగు పదార్థములు తొమ్మిది విధములుగా విభజింపబడి యున్నవి

(౨) పాములు, తేళ్లు మొదలయిన జాతి విషములు

జంగమములు. ఈవిషములలో వాత, పిత్త, శ్లేష్మ విభేదములచే నాలుగు విధములు. కొందరీ జంగమవిషము లనేకము లనియెదరు. కారణ మేమనగ— జంతువుల కొక్కచోటుననే విషముండదు. కోరలలో, తోకను, వెండ్రుకలయందు, మలమూత్రములలో, శ్వాసలో ఇట్లు విషము లేర్పడియుండుటచే స్థానభేదములబట్టి అనేకవిధము లనుచున్నారు. ఎట్లులనైనను జంగమ విషములు వాని శరీరప్రకృతినిబట్టి నాలుగువిధములే యని చాలమంది వాడియున్నారు.

(3) కృత్రిమములనగా పెట్టుమందులని వాడియున్నారు. ఈపెట్టుమందులనే మఱుగుమందులనియు నందురు. నేనెఱిగినంతలో ననేకులు తమకు మందులు భార్యయో, భుజిష్యయో, అత్తయో, సవతి తల్లియో ఇట్లెవరో యొకరు పెట్టిరని దానిచే తనశక్తి యుడుగుచున్నదనియు మేపి వాంతిమూలమున పడగొట్టించుకొంటిననియు చెప్పెదరు. ఆంగ్లేయశాస్త్రరీతిగానిది శంకావిషములలో చేర్చుకొనవలసిన భాగమే యైనను, శార్ఙ్గధరునిచే చెప్పబడుటచే కృత్రిమ విషభాగమునందు లెక్కింపబడినది.

(౪) ఏజంతువు నిజముగా కఱవకున్నను, కఱచెననెడు ననుమానముచేతను, ఏలాటి విషపదార్థముగాని భుజింపకున్నను భుజించితినేమోయను ననుమానముచేతకూడా విషప్రయోగ

మయినప్పు డెట్టి యపాయములు గలుగునో అట్టి అపాయ
ములే అట్టి లక్షణములతో గలుగుట గలదు. ఈసర్వకారము
సంప్రాప్తమగు రోగములకు కారణము శంకావిషయులని
చెప్పబడినది.

(విషాన్న పరీక్ష, లక్షణము, చికిత్స వీనిని అనుబంధమున
జూడదగును.)

---

## తక్షణ విధానము.

విషప్రయోగమైనదని మనకు తెలియవచ్చిన వెంటనే
మనము చేయవలసిన విధాన మనగా—

౧ తక్షణము వైద్యసహాయము కొరకు వైద్యుని (డా
క్టర్) కడకు మనుష్యుని తోలవలయును. మరియొక ముఖ్యమై
న విషయము గమనింపదగిన దేమనగా ఏవైద్యుడైతే పైవిష
యమున పిలువనంప బడినాడో ఆతడు పై విష వైద్యమందు
పరిచయముగలిగి నమ్మకముగా పనిచేయగలవాడో కాడో అ
ను విషయమున శ్రద్ధతీసుకొన వలయును.

౨ ప్రవీణతగల వైద్యుడు తటస్థింపకస్థితిలో ఈక్రిందివి
ధమున నడచుకొన వలయును. ఎట్లనగా,

(అ) ఏవిషము తినినాడో దాని యథార్థస్థితియందు

సంశయము తోచినయెడల అజ్ఞాత విషచికిత్స (ఏవిషము తిని నది తెలియనప్పుడు చేయదగిన చికిత్స) చేయవలయును. ఆవి షయము "అజ్ఞాత విషచికిత్స" యను శీర్షిక క్రింద వివరింపబడి నది కావున చూచుకొనవలయును.

(అ) ఏవిషము తినినది దాని యదార్థము నీవు గ్రహిం చినయెడల ఆయావిషములకు సాధారణముగా జేయు చికిత్సల ను చేయవలయును. ఆవిషముల నీక్రింద అకారాదిగా వివరింప బడినది.

(ఎచ్చరిక — మొదలు శీఘ్రముగాను తెలివిగాను వి ష బాధితుని లక్షణములు కనిపెట్టి చికిత్సచేయవలయును. తొం దరపడి శోధక విషచికిత్సలు ధ్వంసక విషములకు, ధ్వంసక వి షచికిత్సలు శోధక యాదకములకుచేసిన ప్రమాదము గలుగును గాన ఇచ్చుట తగిన శ్రద్ధ గైకొనవలయును. అదియుగాక విష బాధితుడు చేయు వాంతిని, మలమును, మూత్రమును, అతని చుట్టుపట్టునున్న అనుమానములుగాదోచిన వస్తువులను కొలత జేసియు నిలువ యుంచుకొనవలయును అటు లుంచుటవలన ముందు విచక్షణయందు పనికివచ్చును.)

## అజ్ఞాతవిషచికిత్సలు.

అజ్ఞాతవిష విషయములో చేయదగిన సామాన్యచికిత్స

లీక్రింద బొందుపరుపబడినవి.

ఇచట చికిత్సయందు సహాయముగానుండు ప్రతికూల వస్తువులు విరుగుళ్ళు వివరింపబడుచున్నవి.

౧ తొందరగా జీర్ణింపని విషములవిషయమై కడుపు నుండి అట్టి విషమును వెలుపలవైచుటకుగాను వాంతులుగలిగించు మందులనిచ్చియుగాని, వాంతులుగలించుమందుఇంజక్షన్ (సూదితో రక్తములోనికి పిచకారీచేయుట) చేసిగాని, కుక్షిశోధని (స్టమక్‌ట్యూబు) వేసి కడుపును కడిగిగాని, మలమూత్రమున విషము పడిపోవుటకు విరేచనములకు మందు నిచ్చిగాని మొదలు చికిత్సచేయవలయును.

౨ హృదయము మొదలయినవి అణచుటవలన గాని, మరియేవిధమువలన గాని కలుగు ఆవేదనము బోగొట్టి చురుకుబుట్టించుటకు ఉద్రేకము గలిగించు పదార్థములను, ఆహారరూపముగా నుండి వేడిగలిగించు పదార్థములను, శరీరమునం దుష్ణము గలిగించుట అనగా కాళ్ళుచేతులు ఆవాలపిండి పెట్టిరాచిగాని, లేక చేతులు కాపుకొని వెచ్చనిచేతులను మర్దించికాని, వేడినీటి బుడ్లను పెట్టిగాని, పిండినండి (పౌల్టిస్) కట్టిగాని శరీరమునం దింకను వేసితగ్గిపోయిన సలైన్ (సోడియం క్లోరైడ్ సల్యూషన్) రక్తములోనికి వస్తి (ఇంజక్షన్) చేసికాని ఉష్ణమును కాపాడుట తరువాత చేయవలయును.

3 అనంతరము నెప్పిని తగ్గించునవియు, నెమ్మదిని కలుగజేయునవియు, శాంతికరములగు పదార్థముల నిచ్చుచు నుపచరించవలయును.

---

## వాంతికరములగు చికిత్సలు.

వాంతులను గలిగించుట కీక్రిందివాని నుపయోగింప వచ్చును.

సల్ఫేట్ ఆఫ్ జింక్ 30 గ్రేనులు అరగిలాసెడు ఉడుకు నీటిలో కలిపి యీయవచ్చును. వాంతులుగలిగించు మందులలో నిది తక్షణము పనిచేయునదియు, అపాయముగానట్టిదియు నుండును. కాని అంతకుముందు వాంతిగలుగుటకు ఉప్పు వేడినీటిని కలిపి యిచ్చినట్లయిన దీని నీయకూడదు.

ఇపకాక్వానాచూర్ణము 30 గ్రేనులు అరగిలాసెడు వేడి నీటితో కలిపి యీయవచ్చును. ఇది సామాన్యమైన గుణము నిచ్చును. కడుపును వాయనీయదు,

ఇపకాక్వానావైన్ 1 డ్రాములు 2 మేజాగరిటెలు సమభాగము నీళ్ళు కలిపి యీయవచ్చును. ఇది గుణము బాగుగా కలుగజేయును. వాంతిగలిగించుటయందు తొందరగలుగదు.

ఆవాలపిండి విష బాధితుని శరీరబలమునను సరించి ఒక

తేయాకు గరిటెడు మొదలుకొని ఒక మేజాగరిటెడు దాక వేడి నీటియందు కలిపి యీయవచ్చును. అవసరమైనయెడల దీనిని మరియొకసారి యీయవచ్చును.

ఉప్పు రెండు మేజాగరిటెలు ౧ గిలాసెడు వేడినీటియందు కరిగించి యీయవచ్చును. కాని ఇది సల్ఫేట్ ఆఫ్ జింక్ ఇచ్చినపిమ్మట యీయగూడదు.

నులివెచ్చనినీరు కడుపులో పట్టినన్ని త్రాగి గొంతుకలో వ్రేళ్ళుపెట్టుకొనిగాని పక్షి యీకబెట్టుకొనిగాని వమనము కలుగజేసుకొనవచ్చును.

విషబాధితుని స్థితినిబట్టి అపొమార్ఫైన్ హైపోడెర్మిక్ వసి (ఇంజక్షన్) చేసి వాంతిని కలిగింపవచ్చును.

పైన చెప్పబడిన వాంతిని కలుగజేయు చికిత్సలు అవసరమునుబట్టి ఒకటి రెండుసార్లు ఎక్కువగా చేయవచ్చును. నులివెచ్చనినీరు యెంత యెక్కువగా త్రాగిన వాంతికరములగు చికిత్స అంతశీఘ్రముగా పనిచేయుటయేగాక వాంతియైనప్పుడు వానికి సైతము బాధయుండక సులభముగా నుండును.

మాదక విషములవలన బాధపడువారలకు సులభముగా వమనములుగావని ముఖ్యముగా జ్ఞాపకముంచుకొనదగిన విషయము.

(ఎచ్చరిక — ధ్వంసక విషములవలన బాధపడువారికి

వాంతుల గలిగించు మందుల నీయకూడదు. ఏలయన నట్టివిషములు తాకినచోట మొదటే చెడియుండును. గాన వాంతిగలిగించిన మరింత చెడి ప్రాణము పైకి వచ్చును. అదియుగాక సర్పవిషములు మాదక విషములవలె శీఘ్రముగా జీర్ణముగాక అలాగుననే యుండును. త్రాగిన వెంటనే జీర్ణములగును. ఈవిష ముపయోగింప బడినటుల చేతులమీదను, పెదవులమీదను, నోటిలోనను కలిగిన వివిధములయిన వర్ణముల మచ్చలవలన తెలిసికొనవచ్చును.

## విరేచనకరములగు ఔషధములు.

విషభోక్తలకు విరేచనములకు ఔషధ మీయవలయునన్న ఈక్రింద వివరింపబడినవాని నీయవచ్చును.

ఆముదము ౧ మొదలు ౨ మేజాగరిటెల చొప్పున ఒక మోతాదుగా నీయవచ్చును.

సల్ఫేట్ ఆఫ్ మాగ్నీషియా ౧ మేజాగరిటెను ఒక గలాసెడు వేడినీటితో నీయవచ్చును. అవసరమున్న మరియొక మోతాదు నీయవచ్చును. దీనినే ఎప్సంసాల్టు, మాగ్ సల్ఫ్ అని వాడుదురు.

సోడియం సల్ఫేట్ గూడా విరేచనకరములగు ఔషధములలో చేర్చి వాడవచ్చును.

# ఉద్రేకి ఔషధము.

ఈమందులు నరములయొక్కయు హృదయముయొక్కయు పట్టుతప్పి ఆవేదన గలిగించు సమయమున విశేషముగా పనిచేయును. అందు ముఖ్యములైనవి క్రిందనుదహరింపబడినవి.

సాల్ వలెటైల్ — దీనినే ఆరోమాటిక్ స్పిరిట్సు ఆఫ్ అమోనియా యందురు. దీనిని సగము తేయాకు గరిటెడు మొదలుకొని ఒక తేయాకు గరిటెడువరకు మేజాగరిటెడు వేడి నీటియందు కలిపి యీయవచ్చును.

సారాయములు — బ్రాండీ, విస్కి ఇవి తేయాకు గరిటెడు మొదలుకొని మేజాగరిటెడుదాక పరిస్థితుల ననుసరించి యీయవచ్చును.

బలమైన బీఫ్‌టీ, తేయాకునీరు, కాఫీనీరు, చల్లనీరు వేడినీటితో తలపైన హృదయముపయిన మార్చి మార్చి తడుపులుచేకూడ మంచియుద్రేకమును గలిగించును.

హెచ్చరిక — విషబాధితుడు పైవస్తువులను మ్రింగలేని స్థితియందున్నప్పుడు పైవస్తువులు యీయవలసి వచ్చినయెడల, సారాయములను, బీఫ్‌టీ, తేనీరు (చాయ) కాఫీ, పాయువస్తి (ఎనిమా) ద్వారా ఆసనమునుండి యెక్కింపవచ్చును.

# శామ్యకములు

ఇవి నెమ్మదిని కలుగ జేయునట్టివియు, శాంతిని కలుగ జేయునట్టివినై యున్నవి. ఇవి అశోధక ద్రావములు. అనగా ఇదివరకు శోధక విషములు తినినందువలన పేగులు మొదలయినవి వాచినయెడల అట్టివానిని వాపుతగ్గించి బాధను శాంతింపజేయునట్టివి. అవేవన:— పాలు, కోడిగుడ్లలోని తెల్లసొ పదార్థము చల్లని నీటిలో కలిపి జిలకొట్టబడినది, బార్లీగంజి, ఆరోరూటు పిండి, నీటిలో కలసిపోవు పిష్టపదార్థములు, ఆలివ్ నూనె, లిన్సీడు టీ, గంజి, జావ మొదలయినవి. ఇవి తక్షణము జీర్ణములై చెడిపోయిన పేగులకు శాంతిని కలిగించి తద్వారా దేహమునకు నెమ్మది కలుగ జేయును.

---

# విషములు

## ద్రుతులు, బలమైనధ్వంసకములు.

అసెటిక్ ఆసిడ్: దీనినే గ్లాషియల్ అనియు, ఆరోమాటిక్ వినెగర్ అనియు ననెదరు. హైడ్రోక్లోరిక్ ఆసిడు: దీనిని ఆసిడు మూరియేటిక్ అనియు, స్పిరిట్సు ఆఫ్ సాల్ట్సనియు

పిలచెదరు. నైట్రిక్ ఆసిడు: దీనిని ఆక్వాఫోర్టిస్ అనెదరు. సల్ఫ్యూరిక్ ఆసిడు: (గంధకద్రుతి) దీనిని ఆయిల్ ఆఫ్ విట్రియల్ అనియందురు. ఈ నాలుగును ప్రాయికముగా గుణము మాత్ర మొకటిగలిగి యుండును. కాని అంటినచోట్లయందు మచ్చలుమాత్రము వేరువర్ణములుగలవిగా నుండును. హైడ్రోక్లోరిక్ ఆసిడు తాకినచోట తెల్లని మచ్చలును, నైట్రిక్ ఆసిడు పసుపురంగు మచ్చలును, సల్ఫ్యూరిక్ ఆసిడు నల్లని మచ్చలును కలుగజేయును.

లక్షణములు—నోటిలోను, కంఠనాళమువెంట, కడుపులోను తాగినవెంటనే మంట విపరీతముగా నుండుట, విషము తాకినంతదూరము ఆమశ్వచధ్వస్తమగుట, అమితదాహము, దేనినైన మ్రింగుటకుగాని, మాటలాడుటకుగాని చాల కష్టముగా నుండుట, రక్తముసహితముగా బాదామురంగుగాను నల్లరంగుగాను ఇంకను పలురంగులతో కూడుకొని ధ్వంసమైన ఆమశ్వాస తునకలు కలసి విపరీతముగా వాంతులగుట, మలమూత్రములు బంధింపబడుట, సాధారణముగా యీడ్పులు, చర్మము తెల్లబారి చల్లగా బంక చెమటలతో కూడియుండుట, ముఖము రక్తప్రసారము లేనందున నల్లబడుట, కనులు యీడ్చుకొనిపోయి వెట్టమూపుబడుట, పావలు తేలగిలబడిపోవుట. నాడి దారమువలె లోతుపడిపోయియు ఆ క్షీణదశయందు

మహావేగముగా కొట్టుకొనుట, శ్వాస సన్నగిలుట, శరీరోష్ణము ౯౭ డిగ్రీలకు తక్కువగానుండుట, పెద్ద ఆరాటము, ఆరాట ముక్కువగుటవలన నాడులు పనిచేయక మృతియు సంభవించును.

తక్షణచికిత్స— ౨ డ్రాముల సోడియం బైకార్బొనేట్ ౫ ఔన్సుల నీటిలో కలిపి గాని, సీమసున్నము, (చాక్,) పాల్ ప్లాస్టర్, సోడియం కార్బొనేట్ (వాషింగుసోడా,) పొటాసియం కార్బొనేట్, మాగ్నిషియం కార్బొనేట్ ఇవి అరడ్రాము మొదలుకొని రెండుడ్రాములదాక ౭ం గ్లాసు నీటిలో కలిపి యీయవచ్చును. అనంతరము ఆరోరూట్, లిన్సీడుటీ యీయవలయును. తరువాత నెమ్మదిని గలిగించు పదార్థములు అనగా సున్నపుతేట పాలను కలిపియు, పాలు కోడిగ్రుడ్లలోని తెల్లనిభాగము బాగుగా జిలకొట్టినట్లు కలిపియు, ఆలివ్ నూనె ౧/౦ పైంటు ౧ పైంటు నీటియందు కలిపియు, చిక్కని గంజి (జావ) యు నీయవలయును. నరముల పటుత్వము తగ్గుచు వచ్చినయెడల నుద్రేకము గలిగించు పదార్థముల నీయవలెను. ఏదైన దుర్తి వాయు నాళములోనికి పోయినయెడల ప్ర్యాయస్సు అమోనియా వాసన చూపించవలెను. దప్పికి మంచినీటినిచ్చుటకంటె మంచుగడ్డనిచ్చుట చాలమంచిది. కొంత తాలిన వెనుక విషబాధితునికి నొప్పులు మొదలయినవి తగ్గుటకుగాను మార్ఫియా సల్ఫేట్

హైపోడర్మిక్) $\frac{1}{3}$ ప్రేన్లు వస్తి (ఇంజక్షన్) యిచ్చిన నవి శాంతించును.

---

## ఆసిడ్ కార్బాలిక్.

దీనినే ఫెనాల్ అనియుకూడ నందురు.

లక్షణములు — పైనజెప్పబడిన ధ్వంసక విషగుణముతో కలిగియుండును. శ్వాసయందు కార్బాలిక్ ఆసిడ్ వాసన కొట్టుచుండును. పెదవులు, నోరు, యీదుర్తితో తాకుటవలన తెల్లబడి గట్టిబారి పోవును. మూత్రము పసరు వర్ణముగా గాని, నల్లగగాని వచ్చును అయినను మూత్రము ధారాళముగా రాక బంధింప బడును. నరములు, మాంసకండరములు మెరుపులు మెరసినట్లుండి తిమురుబట్టి పోవును. కడుపులో విపరీతమయిన నొప్పియుండును. కడుపుమీద పొడిచి నట్లుండును, వాంతులు కొంచెము రక్తముతో కూడుకొని కడుపులోని ఆమత్వచ కలసిపడును. అనంతరము స్మృతితప్పి నరముల పటుత్వము నశ్శి మృత్యువాసన్నమగును.

తక్షణ చికిత్స — వీలుగా నున్నట్లయిన కుక్షిశోధని (స్టమక్ ట్యూబును)పయోగించి కడుపులోని కార్బాలికు ఆసిడు పోవునంతవరకు శోధింప వలయును. తదనంతరము

సోడియం సల్ఫేట్ ½ ఔన్సును, ౧ పైంటు నీటిలో కలిపియూ, అ
ర ఔన్సు మాగ్నిషియం సల్ఫేట్ను ౧ పైంటు వేడినీటియం
దు కలిపిగాని, పంచదార కలిపిన సున్నపు తేటను ౧ డ్రాము
ను ఒకపైంటు వేడినీటియందుకలిపి గాని యీయవచ్చును. క
డుపు వీనివలన శుభ్రముగా నగును. అనంతరము ఆలివ్ నూ
నె పైంటులో నాల్గవభాగములో కలిపి యీయవలయును.
పాలు ధారాళముగా నీయవచ్చును. కోడిగుడ్లలోని తెల్లనిప
దార్థమును చల్లనీరుబోసి గిలకొట్టి ధారాళముగా నీయవచ్చు
ను. తరువాత మాగ్నిషియం సల్ఫేట్గాని, సోడియం సల్ఫేట్
గాని అర ఔన్సు వేడినీటియందు కలిపి యీయవలయును. శ
రీరోష్ణమును కార్బాలిక్ ఆసిడు తీసివేయును. కావున నరము
లకు పుష్టిగలిగించు పదార్థములు ( ఉద్రేకము గలిగించునవి)
ధారాళముగా నీయవలయును. కాళ్ళుచేతులకు ఉష్ణమును గ
లిగింపవలయును. ఉష్ణము కలిగించుటయనగా చేతులు కాపు
కొని ఉష్ణపరచుకొని కాళ్ళుచేతులపయి రాచుట వలనను, వేడి
నీటి సీసాలను పెట్టుటవలననుగాని కలిగింపవచ్చును. శ్వాస తగ్గు
చున్న యెడల, లేక నిరోధమయిన యెడల కృత్రిమశ్వాస కల్పి
నము చేయవలయును. ఉష్ణము తగ్గుచున్న ఆసనముగుండగాని,
బోలునరము గుండగాని సలైన్ సల్యూషన్ ( సోడియం క్లో
రైడుతో చేయబడినది ) వస్తి( ఇంజక్షన్) చేయవలయును.

# ఆక్సాలిక్ ఆసిడ్

(నిమ్మపులుసునుండియు, సారెల్ నుండియు నీయుప్పు సిద్ధము చేయబడును.

లక్షణములు—ఇది తినినవెంటనే కడుపులో మంట, కాళ్ళ తీపులు, దేహము వడకుట, నల్లని రంగుపదార్థము వాంతి యగుట, గొంతులో అణచినట్లుండుట, పొడిదగ్గు, నోరు తెల్లగాపెచ్చుట, గొప్పదప్ప. దీనివలన మరణముకూడా సంభవింపవచ్చును.

(ఎచ్చరిక—పొటాస్, సోడా, అమోనియా, వాటి కార్బోనేటులు, అనగా పొటాసియం కార్బోనేట్, సోడియం కార్బోనేట్, అమోనియం కార్బోనేట్లు యీయకూడదు. వాంతికరములయిన మందులుగాని, కడుపుశోధనిగాని ఉపయోగింపకూడదు.)

తక్షణచికిత్స—సీమసున్నము, వైటనింగ్, వాల్ ప్లాస్టర్, సున్నము తేట, పంచదారకలిపిన సున్నపుతేట, 1 డ్రాం మోతాదులవెంట అరగంట కొకసారి యీయవలయును. అనంతరము లిన్సీడుటీ, జావ, యీయవలయును. అనంతర మొక ఔన్సు ఆముదము నీయవలయును. ఉద్రేకముగలిగించు పదార్థములు నీయవలయును.

# ఆసిడ్ ప్రూసిక్..

దీనినే హైడ్రోసియానిక్ ఆసిడ్ అనియు, స్కీ-లెస్ ఆసిడు అనియు పిలతురు. ఇది గాదామునూనెనుండియు, తీయబాదామునుండియు, పీచ్కర్నెల్ నుండియు, చేదుబాదాము సీటినుండియు, పొన్న చెట్టు నీటినుండియు సిద్ధమగును. పొటాసియం సియానైడుతో కూడ కలిసియుండును.

లక్షణములు—దీనిని తినిన తరువాత బాధితునకు తెలివి దప్పిపోవును. కనులు తళతళలాడుచు నిలిచిపోవును. కనుపాపలు తేలగిలబడి వెలుతురును గమనింపని స్థితిలో నుండును. చెవులు వినబడకుండనగును. శరీరాంగములు సడలి కూలబడిపోవును, దేహము చల్లబడి బంక చెమటలతో కూడుకొని యుండును. శ్వాస ధారాళముగా రాక ఆగి ఆగి వచ్చును. అంత్య శ్వాసవలె కనబడును. ఈడ్పులు తరుచుగా కలుగును. నాడి తెలియకుండ నుండును. అంతట నాడులు హృదయకోశము మొదలయినవి పనిచేయక నిలిచిపోవును

చికిత్స— ఈవిషము చాల ఉపద్రవముగా పనిచేయును. గాన చికిత్సచేయుటయం దెంతమాత్రము ఆలస్యముచేయగూడదు. మొదలు చల్లనినీటితోను, వెచ్చనినీటితోను మార్చి

మార్చి తలను హృదయమును తడుపుచుండవలయును. బాధితుని చల్లగాలి ధారాళముగా వచ్చెడి ప్రదేశమున నుంచవలయును. నెత్తిన చల్లనీరు, వెచ్చనినీరు ధారగా యొస్తుట మంచిది. వాంతులు కలిగించుటకు కుక్షిశోధనిని గాని, వమనకరములగు ఔషధములను గాని యిచ్చుట మంచిది. వాంతికరములగు మందులు ఆసనముగుండా వస్తిచేయుటవలన రోగికి యెక్కువ సౌఖ్యముండును. ఈవిషము మొదలు గుండెలపై పనిచేయును కావున కృత్రిమశ్వాసకల్పనము నిమిషమునకు ౨౦ సారులు చేయవలయును. అమోనియా వాసనచూపించుటయు ఉపయోగకారి. ౧౫ గ్రెయిన్ల ఐరన్ సల్ఫేట్ కాని, ౨౦ మినిముల టించర్ ఫెర్రిక్ క్లోరైడు కాని వైన్ గ్లాసు నీటియందు కరిగించి దానియందు ౧ నుండి ౨ డ్రాముల మాగ్నీషియం కార్బొనేట్ కలిపి దీనిని నీటియందు పలుచనగువరకు కలుపుము త్రాగింపవలయును. అవసరమయినయెడల దీనిని మరియొకసారి కూడ నీయవచ్చును. (ఈ పైన చెప్పిన మోతాదులు ౧౦౦ మినిముల హైడ్రోసియానికు ఆమ్లమునకు సరిపోవును.) ఉద్రేకము కలిగించుటకు [illegible] ఔషధమునిచ్చి ఈథర్ కాని అట్రోపైన్ సల్ఫేట్ $\frac{1}{60}$ గ్రెయిన్లు చర్మముక్రింద వస్తి (ఇంజక్షన్) చేయవలయును.

---

# అకోనైట్.

(మాంక్‌షుడు, బ్లూరాకెట్, నాభి, మరియు దానితయారములు, దానిచే నిర్మింపబడిన తైలములు, న్యూరాలైన్ మొదలయిన నాభిగలసిన వస్తువులు ఇవియన్నియు ఇంచుమించు ఒకేగుణము కలిగియుండును.)

లక్షణములు—ఇవి తినిన కడుపు, పొత్తికడుపు వెచ్చగానుండుట, నోరు పెదవులు నాలుక వణకుట, గొంతులో అణచుకొనిపోయినట్లుండుట, మ్రింగుటకు చాల కష్టముగానుండుట, ఓకారము, వాంతులు, కడుపులో నొప్పి, వ్రేళ్లకొనలు తిమురుపట్టినట్లుండుట, చర్మము చల్లగాను బంకచెమటలతో కూడుకొని రక్తము సరిగా ప్రసరింపక నుండుట, తెలివితప్పుట, చెవుడు (వెలుపలజగిరిన శబ్దములు వినరాకుండుట) చూపు మందగిలుట, నడచుటయందు తొట్రుపాటు, పక్షవాతము (మొదలు పాదముబడిపోవును, తరువాత చేతులుబడిపోవును) శరీరము బరువుగా నుండుట, నాడి వక్రగతిగాను తెలియకుండ (క్షీణించి) యుండుట, శ్వాస మీదమీద తేలికగాను, దుర్బలముగాను ఆలస్యముగానువచ్చుట, ఆపై యీడ్పులు, అనంతరము మనోవేదన కలుగును. మనస్సులోమాత్రము తెలివిగలిగియే యుండును. ఆపై మరణము సులభముగా ప్రాప్తమగును.

తక్షణ చికిత్స— వాంతులు గలిగించు మందులవలననైనను లేక కుక్షిశోధని వలననైనను తినిన విషమును బైట తీయవలయును. అనంతరము ఉద్రేకము గలిగించు పదార్థములనీయవలయును. ఈపదార్థములను ఎనిమామూలమున నిచ్చిన మంచిది. తరువాత పాదములకు చేతులకు వేడిని గలిగించవలయును. ఈవెచ్చదనము గలిగించుట వేడినీటి సీసాలు బెట్టిగాని, చేతుల గాపుకొని వాళ్ళచేతులపై రాచిగాని, కలిగింపవచ్చును. గుండెమీద ఆవాల పట్టిగాని, ఆవచెట్లాకుగాని ఉంచవలయును. గుండె సక్రమముగా పనిచేయుటకు టించర్ డిజిటలిస్ ౧౦ మినిములు లోనికిచ్చిగాని, డిజిటలైన్ $\frac{1}{100}$ గ్రెయిన్ చర్మముక్రింద వస్తి (ఇంజక్షన్) చేసిగాని, సలైన్ సల్యూషన్ (సాలాయిను లేక సోడియం క్లోరైడు సల్యూషన్) సిరలలో వస్తి (ఇంటర్ వీనస్ ఇంజక్షన్) చేసిగాని లేక అసనముగుండ వస్తి (ఎనిమా) చేసిగాని యెక్కించవలయును. దీనివలన శరీరమునకు ఉష్ణముతగినంత కలుగును. అనంతరము స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{60}$ గ్రెయినులు చర్మముక్రింద వస్తిచేయవలయును. బాధితుని బరుగుడు కుర్చీమీద పరుండబెట్టియుంచుట మంచిది.

## ఆల్కహాల్

( సారాయములు అనగా రెక్టిఫైడ్ స్పిరిట్, ప్రూఫ్

స్పిరిట్, మెతిలేటెడు స్పిరిట్, బ్రాంది, రం, జిన్, విస్కి, ఇ
ష్టపూర్వసార మొదలయినవి. )

లక్షణములు.— చెవ్వులువినబడక పోవుట, నడచుటకుగా ని నిలువబడుటకు గాని శక్తిలేకుండ బోవుట, తూలుచు నడచుట, ఒకటిచెప్పబోయి ఒకటి చెప్పుట, ముఖము ఎఱ్ఱబడుట, కన్లు ఎఱ్ఱబారుట, రెప్పలు బరువుగా నుండుట, పెదవులు నల్లబారుట, శ్వాసయందు సారాయివాసన గొట్టుట, చర్మము చెమటచే కూడియుండుట, కనులు తేలబడుట, లేక మూతలుబడుట, నాడి తీవ్రముగా కొట్టుకొనుట గలుగును. అనంతరము ఈడ్పు సంభవించును. తెలివిదప్పును. తెలివిదప్పుటయే అధికమయినయెడల మూర్ఛగా మారును. ఈలాగుననే కొంతకాలమున్నయెడల కొన్నిదినములలో నైనను లేక కొన్నిగంటలలో నయినను మరణము సంభవించును.

చికిత్స— బాధితుని తలపై చల్లని నీటిచేత దడపబడిన గుడ్డనుకప్పి చల్లని నీటిచే తడుపుచుండుట, ఏమోనియం కార్బొనేట్ 40 గ్రైనులు అరగ్లాసు నీటిలో కరిగించి త్రాగించుట, రోగిని వెచ్చగా బట్టలుకప్పి తలక్రింద ఎత్తులుబెట్టి పరుండబెట్టుట, బలమైన కాఫీని త్రాగనిచ్చుట చేయవలయును. సారాయిత్రాగిన పిమ్మట అధికా వాంతులయిన నేమియు లేదుగా ఢమనమై మనము వాంతులు గలిగించు సాధనములు

చేయగూడదు. ఒకవేళ బాధితుడు పందెములుగట్టి సారాయి
ని త్రాగినయెడల కుక్షిశోధనితో కడుపును ఖాళీచేయుట మం
చిది. బాధితుడు విస్మృతుడై పడియున్నప్పుడు వాంతులు కలి
గింపవలసి వచ్చినయెడల అపోమార్ఫిన్ హైడ్రోక్లోరైడు
$\frac{1}{10}$ గ్రైనులు చర్మముక్రింద వస్తి (ఇంజక్షన్)చేసిగాని, అ
పోమార్ఫిన్ హైడ్రోక్లోరైడు $\frac{1}{10}$ గ్రైనులు స్ట్రిక్నైన్ హై
డ్రోక్లోరైడు $\frac{1}{60}$ గ్రైనులతో కలసియున్నమందునుగాని చ
ర్మముక్రింద రక్తములో వస్తి చేయుట మంచిది. విద్యుద్వా
హకము (ఎలక్ట్రిక్ బ్యాటరి) నుపయోగించుటయు మంచిది.
అవసరమయినయెడల కృత్రిమశ్వాసనుగూడ కల్పింప వచ్చు
ను.

## ఆల్కాలిసు.

(క్షారములు: తగిలినచోట పుండగునవి) ఇవి అమోని
యా, సున్నము, పొటాష్, సోడాలని నాలుగు విధములుగా
విభజింప బడినవి. అమోనియా (నవాసారము) ఇది స్పిరిట్స్
ఆవ్ హార్ట్సుహారన్, కాస్టిక్ అమోనియా, అమోనియా లిన
మెంటు (నవాసార తైలము) కర్పూరముతో కలిపిన నవాసార
తైలము, లిక్విడు అమోనియా (దీనినే లైకర్ అమోనియా

ఆని యుందురు ) మొదలయినవి. సున్నములు: కాస్టిక్ లై, ముత్యపు భస్మము మొదలగునవి. పొటాష్: కాస్టిక్ పొటాష్ మొదలయినవి. సోడా: కాస్టిక్ సోడా, సబ్బునీరు మొదలగునవి.

లక్షణములు— ఇవి గుణమునందు సామాన్యముగా ధ్రావక విషముల లక్షణములబోలియుండును. తినినతోడనే నోటిలో, గొంతులో, కడుపులో మంట, వాంతులు విరేచనములు, నోటిలోని ఆనుత్వచ ధ్వంసమగుట, భయమువలన గలుగు దడవంటి గుండెదడ, శరీరము చల్లపడుట, చలిచెమటలు, నాడి తీవ్రముగా కొట్టుకొనుట నైనను, లేక క్షీణించినైనను నుండుట యీలక్షణములు కలిగి యుండును. విరేచనములందు తరుచు రక్తముగూడ కలసి పడును.

(ఎచ్చరిక—వాంతులను గలిగించు మందు నీయకూడదు)

లక్షణచికిత్స—నిమ్మరసము (సిరప్) నిమ్మపండ్లరసము, ఒక గ్లాసు మంచినీటియందు రెండు మూడు తేగరిటెలు వేసి కలిపి యీయవలయును. టార్టారిక్ ఆసిడు, సిట్రిక్ ఆసిడు ½ డ్రాము ఒక పైంటు నీటియందు కలిపి యీయవలయును. పావుపైంటు ఆలివ్ నూనె ఒక పైంటు నీటియందు కలిపి యీయవలయును. సాలాడునూనెయు నీటియందు కలిపి యీయవచ్చును. తరువాత శాంతికరములగు పదార్థముల నివ్వ మంచిది. అనగా కోడిగుడ్లయందలి తెల్లనిపదార్థము నీటితో

కలిపిగాని, లేక పా[illegible] [illegible] కే[illegible] పాలుగాని గం జి మొదలగులవిగాని ఈయువలయును. అవసరమయినయెడల ఉద్రేకమును గలిగించు పదార్థముల నీయనచ్చును. పై కారముల పొడిగా మ్రింగినట్లయిన చేరుమాలనిరాద వినెగరు (సిర్కా)గాని, అసెటికాసిడుగాని వేసి వాసనచూపించుట మంచిది. బాధ దడ శాంతింపుటకొరకు మార్ఫిన్ హైడ్రోక్లోరైడు ౦.౦౨ గ్రాములు చర్మముక్రింద పస్తి (ఇంజక్షన్) చేయుట మంచిది.

---

# ఆంటిమని.

(నీలాంజనము, సుర్మా, అంటిమని క్లోరైడు, అంటిమని ఆర్సెనిక్, టార్టారేటుకు అంటిమని (టార్టారిక్ ఎమిటిక్) వైనం అంటిమోనిలస్, బట్టర్ ఆఫ్ అంటిమని, అంటిమని కాంపౌండు మొదలగునవి)

లక్షణములు — ఇది తినిన అరగంటనుండి గుణము కాన్పించును. నోటిలో చిలుమువలె వాసనయుండుట, ఓకారము, ఎడతెగని వాంతులు, వాంతియైనపదార్థమున పిత్తాశయమునందలి రసము కలియును గాన పసపురంగుగానుండును. మరియు ఉల్లిపాషాణము కలసిన నీలాంజనమైనపసపురంగుగాను, కరదూపము కలసినదైన నల్లగాను, నీలిమందు కలసినదయిన నీలము

రంగుగాను వాంతియుండును. దారుణమువలని బాధ, గొంతు అదుముకొనిపోవుట, ఊపిరి తిరుగక ఉక్కిరి బిక్కిరి యగుట, కడుపులో నొప్పి, భయంకరమైన విరేచనములు, మూత్రము బంధించుట, అంగకముల యీడ్పు, చర్మము చల్లగానుండుట, అనగా చలువలుగమ్ముట, తల, ముఖము రక్తవిహీనమాగిపోయి గడ్డకట్టును గావున ఎఱ్ఱగానుండుట, అపస్మారము ఇవి కలుగును. తరువాత పక్షవాతము కాని, మూర్ఛ కాని కలుగును. దేహము చల్లబడి బంక చెమటలు బుట్టి, నాడి దుర్బలముగాను, అంతలో తీవ్రముగాను వక్రగతిగా సాధారణముగా గోచరింపకుండ నున్నయెడల మరణము సమీపముగా నున్నదని యెరుగవలయును.

తక్షణ చికిత్స — వాంతులు తొందరగా ప్రారంభించినయెడల వెంటనే కావలసినంత వాంతియాయి నిలుచుటకుగాను నులివెచ్చనీరు బాగుగా త్రాగించ వలయును. వాంతులు కాకుండనిలిచి బాధ ప్రారంభించినయెడల వాంతియగుటకుగాను 30 గ్రైన్ల టార్టర్ ఉష్ణనీటియందు కలిపి త్రాగింప వలయును. అవసరమున్నయెడల దీనిని మరియొకటి రెండుసారులీయవచ్చును. వాంతులయి కడుపులోని విషము బయటబడినదే వాంతులు నిలిచిపోవును. అప్పుడు బలమైన తేయాకు కషాయమునుగాని, కాఫీని గాని యీయవలయును. కోడిగ్రుడ్ల

లోని తెల్లని పదార్థమును ½ పైంటు నీటిలో కలిపి యీయవలయును. బార్లీగంజి, ఆరోరూటును, పాలను ధారాళముగా నిచ్చుచుండ వలయును. క్షీణగతికి వచ్చిన యెడల ఉద్రేకమును గలిగించు పదార్థములు నీయవలయును. బాధకస్తులకు మార్ఫైన్ సల్ఫేట్ ⅓ గ్రైన్లు చర్మములోవస్తి (ఇంజక్షన్) చేయవచ్చును. దేహము చలువలు గమ్మిన యెడల వేడినీటి సీసాల నుంచియు, చేతులను కాపి మర్దించియు వెచ్చదనము గలిగింప వలయును. సలైన్ సల్యూషన్ ( సోడియం క్లోరైడ్తో చేయబడినది. ) సిరయందు వస్తి (ఇంటర్ వీనస్ ఇంజక్షన్) చేయవలయును. లేక ఈ సల్యూషన్ ఆసనముగుండా వస్తి ( ఎనిమా ) చేయవచ్చును. ఈ సలైన్ సల్యూషన్లో ఇంకను భద్రముగా ఇన్ఫండిన్ అనగా పిట్యుటరీ (ఇన్ఫండి బ్యులర్) ఎక్స్ట్రాక్టు ౧ సి. సి. కలుపవచ్చును.

---

## ఆర్సెనిక్.

( ఉల్లి పాషాణము, ఆర్సెనియస్ ఆసిడ్, తెల్లపాషాణము ( దీనిని శంఖ పాషాణమందురు ) ఆక్వా టొఫేనియా, ఈగకాగితాలు, శుద్ధిచేయని పాషాణము, వియన్నా స్కీలున్న పచ్చలు, (రత్నములు) పౌలర్ సల్యూషన్, సింప్సన్ ఎలుక

మందు, రాత్ అండ్ రింగిసర్ క్రిమిధ్వంసి, చీప్ఐసెన్ బఠాపాలు ( కేరియర్ ) ఫ్రెంచ్ చాక్, గోడ కాగితాలు, డబ్బాలలో దాచిన పండ్లు (డబ్బా చిలుమెక్కి లోని పండ్లయందు ఉల్లిపాషాణమువంటిగుణ ముత్పత్తియగును ) బీరు సారాయి, (తీపిని కలుగజేయు పదార్థములయందు చిలుము మొదలగు అపరిశుద్ధ వస్తువులు కలిసిన ఉల్లిపాషాణము యొక్క గుణము కనిపించును. ) ఇవి మొదలయిన ఉల్లిపాషాణ సంబంధములగు వస్తువు లన్నియుతినిన దానికగు చికిత్స చేయవలయును.

లక్షణము — సామాన్యముగా వీనిగుణము ఆంటిమని గుణమును బోలియుండును. ఇది తినినతోడనే ఆవేదన బాధ కడుపులో మంటతో కూడిన నొప్పి, బాదామువంటి పదార్థము ఆమత్వోచ తోడను రక్తబిందువులతో కూడుకొని వాంతియగుట, విరేచనములు, కాళ్ళలో అత్యుత్కటమయిన యీడ్పు, తుతికెలో అడచినట్లుండుట, సరము ఎండిపోవుట, అతిదాహము పొడిదగ్గు, ధ్వనిదగ్గుట, చల్లచెమటలు, మెత్తపడ, జీవనాడులు పని చేయకుండుట అంతట, మరణము; ఈలక్షణములు కలిగియుండును.

తక్షణచికిత్స — వాంతికరములగు మందుల నీయవలయును. అంతట నులివెచ్చ నీటిలో ఆలివ్ నూనె కలిపి. బిడ్డగార్బంగరించి కాని, లేక సబ్బునీటకలిలిపిగాని, లేక డయాలైజ్ డ్

ఐరన్ ౧ ఔన్సు మోతాదులచొప్పున యీయవలయును. ఫెర్రిక్ హైడ్రేట్ సల్యూషన్ (అనగా 1½ ఔన్సు సల్యూషన్ ఫెర్రిక్ క్లోరైడు, లేక టించర్ ఫెర్రిక్ క్లోరైడును వైన్ గ్లాసు నీటిలో కలిపి యుంచవలయును. నీళ్ళ ½ గ్లాసునీటిలో ½ ఔన్సు సోడియం కార్బొనేట్ (దీనినే వాషింగ్ సోడాయని అందురు.) కరిగించి యుంచవలయును. ఈరెంటిని కలిపిన ఫెర్రిక్ హైడ్రేట్ సల్యూషన్ అగును.) ఒకసారి, అవసరమయిన యెడల మరియొకసారి యీయవలయును. (అవసరమైనయెడల ననగా పైన ఉదహరింపబడిన సల్యూషన్ 5 గ్రైన్ల ఉల్లిపాషాణము తినినదానిని హరించగలదు. అంతకంటె యెక్కువ తినిన మరియొకసారి నీ సల్యూషను ఉపయోగింపవలయునని తెలియవలయును. డయాలైజ్డ్ ఐరన్ ఒక మేజాగరిటెడు నీటియందు కలిపి, దానియందు కొంచెము ఉప్పును చేర్చి యీయవలయును. దీనిని పదితడవలదాక యిచ్చినను యీయవచ్చును) తరువాత ½ పైంటు ఆలివ్ నూనె ౧ పైంటు సున్నపుతేట బాగుగా కలిపి యీయవలయును. దాహముయిన యెడల మంచుగడ్డ నీయవచ్చును. నరములు నశ్శిపోవుచున్న యెడల ఉద్రేకమును కలిగించు పదార్థముల ధారాళముగా నీయవలయును. కాళ్ళు చేతులను రాచిగాని వేడినీటి సీసాలను పెట్టిగాని వెట్టకలుగ జేయవలయును. అన్నిగుణములు తక్కువలయినపిమ్మట పొ

పొత్తికడుపుపై ఆవిసెపిండిని వండి కట్టి, స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{5}$ గ్రెయిన్లు చర్మముక్రింది రక్తమూనవస్తి(ఇంజక్షన్)చేయవలయును.

---

# అంటిపైరిన్.

( అంటిపైరిన్, అంటి ఫెబ్రిన్, ఫెనాసిటైన్, ఎక్సాల్జిన్, రిసార్సిన్ ఈమందులు వేరు వేరు పదార్థములవలన నిర్మింపబడినను గుణములొకటిగాన వానినన్నిటిని యిక్కడ పొందుపరచి ఒకే (అంటిపైరిన్) శీర్షిక క్రింద వివరింప బడినది.)

లక్షణములు— వాంతులు, ముఖము నల్లబారుట, దేహమున చెమటలేకుండ పోవుట, అత్యుష్ణముగా నుండుట, దద్దు, ( పొంగమ్మవారు ) దేహము జ్వరమువచ్చి యెఱ్ఱగా దద్దుగట్టుట, శేకవంచెలు, (ఇదియు జ్వరమువచ్చి బొబ్బలుబొడచుట ) జీవనాడులు ముడుచుకొని పనిచేయకుండుట, దుర్బలముగా, వక్రముగా నాడియాడుట, శ్వాస తేలికగా మీదమీద వచ్చుట ఈగుణములు కలిగియుండును.

తక్షణచికిత్స—ఉద్రేకముగలిగించు పదార్థములను, సారాయమును లోపలికిచ్చుట, కాళ్ళు చేతుల కుష్ణోపచారము చేయుట, స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ నుండి $\frac{1}{10}$ గ్రెయిన్లు చర్మము

క్రింది రక్తములో వస్తి చేయుట, లేక డిజిటలిన్ $\frac{1}{100}$ చర్మము క్రింది రక్తమునవస్తి (ఇంజక్షన్) చేయుట కృత్రిమశ్వాసకల్పనము, బాధితుని చాపుకు కుర్చీపై పరుండబెట్టుట ఇవి చేయవలయును.

---

## బెలడోనా.

(డెడ్లీనైట్ షెడ్, అట్రోపైన్, ఇంకను బెలడోనాతో చేసిన వస్తువులు)

లక్షణములు — నోరు, కుతిక యెండిపోవును. నోటిలో ఉమ్మిఊరకుండును. మింగనీయకుండును. అమితదాహము ముఖము మొర్రిబారి యుండును. కనులు అగ్నికణములవలె మెఱయును. చూపుచెదరి అస్పష్టముగా నుండును. కనుపాపలు తేలగిలబడి వెలుతురును చూడలేకుండ బోవును. తత్తరపాటు, పెద్దధ్వనితో అపస్మారము తూలుచు లేచిలేచిపోవుట గడియగడియకు మూత్రముజేయుటకు ప్రయత్నించుటకాని మూత్రము చేయకుండుట. చర్మము ఎండిపోయి యుండుట, పొంగుజ్వరము ( ఎఱ్ఱతట్టు అను మశూచిక జాతిలో చేరిన ) జ్వరము వచ్చును.

తక్షచికిత్స — వమనమునకు ఔషధము నీయవలయును, లేదా కుక్షిశోధనితో కడుపును కడుగవలయును. బ్రాండీ నీ

యవలయును, పిలొకార్పైన్ నైట్రేట్ ½ గ్రైన్ లేకమార్ఫైన్ సల్ఫేట్ ⅓ గ్రైన్ చర్మముక్రింది రక్తములో వస్తి (ఇంజక్షన్) చేయవలయును. ½ పైంటు బలమైన వెచ్చని తేనీటి నీయవలయును. అరకాళ్ళకు ఆవాలపిండిని మర్దించవలయును. తల, హృదయము వెచ్చని చల్లని నీటితో మార్చి మార్చి తడుపుచుండవలయును. అవసరమయినయెడల కృత్రిమశ్వాస కల్పింపవలయును. బాధితుని వెచ్చని బూర్నీసుకప్పి కాళ్ళు చేతులదగ్గర వేడినీటి సీసాలనుంచి బాని వెచ్చగా నుంచవలయును. అనంతరము నెమ్మదిగలిగించు పదార్థముల నీయవలయును.

---

## కంతరైడ్స్.

(స్పానిష్ ఈగలవిషము, లేక పొక్కులుపొడుచు మందు. దీనినుండి బొగ్గలుపొడుచు మందును సిద్ధము చేయుదురు.)

లక్షణములు—తినినవెంటనే కూతికెలోను, కడుపులోను మంట, బాధ, మింగలేకుండుట, ఆమత్వచ, రక్తముతో కూడిన వాంతులగుట, లాలాగ్రంధులు వాచుటవలన నోటిచొల్లు విపరీతముగా కారుట, రక్తము, చీముతో కూడిన విరేచనములు, మూత్రము చేయవలయునని తోచుట కాని మూత్ర

ము బాధించియుండుట, బలవంతముగా మూత్రమును విడచిన మూత్రముసకుమారుగా రక్తమువచ్చుట, జ్వరము ౧౦౪ డిగ్రీలవరకు ఎచ్చుట, నాడి చాల వేగముగానుండుట, తలనొప్పి, తెలివిదప్పుట, ఈడ్పు ఈ లక్షణములు కలిగియుండును.

తక్షణ చికిత్స — వాంతులు కలుగుటకు మందునీయవలయును. ఒకవేళ మందు నోటియొక్కగాని, కంఠనాళముయొక్కగాని ఆమత్వచయందు బొబ్బలు పొడవకున్నయెడల కుక్షిశోధనిని యుపయోగించుట మంచిది. నోరు పుండయినయెడల వాంతికరములగు మందులు నోటిగుండ యిచ్చుటకంటె ఆపోమార్ఫైన్ హైడ్రోక్లోరైడు $\frac{1}{10}$ గ్రైన్, మరియు స్ట్రిక్నైన్ హైడ్రో క్లోరైడ్ $\frac{1}{60}$ కటిపిఇంజక్షన్ ( చర్మముక్రింద )చేసి వాంతిని గలిగించుట మంచిది. బాధనివారణ మగుటకు మార్ఫైన్ సల్ఫేట్ $\frac{1}{3}$ గ్రైన్ చర్మముక్రింది రక్తములోవస్తి ( ఇంజక్షన్ ) చేయవలయును. తరువాత శాంతికరములగు పదార్థములు, అందుముఖ్యముగా కోడిగుడ్లసొన తెల్లని పదార్థము, పాలు, చిక్కనిజావ, యీవవచ్చును గాని క్రొవ్వుపదార్థములుగాని, నూనెగలసిన పదార్థములు ( అనగా ఆలివ్ నూనె మొదలయినవి కలసిన పదార్థములు ) యీయకూడదు ఈపయిన జెప్పిన ప్రకారము చికిత్స చేసినపిమ్మట చాలమట్టుకు బాధశాంతించిన పిమ్మట చల్లనినీట స్నానము చేయించుట

మంచిది. అనంతరము బాధితుని పొట్టకడుపు ఆవిసెపిండివండి కట్టవలయును,

---

# కర్పూరము.

(ఎసెన్సు ఆఫ్ కాంఫర్, లినిమెంటు కాంఫర్, స్పిరిట్సు ఆఫ్ కాంఫర్, రొబిన్సన్ సల్ఫ్యూరిక్ మొదలయినవి.)

లక్షణములు— శ్వాసనిరోధము, బడలిక, చెవులు వినబడక పోవుట, మూర్ఛ, దృష్టిమాంద్యము, చెవులలో హోరు, అపస్మారము, ఈడ్పు చలువలుగ్రమ్ముట, బంక చెమటదుర్బలమైననాడి, కష్టశ్వాస ఈలక్షణములు కలిగియుండు.

తక్షణ చికిత్స— వమనము గలిగింపవలయును. తరువాత ఉద్రేకము గలిగించుపదార్థముల ధారాళముగా నీయవలయును. కాళ్ళుచేతులకు కడుపునకు వివిధవిధములుగా వేడిని కలిగింప వలయును. అమ్మోనియావాసన చూపించుట మంచిది. శ్వాసలోపించుచున్న కృత్రిమశ్వాసము కల్పించుటయు మంచిది.

---

# కాస్టిక్ లూనార్.

(దీనిని సిల్వర్ నైట్రేట్ అనియు అర్జంట్ నైట్రేట్ అనియు పిలుచెదరు)

లక్షణములు—నోరు కుతికె నొప్పి, రంగుమారియుండు ట, తెల్లనిపదార్థము వాంతియగుట, వాంతియైన వస్తువునకు వెలుతురు తాకతోడనే నల్లబడుట యీలక్షణములు కలిగియుండును

తక్షణచికిత్స—రెండుమేజాగరిటెల ఉప్పు (సాధారణము గా మనము వాడుకొను ఉప్పు) ఒక్కగ్లాసు నీటిలోకాని, పాలలోకాని కల్పి త్రాగింపవలయును. తరువాత శాంతికరములయిన పదార్థముల నీయవలయును. ఇంకేవయిన గుణములు కలిగిన ఆయాగుణముల కనువగు చికిత్సను చేయవలయును.

---

# ఆముదము.

కొంతవరకిది నేపాళము తైలముయొక్క గుణము కలిగి యుండును. చికిత్సయు దానివలెనే చేయవలయును.

---

# క్లోరల్.

(క్లోరల్ హైడ్రేట్, క్లోరల్ సిరప్, హంటర్స్ క్లోరల్, క్లోరలామైడ్ మొదలయినవి.)

లక్షణములు — గాఢనిద్ర, మాంసపటుత్వము తప్పుట, మందస్మృతి, ముఖము నల్లబడి పొంగియుండుట, నాడి మెల్లగా దుర్బలముగానుండుట, శ్వాస మందగిలుట, శరీరమంతయు చల్లబడుట యీలక్షణములు కలిగియుండును.

తక్షణచికిత్స — బాధితుని ముఖముపయి తడితువాలను కప్పి నిద్రరాకుండచేయుట, వాంతికరములగు నౌషధముల నిచ్చుట; లేక కుక్షిశోధన చేయుట, అనంతరము కాళ్ళుచేతులు వెచ్చగా కాపుకొనిన చేతులతో రాచిగాని వేడినీటి సీసాలు బెట్టి నెచ్చగానుంచుట, వేడి కాఫీని (బలమైనదానిని) ఇచ్చుట చేయవలయును. ఈమందు హృదయముపై యెక్కువ పనిచేయును గావున హృదయమునకు బలముకల్పించుటకు స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{60}$ గ్రైన్ చర్మముక్రింది రక్తమున వస్తి చేయవలయును. తరువాత ఉద్రేకముగలిగించు పదార్థములను ధారాళముగా నీయవలయును. కృత్రిమశ్వాస కల్పనచేయుట, ఆక్సీజన్ (ప్రాణవాయువును) వాసనచూపించుటయు అవసరమయిన విషయములే.

## క్లోరైన్ గ్యాసు

( క్లోరైడ్ ఆఫ్ లైం ఇందుచేరినదే )

లక్షణములు— దీనివాసన తగిలినవెంటనే కంఠనాళము వాయును. రొమ్ముపట్టినట్లును, శ్వాసవెడలుట కష్టముగా నుండుటయును, మింగజాలకుండ నుండుటయును కలుగును.

తక్షణ చికిత్స— నాలుగు మూలలనుండి పరిశుద్ధమయినగాలి ధారాళముగా వచ్చుప్రదేశమున బాధితుని పరుండబెట్టి వాయువాతని కడుపులోనకు పోవునట్లు చేయవలయును. ఆవిరిగాని చాలాసీటిసిగాని కలిపిన అమోనియావాసన చూపించవలయును.

---

## క్లోరోఫారం.

వాసన చూచినయెడల శ్వాసనిరోధమగును. మరియు ఉచ్ఛ్వాసము గరగరలాడుచు బిగబట్టివచ్చును. ముఖము నల్లబడును. కనుపాపలు చిన్నగాను పెద్దగాను అగుచుండును. పండ్లు యిలకరచుకొనిపోవును, కంఠము తెముడచే ప్రూడుకొనిపోవును, ఇంకను ఎక్కువయిన హృదయము నిలిచిపోవుటయు సంభవించును.

రక్షణ చికిత్స— నాలుకను బైటకుంచవలయును. పండ్లు కరచుకొని నాలుకను తెగిపకుండ నోరు తెరచి యుండులాగున దవడపండ్ల క్రిందకొయ్య ముక్కలను గాని లేకమౌత్ గ్యాగు అను నోరు తెరపించు సాధనమును వాడవలయును. అప్పుడు నోటియందుగాని కుతికయందుగాని కఫము మొదలయిన వేవియు లేక శుభ్రముగానున్నది గమనించి, తరువాత బాధితుని హృదయము పైనను కడుపుమీదను అణచిపెట్టు వస్తువులు, బిగించిపెట్టిన వస్తువులు అనగా, లంగా, లాగు, కట్టుకొనిన బట్ట జారిపోకుండ బిగింపబడి యున్నదానిని విప్పి అళ్ళసళ్ళుగా చేయవలయును. తలను శరీరముకంటె క్రిందికి వ్రేలాడునట్లు బల్లపై వెల్లవెలకల పరుండబెట్టి తలను క్రిందికి జారవిడువ వలయును. ఆక్సిజను వాయువును వాసన చూపించవలయును. తడితువాలుతో ముఖము వక్షము తప్పి వెచ్చనిచల్లని నీటిచే మార్చిమార్చి తడుపుచుండ వలయును. ముఖముపయి కప్పుటయనగా శ్వాసధారాళముగా వెడలుటకు మార్గమునువదలి గక్కినప్రదేశమందే కప్పుటయని తెలియవలయును. ఇఫెడ్రిన్ $\frac{1}{2}$ సి. సి. గాని, కఫైన్ సోడిబెంజోట్ గాని, స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ గాని చర్మముక్రింది రక్తములో ఇంజక్షన్ చేయవలయును. కృత్రిమశ్వాస కల్పనము మినట్కు 15 సారుల చొప్పున జేయువలయును, నీటిలోకలిపిన బ్రాండి ఆసవముగుండా వస్తి

(ఎనిమా) చేయవలయును.

(ఇది కడుపులోనకు త్రాగినయెడల) శ్వాస క్లోరోఫారమువలె వాసనవచ్చును. తూలుచు నడచుట, స్మారము తప్పి పోవుట, పాపలు తెలివితప్పిపోవుట, శ్వాస కష్టముగావచ్చుట, శరీరము చలువలుగ్రమ్ముట, నాడి కనబడకుండ నుండుట యీ లక్షణములు గలిగియుండును

లక్షణచికిత్స — మొదలు వాంతికరములగు ఔషధముల నీయవలయును. తరువాత సోడియం బైకార్బొనేట్ వేడినీటి యందు కలిపికాని, ఆల్కహాలు కాని, ఒకపైంటు బలమైన కాఫీకాఁచి లోనికి యీయవలయును. ఏదోయొక మార్గమున బాధితుని తెలివియుండుంచుటకు ప్రయత్నము చేయవలయును ఆవాలపొడిని పాదములకు మర్దనచేయవలయును. ఆవాల ఆకు గుండెపయి పెట్టవలయును. తదనంతరము శాంతికరములగు నాహారముల నిచ్చి బాధితుని నెమ్మదిపరచవలయును.

---

## రాగి.

(రాగిసంబంధమైన చిలుము, లేక మైలతుత్తము (మైలతుత్తురు)

లక్షణములు — నోటినుండి చిలుమువాసన వచ్చుట,

చొల్లుగారుట, కంఠనాళమునందు అంగిలియందు అణచినట్లుండుట, కడుపులో త్రిప్పుచున్నట్లు పడిబెట్టుచున్నట్లు బాధ, డోకు, (ఓకారము) వాంతులు, వాంతియైనపదార్థము ఊదారంగుగానో, పసరురంగుగానో యుండుట, విరేచనములు, శ్వాస కష్టముగా వచ్చుట, నాడి తీవ్రముగా కొట్టుకొనుట, అతిదుర్బలము, అతిదాహము, చల్లచెమటలు, దేహముచలువలుగ్రమ్ముట, తలనొప్పి, చెవులు వినరాకుండుట, మూత్రము బంధించుట, అపస్మారము, ఈడ్పు, కనులు పచ్చబారుట, మూర్ఛ ఈలక్షణములు గలిగియుండును,

తక్షణచికిత్స—సాధారణముగా రోగిసంబంధములగు పదార్థములు తమకుతామే వాంతినిగలిగించునవై యున్నవి. ఒకవేళ వాంతినిగలిగింపజాలక బాధపెట్టుచున్న పాలను కోడిగ్రుడ్డయందలి తెల్లనిపదార్థమును కలిపి యొకపెద్దమొత్తము త్రాగింపవలయును. అట్లుత్రాగించిన పిదప వాంతులయినసరియే లేనితీరున వాంతులకు మందునుగాని కుక్షిశోధనినికాని ఉపయోగింపవలయును. అనంతరము ఒక డ్రాం పొటాసియం ఫెర్రోసియానైడు అర టమ్లరు నీటియందు కలిపి యీయవలయును. అవసరమయిన దీనిని మరియొకసారి యీయవలయును. తరువాత బార్లీగంజి, ఆరోరూటు, చిక్కనిపాల యీయవలయును. కడుపుమీద అవిసెపిండిని వండి కట్టిన కడుపుబాధ తగ్గును

౨౦ మినిముల టించర్ ఒపియమ్‌ను $\frac{1}{2}$ ఔన్సు నీటితో కలిపి త్రాగించుటగాని, మార్ఫియా సల్ఫేట్ $\frac{1}{3}$ గ్రైను చర్మము క్రింది రక్తమునకు వస్తి చేసిగాని బాధితుని బాధను తగ్గింపవచ్చును.

---

## కొకైన్.

లక్షణములు — దేహము పాలిపోయి, చర్మము ఎండినట్లుండును. చెవులు వినిపింపక పోవుటయు, మూర్ఛయు, నాడియు శ్వాస మహా వేగముగా నడచుట, నరములు వణకుటయు, భ్రాంతి, ఈడ్పులు కలుగును.

తక్షణచికిత్స — కుక్షిశోధనితో కడుపును కడిగివేయవలయును. తరువాత ఉద్రేకము గలిగించు పదార్థములను అనగా బ్రాండి లేక సాల్‌వోలేటైల్ (దీనినే అరోమాటిక్ స్పిరిట్సు ఆఫ్ అమోనియా యందురు) తగుమోతాదుల చొప్పున ఇయ్యవలయును. స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ గ్రైను చర్మము క్రిందిరక్తములోవస్తి (ఇంజక్షన్) చేయవలయును. అనంతరము డిజిటలైన్ $\frac{1}{50}$ గ్రైను పైవిధముగా వస్తి చేసి, అమిల్ నైట్రేటుగాని, అరోమాటిక్ అమోనియాగాని వాసన చూపించవలయును. కృత్రిమశ్వాస కల్పనముచేసి తెలివి వచ్చినపిమ్మట

శాంతికరములగు పదార్థముల నీయవలయును.

---

## క్రోటన్ ఆయిల్.

(నేపాళము, నేపాళపునూనె, కాల్సికం, మరియు ఇతర బలమైన విరేచనకారియగు ఔషధములు)

లక్షణములు— పొత్తికడుపులో నొప్పి, వాంతులు. విరేచనములు, మొగము పాలిపోవుట, ముడుచుకొనిపోవుట, నాడి దుర్బలముగా కొట్టుకొనుట, చర్మము చల్లబడుట. మూత్రము బంధించుట ఈలక్షణములు కలిగియుండును. తరుచు అపస్మారముకూడ కలుగును. అంతట మరణమునకు హేతువులగు చిహ్నములు ప్రారంభములగును.

తక్షణ చికిత్స— వాంతులకైనను, కుక్షిశోధని కైనను ప్రయోగింపవలయును. కుక్షిశోధనిని ఉపయోగించిన యెడల నీటికిబదులు పాలనుగాని, ఆలివ్ నూనెనుగాని 4 ఔన్సులు ఒక పైంటు నీటియందు కలిపి వాడుట మంచిది. అనంతరము శాంతికరములగు పదార్థములను అందుముఖ్యముగా పాలు కోడిగ్రుడ్లయందలి తెల్లని పదార్థములను యీయవలయును. ఆవిసెపిండిని పొత్తికడుపుమీద కట్టవలయును. ఇంకేమయినబాధయున్నయెడల మార్ఫైన్‌సల్ఫేట్ $\frac{1}{3}$ గ్రైన్ చర్మ

ముక్రిందరక్తములోని వస్తి(ఇంజక్షన్)చేసిగాని, 20 మినిముల టించర్ ఒపియం $\frac{1}{2}$ ఔన్సునీటిలో కలిపి త్రాగించిగాని నివారణచేయవచ్చును. ఉద్రేకము గలిగించు పదార్థముల నీయవలయును.

---

# కూనియం

(దీనినే హెమ్లాక్ అనెదరు)

లక్షణములు. మాంసకండరములు దుర్బలములుగా నగును. నడకయందు తడబడుట కలుగును. ఏదైన పదార్థములను మింగజాలకుండుట, శ్వాసాశయమునందలి మాంసకండరములకు పక్షవాయువు కలుగుట శ్వాసనిరోధము, కనులు తేలగిలబడిపోవుట, లేక నిలబడిపోవుట, దృష్టితప్పుట, తోడ్తోడ స్మృతితప్పుట యీలక్షణములు కలిగియుండును.

చికిత్స— కోష్ఠశోధని నైనను, వమనచికిత్సనైనజేసి. స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{60}$ గ్రైన్ చర్మముక్రింది రక్తములోనికి వస్తి యొనరించి, కాళ్ళుచేతులకు వెట్టలిగించి, కృత్రిమశ్వాస కల్పనము చేయవలయును. తదనంతరము శాంతికరములగు పదార్థముల నీయవలయును.

---

# డిజిటలిసు.

లక్షణములు— పొత్తికడుపులో నొప్పి, పసరువాంతులు, విరేచనములు, తలనొప్పి, మత్తు, సన్నిపాతము, ఈడ్పులు రావచ్చు: నాడి మెల్లగా, సూక్ష్మముగా, చపలముగా నుండుట, కనులు తేలబడిపోవుట పదార్థములచూచి గ్రహించుశక్తి లేకుండుట, దేహము చెమటలతో కూడుకొని సొలిపోవుట, చలువగ్రమ్ముట, మూత్రము బంధించుట యీలక్షణములు కలిగియుండును.

తక్షణ చికిత్స— కుక్షిశోధని యైనను, లేక వాంతికరమయిన చికిత్సలు చేయవలయును. వాంతిని కలిగించుటకు పై రెండువిధములకంటెను అపోమార్ఫైన్ హైడ్రోక్లోరైడు $\frac{1}{10}$ గ్రెయిన్ మరియు స్ట్రిక్నైన్ హైడ్రోక్లోరేడ్ $\frac{1}{60}$ గ్రెయిన్ చర్మక్రింది రక్తమున ఇంజక్షన్ చేసి వాంతిని కలిగించుట మంచిది. 10 గ్రెయిను టానిన్ ను 2 ఔన్సుల నీటితో కలిపి లోనికి యీయవలయును. దీనిని రెండుమూడు సారులు సైతము యీయవచ్చును. బలమైన తేనీరు, కాఫీ పెద్దపెద్ద మోతాదులుగా త్రాగింపవలయును. ఉద్రేకము కలిగించు పదార్థములనిచ్చి కాళ్ళుచేతులు కాపుకొని వేడిగానున్న చేతులతో రాచిగాని, వేడినీటి సీసాలను పెట్టిగాని వెచ్చగా నుండునట్లు చేయవలయును. ఈ

విషము హృదయముమీద యెక్కువ పని జేసి హృదయము ను అమిత వేగముగా కొట్టుకొనునట్లు చేయును గాన హృదయ వేగమున నడచుటకు ఆకోనైట్ (వత్సనాభి. లేక వసనాభి) నీ యవలయును. అంతయు నెక్కుడినది కేవలము బాధమాత్రము శేషించినపుడు శాంతికరములగు పదార్థముల నీయవచ్చును. ముఖ్యముగా బాధితుని చేరగిలబడు కుర్చీపయి కూర్చుండబెట్ట వలయును.

---

## ఎర్గోట్ ఆఫ్ రై.

(సా. త్సారములు, ఎర్గోటైన్ మొదలగునవి)

లక్షణములు — దేహము వడకుట, ఉబ్బులు, తల కండ్లు తిరుగుట, బలము నశించుట, శరీరము దుఃపెట్టుట ( గోకుడు ) వాంతులు విరేచనములు ఇవి కలుగును.

తక్షణచికిత్స — మొదలు వాంతులకు మందునీయవలయును. లేక కుక్షిశోధని నుపయోగించినను మంచిదే. పిమ్మట ఆముదము నొక ఔన్సు నీయవలయును. విరేచనమయిన తరువాత బలమయిన తేసెటిని యిచ్చి అటుపిమ్మట ఉద్రేకమును కలిగించు పదార్థముల నీయవలయును. బాధితుని ఒరుగుడు కుర్చీయందు కూరుచుండబెట్టవలయును. కాళ్ళుచేతులకు రాచి కా

ని వేడినీటి సీసాలబెట్టికాని సెట్టకలిగించవలయును.

---

## ఈథర్.

ఇది వాసనచూచినను త్రాగినను క్లోరోఫారం వాసన చూచిన త్రాగిన యేగుణములు కలుగునో ఆ గుణములే కలిగియుండును కాని బాధితుని నోటినుండి క్లోరోఫారం వాసనకు బదులుగా యీథర్ వాసన కొట్టుచుండును. చికిత్ససైతము క్లోరోఫారమునకు వలెనే చేయవలయును.

---

## ఎలాటెరినం (ఎలాటెరియం)

లక్షణములు —— నేపాళపునూనెనుబోలియుండును. చికిత్స యు నేపాళపునూనెకు వలెనే చేయవలయును.

---

## కుక్కగొడుగులు, లేకపుట్టకొక్కులు.

వీని ఇంగ్లీషువారు విశేషముగా తినియెదరు. మనదేశమున ప్రస్తుతము లంబాడివారలు తినుచున్నారు. నవనాగరికతనుబట్టి యిపుడందరు సాధారణముగాకుక్కగొడుగులకలవాటు

బడుచున్నారు కావున వానిని మంచిచెడ్డలను పరీక్షింపజాలక తినినయెడల బాధపడుదురు కావున దీనిలక్షణములు చికిత్సలు వ్రాయనయినది.

ఇవి ఈగలు వాలినను, విషసంబంధమయిన యితరవస్తువులలో మొలచినను ఇవి విషము లగుచున్నవి.

లక్షణములు— అతిదాహము, కడుపులో భయంకరమయిన నొప్పి, వాంతులు, విరేచనములు, గొప్పఆవేదన, అనంతరము మూర్ఛ, నాడి లోతునబడిపోవుట, శ్వాసకష్టముగా వెడలుట, కనులు తేలబడిపోవుట, కరపాదశైత్యము ఈలక్షణములు కలుగును.

తక్షణచికిత్స— వాంతులకు మొదలు మందు నిచ్చుటగాని, కుక్షిశోధని నుపయోగించుటగాని చేయవలయును. తరువాత 2 రేచనమునకు 1 ఔన్సు నాముదము నీయవలయును. తదనంతరము ఉద్రేకము కలిగించు పదార్థములనిచ్చి కాళ్ళుచేతులకు వేడిని కల్పింపవలయును. అనంతరము అట్రోపైన్ సల్ఫేట్ $\frac{1}{60}$ గ్రైన్ చర్మముక్రింది రక్తమునవస్తి చేయవలయును. బాధ ఉపశమించుటకు మార్ఫైన్ సల్ఫేట్ $\frac{1}{8}$ గ్రైన్ చర్మముక్రింద రక్తలోవస్తి చేయవలయును.

# విషవాయువులు.

(కార్బానిక్ ఆసిడ్ గ్యాస్, కార్బానిక్ ఆక్సైడు గ్యాస్, కోల్ గ్యాస్, సివర్ గ్యాస్, బొగ్గుగనులయందలి విషవాయువు, బురదగాలి, నేల బొగ్గుపొగ లేక దాని ఆవిరి, అసెటిలైను మొదలయినవి విషవాయువు లనంబడును)

లక్షణములు — కంఠమందు బాధగానుండుట, తలనొప్పి, కునుకుపాటు, చెవులు వినబడకపోవుట, చెవులలో ధ్వని (హోరు) కండరముల బలము తగ్గిపోవుట, ప్రాయికముగా కొన్ని సమయములందు ముఖము దేహము కమలినట్లుండుట హృదయము శ్వాసము అతితీవ్రముగా నుండుట, కనులు తేలగిలబడుట, దృష్టి తప్పుట, ఈడ్పులు మూర్ఛయు కలుగును.

తక్షణచికిత్స — ధారాళముగా గాలివచ్చు ప్రదేశమున బాధితుని పరుండబెట్ట వలయును. కృత్రిమశ్వాస కల్పనము చేయవలయును. వాసనఉప్పు (స్మెల్లింగు సాల్టు, లేక అమోనియం కార్బొనేట్) ను వాసన చూపించుచుండవలయును. నెత్తిని, రొమ్మునపయిన చల్లని నీటితో తడిపిన గుడ్డ వేయ వలయును. ఉద్రేకము గలిగించు పదార్థముల నిచ్చి అక్సిజన్ వాయువు బాధితుని శ్వాసకోశములోనికి పోవునటుల జేయవలయును. కాళ్ళు చేతులు రాచికాని, వేడినీటి సీసాలుబెట్టిగాని ఉష్ణ

ము పుట్టినట్లు చేయువలయును. సోడియుం క్లోరైడ్‌తో చేయ బడిన సలైన్ సల్యూషన్ ఆసనముగుండా గాని సిర (బోలుగ నరము) గుండా గాని వస్తి (ఇంజక్షన్) చేయనగును. నరములకును శ్వాసకోశములకును బలముకలుగు పదార్థముల నీయవలయును.

---

# హాలిబేరిసు.

లక్షణములు— వాంతులు, తలనొప్పి, కడుపునొప్పి, విరేచనములు, కండ్లుమూతలు పడిపోవుట, కునికిపాట్లు, స్మృతి దప్పుట, నాడిచలనమాగుట, క్రమముగా మరణము గలుగును.

రక్షణ చికిత్స— వాంతుల కౌషధమిచ్చిగాని, కుక్షి శోధని నుపయోగించిగాని లోని విషమును తీసివేయవలయును. ఉద్రేకము గలిగించు మందుల ధారాళముగా నీయవలయును. కాళ్ళుచేతులు రాచిగాని, వేడినీటి సీసాలబెట్టిగాని దేహమునకు వెచ్చదనము కలిగించియు అంతకువేడి తగినంత కలుగకున్న సలైన్ సల్యూషను ఇంజక్షన్ చేసిగాని వేడికలిగింపవలయును. అనంతరము శాంతికరములగు పదార్థముల నీయవలయును.

## అయోసియామసు.

(హేర్ బేన్, దానియొక్క క్షారములు, ద్రావకములు అయోసి యామిన్ మొదలయినవి)

లక్షణములు బెలడోనాకువలెనే యుండును. చికిత్సకూడా బెలడోనాకు వలెనే చేయును.

## అయోడిన్.

(అయోడిన్, అయోడైడ్సు, అయోడోఫారం, ఈ మూడును అయోడిన్ నిర్మాణములు కావున వానివాని లక్షణములు క్రింద నుదహరింపనయినది)

## అయొడిన్.

లక్షణములు— గొంతులోను, కడుపులోనునొప్పి, ఉష్ణము, వాంతులు, విరేచనములు, వాంతియైన పదార్థము పసుపురంగుగానైనను ఊదారంగుగానైన నుండుట, చెవులువినరాకుండుట, విస్మృతి, యీడ్పు ఈలక్షణముల కలిగియుండును కడుపులోపింఢి పదార్థము లేవియైన యున్నయెడ విరేచనము

లు రక్తవిరేచనములుగా నగును, అతిదాహము కలుగును.

తక్షణచికిత్స — వాంతులుకలుగుటకు మందు నీయవలయును, లేదా కుక్షిశోధని నుపయోగింపవలయును. బైకార్బొనేట్ సోడాను చాలానీరు అనగా ఒక గ్లాసునీటిలో కలిపి త్రాగింపవలయును. ఉద్రేకముగలిగించు పదార్థముల ధారాళముగా నీయవలయును. స్టార్చి నీటియందుకలిపి యీయవలయును. గంజినీళ్ళు, కోడిగుడ్లలోని తెల్లనిపదార్థముల నీయవలయును. దాహమెక్కువగా యున్నయెడల చల్లనినీట స్టార్చి కలిపి ధారాళముగా నీయవచ్చును. అనంతరము శాంతికరములగు పదార్థముల నీయవలయును. సోడి బైకార్బొనేట్‌నకు బదులు లెడ్ అసిటేట్ 3 డ్రాములు పైన్‌గ్లాసు నీటియందు కలిపి యీయవచ్చును. కాని ఇది అయొడిన్ త్రాగినవాడని సంపూర్ణముగా నమ్మకముకలిగినట్టయితే యింకొకసారి యీయవలయును. లేదేని సోడియం బైకార్బొనేట్ వలె ధారాళముగా రెండుమూడుసారులు వాడుటకు వీలు లేదు.

---

## అయొడైడ్స్.

ఈ పదార్థములు యెక్కువ త్రాగిన అయోడిన్‌వంటి లక్షణములే కనుపించును. లేక పురాతనములగు అయొడైడ్జు

విషములు శరీరమునందు జీర్ణించియున్నయెడల ఈ క్రిందివిధములగు లక్షణములు కలిగియుండును.

లక్షణములు—లలాటము నొప్పిగానుండుట, కనులగుండ ముక్కులగుండా అనేకముగా నీరు స్రవించుట, నోటనీళ్ళూరుట, అంగిలి దవడలుం చిగుళ్ళు, గొంతులోపలి భాగము వాయుట, స్తనములు వృషణములలోనున్న గ్రంథులు చెడుట, తరుచుగా యకృతద్వాక్యని అనగా మూత్రమునుండి ధాతువు నష్టమగుట, (సురికెవంటిగాని కోడిగుడ్లలోని తెల్లనిపదార్థమువంటిగాని వస్తువు మూత్రముతో కలిసిపోవుట) కలుగును.

చికిత్స—సోడియం బైకార్బొనేట్ 30 గ్రైనులనుండి ౧ డ్రాందాక, సల్ఫానిలిక్ ఆసిడ్ ౧ డ్రాంనుండి ౯౦ గ్రైనులదాక, యియ్యవలయును. ఉల్లిపాషాణము (ఆర్సెనిక్) చాలచిన్నమోతాదులు యియ్యవచ్చును.

## అయుడోఫారం.

దీని లక్షణములు చాల శీఘ్రముగా ఒక్కొక్కసారి రెండుమూడు లక్షణములు ఒకేసారి కలుగును.

లక్షణములు—నెప్పుడు, జఠరకోశమున బాధ, వాంతులు, ఎట్టుపొంగు (అనగా దేహమందలి చర్మము వాచినట్లు యె

ట్టబడును గాని కురుపుగాని, దురదగాని, వేడిగాని, మంటగాని పోటుగాని నుండదు.) ఈ వ్యాధి సామాన్యముగా గర్భకోశము చెడుటవలన గలుగుచున్నది. శరీరముయొక్క వేడి యెక్కువగా నుండుట, నాడి తీవ్రముగా కొట్టుకొనుట, కనులు తేలగిలబడుట, కూనికిపాట్లు, మనోవ్యసనము, మతిభ్రమ, అపస్మారము యివి కలుగును. ఈమానసిక చేష్టలు పగటికంటె రాత్రియందు యెక్కుడుగా నుండును.

చికిత్స—ఆదివరకు కడుపులోనికి అయోడోఫారము యిచ్చుచున్న యెడల దానిని మాపివేయవలయును. సోడియం బైకార్బొనేట్, సల్ఫ్యూరిక్ ఆసిడును పైన (అయోడైను విషయమున) చెప్పిన మోతాదులచొప్పున యీయవలెను. స్టార్చి కలిపిన నీటిని పెద్దమొత్తముగా నిచ్చుచుండవలయును. ఉనకుసీటు స్నానము చేయించుటయు మంచిదే. ఇతర నేవేని లక్షణములు కలిగిన వానివానికి, కొనరించుచికిత్సల నొనరింపవలయును.

---

## జాలప్.

లక్షణములు మరియు చికిత్స క్రోటన్ ఆయిల్ వలెనుండును.

---

## లాబర్నం.

(దీనిని పస్పుకము అర్నికాయని వాడుచున్నారు.)

లక్షణములు — విరేచనము, వాంతులు, విశ్రాంతి లేకుండుట, కునికిపాట్లు, విస్మృతి, ఈడ్పు, తీపులు, క్రమముగా దేహము అంగకములు పనిచేయకుండుట, మరణము సంభవించును.

చికిత్స — వాంతులకు మొదలు మందునీయనలయును. కడుపులోని విషము వెడలివచ్చిన పిమ్మట ఉద్రేకమును గలిగించు మందుల నీయనలయును. చల్లని, వెచ్చని నీళ్ళతో మార్చి మార్చి హృదయము తలపై భాగము తడుపుచుండనలయును. కాళ్ళు చేతులు రాచి ఉష్ణముగలిగింపవలెను. తదనంతరము శాంతికరములగు పదార్థముల నీయవచ్చును. పొత్తికడుపు నొప్పిగా యున్నయెడల అవిసెపిండి పండి కట్టుట మంచిది.

---

## లెడ్.

(సీసము, దానితో చేయబడిన ఉప్పులు, అనగా లెడ్ అసెటేట్, లెడు పెయింట్ (దీనినే వైట్ లెడు అనియు నందురు) ఫ్రెంచిచాక్, వెంట్రుకలు నల్లజేయు కప్పు మొదలయినవి.)

లక్షణములు— నోరు, కుతికె యెండుకొనిపోవును. నోరు చిలుమువాసన గొట్టును. అధికదాహము, పొత్తికడుపులో శూలకలుగును. పొత్తికడుపు పడచిపెట్టిన యెడల శూలకొంచెము నయముగా నున్నట్లుండును. మలబద్ధకము, కాళ్ళయందు వణకుడు, చలిచెమటలు, కాళ్ళయందు పక్షవాతము, ముఖము నల్లగాను అగును. తరువాత చెవులు వినబడకుండ పోవును. మైకము, మూర్ఛ ఆవరించును.

తక్షణచికిత— వాంతులకు మందునీయవలయును. లేదా కుక్షిశోధని నుపయోగింప వచ్చును. తరువాత మాగ్నిషియంసల్ఫేట్, లేక సల్ఫేట్ ఆఫ్సోడా $\frac{1}{2}$ ఔన్సు 8 ఔన్సుల నీటిలో కలిపియైనను, లేక డైల్యూటెట్ సల్ఫ్యూరిక్ ఆసిడు (నీరుకలిపి) 30 మినిములు $\frac{1}{2}$ గ్లాసునీటిలో కలిపి యీయవలయును. నెమ్మదిగలిగించు అన్నివిధములగు పదార్థములు ధారాళముగా నీయవచ్చును. నివారణమునకుగాను మార్ఫైన్ సల్ఫేట్ $\frac{1}{3}$ గ్రైన్ చర్మముక్రింది రక్తమున యింజక్షన్ చేయవలయును.

## పాదరసము.

(కరోసివ్ సబ్లిమేటం, పర్క్లోరైడు ఆఫ్ మర్క్యూరి,

ఎఱ్ఱనిది, తెల్లనిది ) ఆక్సైడ్ మర్క్యురి (ఎఱ్ఱనిది) ఆసిడ్ నైట్రేట్ ఆఫ్ మర్క్యురి, వెర్మిలియన్, సిన్నాబార్ మొదలయినవి.

లక్షణములు— కరోసివ్ సబ్లిమేటం, ఆసిడ్ నైట్రేట్ తో కలిసిన రసము తినినయెడల నోరు తెల్లబడి వాచును. నాలుక తెల్లబడి ముడుతబడి యుండును, ఛాతికి బిగబట్టినట్లుండును, అన్నివిధములయిన పాదరసములకు నోటియందు చిలుముపాసన గొట్టును. కడుపులోనొప్పి, ఓకారము, ఆమము ( కఫము ) రక్తముతో కూడి వాంతులగుట, రక్తవిరేచనములు, చర్మము చల్లబడి బంకచెమటలు పట్టియుండును, శ్వాసకష్టముగా వెళ్ళును. నాడి దుర్బలమై తీవ్రముగా గొట్టుకొనుచుండును. మూత్రము బంధించును. మూర్ఛ, ఈడ్పులు గలుగును.

చికిత్స— ( ఒక కోడిగుడ్డును నాలుగు ఔన్సుల నీటియందు బాగుగా కలిపి ) అట్టిదానిని కాని, పిండి (స్టార్చి మొదలగు పిండి ) ని నీటియందు కలిపి గాని బాగుగా త్రాగించిన పిమ్మట వమనమునకు మందుగాని కుక్షిశోధనిని గాని ఉపయోగింపవలయును. రిత్తకడుపుగా నున్నప్పుడు గాంభీర చికిత్సలు చేయగూడదు. తగునాటి నెమ్మదిని గలిగించుమందులనిచ్చి నరముల కుద్రేకము గలుగుమందుల నీయవలయును. విరేచనములు కడుపునొప్పికి 20 మినిములు టించర్ ఆఫ్ ఒపియమును ఒక

ఔన్సునీటియందు కలిపి యీయవలయును. ఉష్ణము తగ్గకుండ వేడినీటి సీసాలను కాళ్ళకు చేతులకు పెట్టి శరీరమునిండ బ్లాంకెటు లేక దుకాలుతో కప్పవలయును.

మసిల్స టొమైనెస్.

( జంతుక్షారములు, విషమత్స్యములు, చెడిపోయిన మంచుమిఠాగడ (ఐస్‌క్రీం)

లక్షణములు— కడుపుక్రింది భాగము కష్టముగాను, బరువుగా నుండును. కాళ్ళు చేతులు చల్లబడును కుతికెలో వెచ్చదనము, ఎండిపోవుట, అడ్డుపెట్టినట్లుండుట కలుగును. దాహము, దేహము వణకుట, శ్వాసదీయుటకు అనుష్టపడకుండుట, కాళ్ళు తిమురుపట్టుట, కనులు వాచుట, కడుపులోనొప్పి, వమనవిరేచనములు, చర్మము దులపెట్టుట, హృదయచలనము తప్పిపోవుట, శరీరమునందలి అంగకములన్నియు పనిచేయకుండనగుట ఇవిగలుగును. నాలుక తడసి వచ్చబడును. జ్వరము హెచ్చును. నాడి తీవ్రముగా కొట్టుకొనును.

చికిత్స— వమనమునకు ముందుమందునిచ్చి, రెండు ఔన్సుల ఆముదము నీయవలయును. ఉద్రేకము గలిగించు పదార్థములను ధారాళముగా నీయవలయును. కాళ్ళకు వేడినీటి సీసాలుపెట్టి బాధితునికి వెచ్చనిబట్టలు కప్పవలయును. అట్రోపైన్ సల్ఫేట్ $\frac{1}{60}$ చర్మవస్తిగా నిచ్చి కడుపులోనకు

యూకలిప్టస్ గ్లోబులస్ యిచ్చుట మంచిది.

---

## నైట్రిసుఆక్సైడ్ గాసు.

(దీనిని లాఫింగు గాస్ అని వాడుదురు)

లక్షణములు క్లోరోఫారం వాసనచూచినటుల నుండును. చికిత్సయు క్లోరోఫారమునకు వలెనే చేయవలయును.

---

## నైట్రోబెంజాల్.

(నైట్రొబెంజైన్, చేదుబాదామునూనె (కృత్రిమముది), హోర్ బేర్ యొక్క సారము, అనిలైన్ రంగులు, రంగులు కలిగించు ద్రావకము, మిఠాయిలలో వాసనకుగా నుపయోగించు పదార్థములు )

లక్షణములు — దుర్బలము, ఆయాసము, ఓకారము, తీవ్రిత్వము, విస్మృతి, ముఖము దేహము కమలి నల్లబారియుండుట, కనుపాపలు తేలబడిపోవుట, ఈడ్పులు కలుగును.

చికిత్స — మొదలు వాంతిని గలుగజేసి, ఉద్రేకము గలిగించు పదార్థములనిచ్చి నెత్తిన చల్లనినచ్చని నీళ్ళతో మార్చిమార్చి తడుపుచు కృత్రిమశ్వాస కల్పించ వలయును.

## పొగాకు.

(నికోటైన్, ఇన్‌సెక్టిసైడు, మరియు పొగాకుక్షారము లు దీనివలన సిద్ధమగును)

లక్షణములు— కుతికెనొరు మంటపుట, ఓకారము వాంతులు, దుర్బలము, దడ, మనస్సులో వెఱ్ఱివెఱ్ఱి ఊహాలుతోచుట, దృష్టిమందగించుట, నాడి దుర్బలముగా కొట్టుకొనుట, దేహము చల్లబడి బంకచెమటలు గ్రమ్మియుండుట, కనుపాపలు మొదలు ముడుచుకొనిపోపుట తరువాత ఉబికి తేలగిలబడుట, మూర్ఛ ఇవిగలుగును.

చికిత్స— వాంతిని గలిగించు మందునుగాని కుక్షిశోధనినిగాని మొదలు వాడవలయును. అనంతరము ఉద్రేకము కలిగించు పదార్థములనిచ్చి కాళ్ళుచేతులకు వేడిని కలిగింపవలయును, అవసరమయినయెడల కృత్రిమశ్వాస కల్పించవలయును. బాధితుని కుర్చీమీద చేరగిలబడియుండునట్లు కూర్చుండబెట్టవలయును. స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ చర్మనస్సి నీయవచ్చును.

---

## విషముష్టిగింజలు.

(నక్సువామికా, మరియు దానిక్షారములు, వస్మిన్ కిల్లన్

బ్రూసైన్ మొదలగునవి)

లక్షణములు— భయంకరమయిన ఈడ్పులు, నక్కిళ్లు బడుట, కనుగ్రుడ్లు ఉబుకుట, పాపలు తేలగిలబడిపోవుట, శ్వాస ఆడ్డుకొని పట్టుకొనుట, నాసికాగ్రతియందు తీవ్రముగా కొట్టుకొనుట, శ్వాసనిరోధమువలనను, పక్షవాతము వలనను మరణము సంభవించును. దృష్టి శబ్దము వినబడుట స్మృతికలుగుచు లేకుండబోవుచుండును. నక్కిళ్ళుబడుట చాలచివరదశ. నక్కిళ్ళుబడినచో పక్షవాతమో ధనుర్వాతమో గ్రమ్మినదని తెలిసికొనవలెను.

చికిత్స— కుక్షిశోధనితో కడుపుకడుగుటయు, వాంతులకు చికిత్సచేయుటయు, మొదలుగావించవలయును. ఆపోమార్ఫైన్ హైడ్రోక్లోరైడు $\frac{1}{10}$ చర్మవస్తిగా నుపయోగించుట ఈబాధకు చాల ఉపయోగకారి. టానిన్ 20 గ్రైనుల నుండి 40 గ్రైనులదాక 2 ఔన్సుల నీటియందుకలిపిగాని, $\frac{1}{2}$ డ్రాం టించర్ అయోడైన్ అరగిలాసెడు నీటియందుకలిపిగాని కుక్షిశోధనితోగాని, వాంతికరములగు మందులతో కలిపిగాని యిచ్చుటయెక్కువ ఉపయోగకారి. 8 నుండి 10 గ్రైనుల పొటాసియం పర్మాంగనేట్ ఒకగిలాసెడు వేడినీటియందుకలిపికూడ వాంతిమందులతోగాని కుక్షిశోధని మార్గముగా గాని కడుపులోని కీయవచ్చును. అనంతరము క్లోరాంగారము

నీటియందు కలిపి ఈయవచ్చును. పొటాసియం బ్రొమైడు 30 గ్రేనులు, లేక క్లోరల్ హైడ్రేస్ 20 గ్రేనులు గలాసెడు నీటియందు కరిగించి త్రాగవలయును. అవసరమయినచో దీనిని మరిమరి పావుగంట కొకసారిచొప్పున నీయవచ్చును. పైమందుతో నిద్రగలుగక ఉద్బలధికమైనచో క్లోరోఫారం వాసన చూపవలయును. అవసరమున్న యెడల కృత్రిమశ్వాసకూడ కల్పించుట మంచిది.

---

## నల్లమందు.

(బాట్లిసల్యూషన్, క్లోరోడైన్, కొడైన్, డయోనైన్, డోవర్ పౌడర్, హెరాయిన్, లాడనం, మార్ఫైన్ నెఫెంతి, పేరగోరిక్, బ్లాక్ డ్రాప్సు, సూదింగుసిరప్, మదర్స్ ఫ్రెండు మొదలయినవి)

లక్షణములు — మనోవికారము, తలనొప్పి, వ్యాకులము, అంగకములు బరువుగా దోచుట, మలమూత్రముల వదలుటకు చేతగాకుండపోవుట, మత్తు, స్మృతి మైకముగప్పినట్లుండుట, కనుపాపలు ముడుచుకొనిపోవుట, యివి కలుగును. మొదలు బాధితుడు ఆయాసముచే శబ్దము చేయును. కాని తరువాత స్మృతి బొత్తిగాపోవుటచే చప్పుడే గాకుండ పడి యుండును.

అంగములు సళ్ళియుండును. చర్మము చల్లబడియుండును. కనుపాప లు ముడుచుకొనిపోయి వెలుతురుచూడలేక మనము కనులు తెరపించినయెడల సూదులతో కుచ్చినట్లు అవస్థపడును. ముఖము పెదవులు చల్లబడి నీలపురంగుగా మారును. శ్వాసమెల్లగా, క్రమముతప్పి గుఱగుఱలాడుచు వచ్చును. నాడి దుర్బలముగా అణచినట్లుపడచును.

చికిత్స— మ్రింగుటకు శక్తిగలిగియున్నచో వాంతికరములగు మందుల తత్క్షణమీయవలయును. అవపిండి వేడినీరు మొదలిచ్చి, పొటాసియం పర్మాంగనేట్ 10 గ్రైనులు ఒకటమ్లరు నీటియందు కరిగించి వాడవలయు. ఈపొటాషియం పర్మాంగనేటు వాడుటములో కొందరు డాక్టర్లు ఈవిధముగా అభిప్రాయమిచ్చియున్నారు. మార్ఫైన్ ఎక్కువమోతాదు తీసుకొనినాడని తెలియవచ్చినప్పుడు పొటాసియం పర్మాంగనేట్ వాడవలయును. మార్ఫైన్ వాడినట్లు యథార్థముగా తెలియక అనుమానముగానున్న సమయమున 8 నుండి 10 గ్రైనుల పొటాసియం పర్మాంగనేట్‌ను అరగిలాసెడు నీటియందుకరిగించి త్రాగించవలయును, లాడనంవిషము పనిచేయుచున్నప్పుడు 6 గ్రైనుల పొటాసియం పర్మాంగనేట్‌ను యెక్కువ నీటియందు ( 4 నుండి 8 ఔన్సుల నీటియందు ) కలిపి యీయవలయును. ప్రకారముగా సల్యూషన్ చేసి కుక్షిశోధన మార్గముగా

ప్రతిఅరగంట కొకసారి కడుపుకడుగుటయు మంచిదే. వస్తితో మార్ఫైన్ ఇంజక్షన్; చేసినపిమ్మట నల్లమందు విషము వ్యాపించినయెడల బలహీనమైన పొటాసియం పర్మాంగనేట్ సల్యూషన్ తో కడుపుకడుగవలయును. అనంతరము బలహీనమైన కాఫియీయవలయును. బాధితుని చేరగిల కూర్చుండబెట్టి సాధ్యమైనంతవరకు మందలించుచు తెలివిగలిగి యుండునట్లు చేయుము. హృదయముపయి నెత్తిన ముఖముపయి తడితువాళ్ళగప్పియు, అమోనియా, లేక సాల్ వలేటైల్ ను బాధితుని ముక్కులముందు బెట్టియు తెలివి గలిగించుచుండవలయును. కృత్రిమ శ్వాస కల్పించుటయు, అట్రోపైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ గ్రెయిన్ చర్మ వస్తిగా నిచ్చుటయు ఉపయుక్తమగును. ఆక్సిజన్ వాసన చూపించుటయు మంచిదే. కాళ్ళుచేతుల కుడుకనీరుసీసాల నుపయోగించియు, రోగ దేహముపై వెచ్చనిబట్టల గప్పియు, ఉంచవలయును. అనంతరము బాధితుని పడకపై పరుండబెట్టి కనిపెట్టుకొనియుండి శ్వాసను పరీక్షించుచుండవలెను. అవసరమయినయెడల కృత్రిమశ్వాసకల్పన చేయవలసియుండును. హృదయచలనము తగ్గునని ,యనుమానమున్నప్పుడు స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ గ్రెయిన్ కాని, కఫైన్ సోడియోసాలిసిలేట్ $\frac{1}{2}$ గ్రెనుగాని చర్మ వస్తిగా నుపయోగింపవచ్చును.

ఎచ్చరిక— సారాయి సంబంధ మయిన ఉద్రేకము

గలిగించు పదార్థము లీయకూడదు. బాధితునిమెలుకువగా నుంచుటకు నడిపించవలయును. నడిపించుటయనగా అలసిపోయి క్రిందగూలునట్లుగాక మెల్లగా అతని వశమున్నంతవరకే నడిపింప వలయును. వమనములకిచ్చుమందు ఎక్కువబాధ పెట్టునది గాక నుండవలయును. ఆవపిండి వేడినీరు ఈ విషమునకు ఉపయోగమయిన వాంతికౌషధము.

---

## పారాఫిన్ ఆయిల్.

(గాసునూనె, పెట్రోలు మొదలయినవి)

లక్షణములు— నోటియందు, కుతికయందు, కడుపులోమంట, అమితదాహము, కాళ్ళుచేతులు చల్లబడుట, ముఖము తెల్లబారియుండుట, నాడి దుర్బలముగా నడచుట కలిగి యుండును. నాడి దుర్బలముగా నడచినను క్రమముగా నడచును. శ్వాస దుర్బలముగా నుండును. వాంతులయందు నూనె మరకలు శ్వాసయందు గాసునూనెవాసన కలిగియుండును. ఒక్కొక్కసారి మూర్ఛకూడ సంభవించును.

చికిత్స— కుక్షిశోధనిని ఉపయోగించుట గాని, వాంతికరములగు మందులనిచ్చుటగాని మొదలు చేయవలయును. అనంతరము ఉద్రేకము గలిగించు పదార్థముల నీయవలయును

బాధితుని శరీరము వెచ్చగానుంచవలయును. అవసరమైనయెడల స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ చర్మవస్తిగా నిచ్చుట మంచిది

---

## ఫాస్ఫరసు.

(అగ్గిపుల్లలు ఫాస్ఫరన్ పేస్టు, ఎలుకమందులు, వర్మిన్ కిల్లర్ మొదలయినవి)

లక్షణములు— తినినతరువాత కొంతసేపటికే నోటినుండి వెల్లుల్లిపాయ వాసనవంటి వాసనబయలుదేరును. కుక్షియందలి అంగకములు వాచుటవలన కడుపులోనిమంట, దప్పి, పొత్తికడుపు నొచుట, పసరురంగునగాని నల్లగాగాని నెత్తురు కలిసిన పదార్థము వాంతియగుట, వాంతియైన పదార్థమందు వెల్లుల్లిపాయవాసనగాని ఫాస్ఫరసువాసనగాని యుండును, మూత్రము మురికిగాను వివర్ణముగాను కొన్నివేళలయందు రక్తముతో కూడియుండునదిగా యుండును, ఇట్టిస్థితికి వచ్చిన తరువాత బాధితుడు మరణించును. ఒకవేళ జీవించియున్నచో రెండుమూడుదినములలో కుక్షికామిల, కాలేయము పెరుగుట, పొత్తికడుపు లాగుట, పెద్దశ్వాసము, చలిచెమ్మటలు, వెర్రిమాపులు, నాడి క్షీణించుట, మూర్ఛ యివికలుగును.

చికిత్స— కుక్షిశోధనినిగాని వాంతికరౌషధములను

గాని యీయవలయును. 3 గ్రైనుల మైలతుత్తము 4 ఔన్సుల నీటియందు కరిగించి ఒక్కొక్క ఔన్సుచొప్పున ప్రతి 5 నిమిషముల కొకసారి వాంతులుగలుగు పర్యంత మీయవలయును. ఈమైలతుత్తమునీరు కేవలము వాంతికరమేగాక కడుపులో నిలచియున్న ఫాస్ఫరసును కరిగించివైచును కావున దానికి విరుగుడుగా ఉపయోగింపబడుచున్నది. పాస్ఫరస్ సంబంధమైన పదార్థము వాంతిమూలకముగా వెడలిపోయిన పిమ్మట జింక్ సల్ఫేట్ 20 గ్రైనులు 4 ఔన్సుల నీటియందుకలిపి యీయవచ్చును. ఇది కుక్షియందలి తక్కిన పదార్థములను వాంతిమూలకముగా వెలుపలికి తెచ్చును. ఓల్డు టర్పంటైన్, లేక ఫ్రెంచి టర్పంటైన్ అయినను 40 చుక్కలు ఒక ఔన్సు నీటియందు కలిపి పావుగంట కొకసారిచొప్పున నాలుగుసారు లొకగంట కాలములో యీయవలయును. ఇట్లు దినము పేరిట మూడుసార్లిచ్చుట మంచిది. ఈ టర్పంటైన్ జర్మనుది, అమెరికాది పనికిరాదు. మాగ్నిషియం సల్ఫేట్ $\frac{1}{2}$ ఔన్సు నీటియందు కలిపి విరేచనమునకీయవలయును. నెమ్మదిగలిగించు పదార్థములు పాలు కోడిగుడ్లు ముఖ్యముగా నీయతగినవి. క్రొవ్వుగలసిన పదార్థములుగాని చమురుకలసిన పదార్థములుగాని యెంతమాత్రము పనికిరావు. మూర్ఫైన్ సల్ఫేట్ $\frac{1}{3}$ గ్రైనులు దేహమునందు నొప్పులుండి నిదురబట్టకున్నయెడల చర్మనస్తిగా నీయ

వచ్చును.

---

## సల్ఫోనల్.

(ట్రైయొనాల్, మెతిల్ సల్ఫోనల్, వెరోనల్, బార్బిటోన్ యీ మందుల కన్నింటికిగుణ మొక్కటియే.

లక్షణములు — కడుపులో నొప్పి, వాంతులు, మలబద్ధకము, మనోవికారము, నరములపటుత్వము తగ్గుట, అనగా అంగకములు తనస్వాధీనమునందు లేకుండుట, (ఒకప్రక్క పక్షవాతము, కనుపాపలు సామాన్యముగానుండియు వెలుతురు సహించలేకుండుట, మూత్రము రక్తముతో కలసివచ్చుట తరువాత మూత్రమే రాకుండుట, అంగకములు సళ్ళుట, స్మతిదప్పుట ఇవికలుగును.

చికిత్స — వాంతులను గలిగించుమందు నీయవలయును. లేక కుక్షిశోధనిని ఉపయోగించినను మంచిదే. కాళ్ళుచేతులు వెచ్చగానుంచి కడుపులోనకు ఉద్రేకమును గలిగించు మందుల నీయవలయును. స్ట్రిక్నైన్ సల్ఫేట్ $\frac{1}{30}$ గ్రెయిన్లనుండి అవసరమునుబట్టి $\frac{1}{10}$ గ్రెయిన్ల పర్యంతము లేక డిజిటలైన్

డైర్ చర్మవస్త్రిగా నుపయోగింపవచ్చును. కృత్రిమశ్వాసను కల్పించి బాధితుని ఒరుగుడుకుర్చీయందు చేరగిలబడులాగున కూర్చుండబెట్టుట మంచిది.

---

## టిన్.

లక్షణము— లెడ్ పాల్సవలెనేదీనిలక్షణములుండును

చికిత్స— వాంతులకు మందిచ్చి సాల్ వలాటైల్ నీటియందు గలిపియిచ్చి పాలు కోడిగుడ్డ్ల నీయవలయును.

---

## టర్పెంటైన్.

(స్పిరిట్స్అఫ్ టర్పెంటైన్, టర్పెన్, కర్పూరతైలము వీనిలో చేసినవే)

లక్షణములు— నోరు టర్పెంటైన్ వాసన, అరాటము, కనుపాపలు ముడుచుకొని పోవుట, శ్వాస గురుగురులాడుచువచ్చుట, మూర్ఛ, అంగకములు వణకుట, ధనుర్వాతము,

మూత్రాశయము వాచుట, మూత్ర మొకవిధమయిన వాసనగొట్టుట ఇవి కలిగియుండును, సామాన్యముగా టర్పెంటైన్ విషలక్షణములు కొన్ని నల్లమందు విషలక్షణముల బోలియుండును.

చికిత్స— వాంతులను గలిగించవలయును. మెగ్నీషియం సల్ఫేట్ ఒక గిలాసెడు నీటియందు కలిపి త్రాగించి విరేచనము కలిగించవలెను. నెమ్మదిగలిగించు పదార్థముల త్రాగనిచ్చి బాధయేమయిన అగుచున్న యెడల మార్ఫైన్ సల్ఫేట్ $\frac{1}{3}$ చర్మవస్తిగా నీయవలయును.

---

## జింక్.

(పాలతుత్తము, బర్నెట్సు డిసిన్ఫెక్టింగు ఫ్లూయిడ్, జింక్ క్లోరైడు మొదలయినవి.

లక్షణములు— పెదవులు, నోరుతినివేయును. కుత్తుకలో కడుపులో నొప్పి మ్రింగ లేకుండుట, నెత్తురుకలసి వాంతులు నాడి మరియు శ్వాసతీవ్రముగానుండుట, ఈడ్పులు పక్షవాతము మూర్ఛ ఇవిగలుగును.

చికిత్స— వాంతులకు మందీయగూడదు. వాంఛితుల

మందైనను కుక్షిశోధని నుపయోగించినను పేగులు చినిగిపోవు ను కావున జాగ్రత పడవలయును. కోడిగుడ్లలోని తెల్లని పదార్థము పాలుకలిపి పెద్దమొత్తమీయవలయును. సోడియం కార్బొనేట్‌గాని, పొటాసియం కార్బొనేట్‌గాని వేడినీటియందు కరగించి యీయవలయును. టానిక్ కాని బలమైన తేనీటిని కాని యీయవచ్చును, నొప్పియున్నయెడల 30 చుక్కల ఓపియం టించరు ఒక ఔన్సు నీటియందు కలిపి లోపలికిచ్చుటగాని, మార్ఫైన్ సల్ఫేట్ $\frac{1}{3}$ గ్రైన్ లేక మార్ఫైన్ హైడ్రోక్లోరైడు 0.02 గ్రాములు కాని చర్మవస్తిగా నీయవచ్చును.

సమాప్తము.

# విషములు; తచ్చికిత్సలు.

## (ద్వితీయభాగము)

## ఆయుర్వేదచికిత్సలు.

—(*)—

# ౧ స్థావరవిషములు

## ౧ ఖనిజములు.

### ౧ అన్నభేది.

నవాచారమునకు జెప్పిన చికిత్స అన్నభేది వికారమున కుపకరించును. అన్నభేదినే పిరకాచందురు.

### ౨ అభ్రికము.

ఉసిరికాయలో నీరుపోసిదంచి, రసముచేసి మూడు

దినములు సేవించగా అభ్రకమువలన జనించిన వికారము ముపశ మించును.

3 ఇంగిలీకము.

నేతిలో మిరియములను సమభాగములుగా గలిపియిచ్చి న నింగిలీకము దినుటచే జనించిన బాధ శమించును.

౪ ఇనుము.

ఏలకిపిత్తులు, కండచక్కెర సమముగా నూరి సేవించిన ఆయో వికారము శాంతించును.

౫ కఫరి.

మైలతుత్తమునకు జెప్పిన చికిత్స కఫరి వికార శాంతి కుపకరించును.

౬ కర్పూరము.

ధనియములను నీరుబోసినూరి కండచక్కెరగలిపి యి చ్చినను, బత్తాయిపేడను గుడ్డలోనిడి రసమునుపిండి తగుమాత్ర ము పుచ్చుకొనుట కిచ్చినను కర్పూరజనితబాధనివారణమగును

౭ కస్తూరి.

ఆవునేతియందు చక్కెరనుగలిపి యిచ్చినచో కస్తూరిచే గలిగిన వికారము శాంతించును. ఉసిరికాయలరసము నీయవ చ్చును

౮ కావిరాయి.

నవాచారమునకు జెప్పిన యౌషధమే కావిరాయి వి కారమునకు మంచిది.

౯ కాంస్య భస్మము.

చింతపండును నీటిలో వైచి గుజ్జువులుసును జేసి త్రాగించినచో కంచుభస్మము దినుటచే గలిగిన బాధ హరించును.

౧౦ గంధకము.

వసయును, లవంగములును సమముగా చూర్ణము చేసి భుజించినను, నేతిలో ఆవుపాలను కలిపి సేవించినను గంధకము వలన గలిగిన బాధ శమించును.

౧౧ తగరపు భస్మము,

కండచక్కెరను, వద్దిచెట్టువేరు పట్టచూర్ణము సమముగానూరి మూడుదినము లిచ్చినచో తగరపు భస్మమును దినుటచే గలుగు బాధతొలగును.

౧౨ త్రివంగము.

కరకకాయ, తానికాయ, ఉసిరికకాయల చూర్ణమును సమభాగములుగా ఉదయమునందు సేవించగా త్రివంగభస్మ వికారము నివ్మారించును.

౧౩ నవాచారము.

గాడిదెమలమును గుడ్డలోనుంచి పిండి ఆ రసమును

త్యాగించినచో నవాచారజనిత వికారము మానును.

## ౧౪ పగడములు.

ముత్యముల కొఱకు చెప్పిన చికిత్స పగడముల కొఱకు పగడభస్మ వికార శమనముకొఱ కుపకరించును.

## ౧౫ పాదరసము.

శుద్ధిచేసిన గంధకమును తమలపాకులయందు రెండు మాసములయెత్తుపెట్టి దినము సేవించినచో పాదసరము, రసభస్మము దినుటచేగలిగిన వికారము శమించును.

తులసి లవంగములు, సోపు, నాగకేసరములు, బూడిదగుమ్మడికాయ తునకలు, ద్రాక్షపండ్లు సమభాగములుగా నూరి దానికి సమముగా శుద్ధిచేసిన గంధకము గలిపి నూరి రెండుతులముల ప్రమాణము పాలలోగలిపిపుచ్చుకొనవచ్చును.

మేకపాలు, తులసియాకురసము, గుంటగలిజేరువేరు రసము, తమలపాకురసము సమభాగములుగా గలిపి శరీరమునకు ౩—౪ గంటలు మర్దించి చలినీటిలో మూడుదినములు స్నానము చేయవలయును.

## ౧౬ పాలతుత్తము.

మైలతుత్తమునకు జెప్పిన చికిత్స పాలతుత్త వికార శాంతి కుపకరించును.

### ౧౭ బంగారు భస్మము.

కండచక్కెరయు, కరక్కాయచూర్ణము సమముగా కలిపి మూడుదినములు పుచ్చుకొనినచో బంగారుభస్మము దినుటచే గలిగిన బాధ శమించును.

### ౧౮ మండూరము.

తేనెయును కరక్కాయల చూర్ణమును సమముగా గలిపి యిచ్చినచో మండూరము దినుటచేగలిగిన బాధ తగ్గును.

### ౧౯ మణిశిల.

ఆవుపాలను, తేనెను సమముగగలిపి మూడుదినములు పుచ్చుకొనుటచే మణిశిలవలన గలిగిన బాధశమించును.

### ౨౦ మాక్షికము.

దాడిమఫలముల రసమునుగాని, ఉలవ లనెడు ధాన్యమును కట్టుగా కాచిగాని యిచ్చినచో, హేమమాక్షిక, తారమాక్షికములవలన గలిగిన వికారము శాంతించును.

### ౨౧ ముత్యములు.

ఆవుపాలు, కలకండ, తెనె, నెయ్యి వీనిని సమభాగములుగా గ్రహించి త్రాగినచో ముత్యములను, ముత్యభస్మమును దినగ గలిగిన వికారము శాంతించును.

### ౨౨ మైలతుత్తము.

మూడుదినములు నిమ్మపండ్లరసము నిచ్చినను, లాజల

(వరిపేలాల) మదకముస వేసి పిసికి యిచ్చినను మైలతుత్తను దినుటచే గలిగిన బాధ నివారణమగును.

౨౩ రాగి భస్మము.

దూసవరి (నీవారము) బియ్యము, కండచక్కెర సమభాగముగాఁగొని నీటిలోనూరి ప్రతిదినముదయమున (మూఁడు దినములవరకు) తామ్రభస్మము దినుటచే గలిగిన వికారమునకీయవలయును.

౨౪ లోహభస్మము.

తెల్లతెగడ చూర్ణమును, కరకకాయల చూర్ణమును సమానముగాఁగొని వేడినీటిలో గలుపుకొని పుచ్చుకొనినచో లోహభస్మము దినుటచే సంభవించినబాధ తొలఁగును.

గరికపోచల రసమునందు సమభాగము తేనెగలిపి ఈయవచ్చును.

కండచక్కెర చూర్ణమును తెల్లగరిక రసమునందు సమభాగముగ గలిపి యీయవచ్చును.

౨౫ వజ్రములు.

ముత్యములకొఱకు జెప్పిన చికిత్స వజ్రము దినుటచే గలిగిన వికారమును శమింపజేయును.

౨౬ వెండి భస్మము.

తేనెలో రవ్వచక్కెరను కలిపి మూఁడుదినములు పుచ్చు

కొనినచో వెండిభస్మమును పుచ్చుకొనుటచే గలిగిన బాధ శ
మించును,

౨౭ శిలాజిత్తు.

ఇంగిలీకము కొఱకు చెప్పబడిన యౌషధమే దీనికుపకరించును.

౨౮ సీసపు భస్మము.

కరకకాయలు, కండచక్కెర, వస, సమభాగములుగా
గొని పొడిచేసి, మూడుదినము లిచ్చినచో సీసపు భస్మము ది
నుటచేగలుగు బాధదొలగును.

౨౯ హరితాళము.

పండిన దాడిమఫలముల విత్తుల రసమును ద్రావించిన
చో హరితాళభక్షణచే గలిగిన బాధ శమించును.

చక్కెర జీలకఱ్ఱ సమముగా చూర్ణించి ౬ పూట లీయ
వలయును, దూలగొండి, రాజహంస, జాడిదెగుమ్మడు వేళ్ళర
సము సమభాగముగా నీయవచ్చును.

నేలవేముతో నల్లయుమ్మెత్తపూలను సమముగా గలిపి
దంచి కషాయము బెట్టి యీయవలయును.

నేలవేముతో వాకుడు చెట్టువేళ్ళను సమముగా గలిపి
దంచి కషాయమిడి యీయనచ్చును.

సర్పాక్షి రసమునందు కండచక్కెర సమముగా గలిపి
త్రాగవలయును.

# ౨ వృక్షజనితములు.

## ౧ ఉమ్మెత్తవిత్తులు.

వంగకాయవిత్తులనుగాని, వ్రాకుడుపిత్తులనుగాని నీటితో నూరి రసముదీసి ౪ తులములిచ్చినను, పగిడిపత్తిచెట్టు పువ్వములను కలకండను నీరుబోసి నూరి త్రాగినను, నీటిలో నువ్వు గలుపుకొని త్రాగినను, ౪ సేరుల ఆవుపాలలో ౪ తులముల చక్కెరను గలుపుకొని త్రాగినను ఉమ్మెత్తవిత్తులను తినుటచే గలిగిన వికారము శమించును.

## ౨ గన్నేరు.

పెరుగునందు కండచక్కెరచూర్ణము గలిపి భుజించినను జిల్లేడువేరు పట్టచూర్ణమును బఱ్ఱెపాలతో గలిపి త్రాగినను గన్నేరును భుజించుటచే గలిగిన బాధ శమించును.

## 3 గురిజలు.

ఆవుపాలను ద్రాగుటచేతను—చిఱ్ఱికూరరసములో చక్కెరనుగలిపి త్రాగుటచేతను—ఉసిరికాయ, చింతపండు తేనె, ఖర్జూరపండ్లు, పుల్లప్రబ్బలి, ద్రాక్షపండ్లు, దాడిమపండ్లు జట్టీతపండ్లు వీనిని సమముగా నూరి సేవించినను గిరిజలవలన గలిగిన వికారము శమించును.

౪ చంద్రచెక్క.

అవుపాలయందు కండచక్కెర గలిపి త్రాగినచో చంద్రచెక్కనుగాని, చంద్రకాంతనుగాని భక్షించుటచే కలిగిన వికారము శమించును.

౫ జముడుపాలు.

జిల్లేడుపాలకొఱకు చెప్పిన చికిత్స జముడుపాలకొఱకు పయోగమగును.

౬ జిల్లేడుపాలు.

చల్లని నీటిలో కండచక్కెర గలిపి త్రాగినను, చింతాకును నీటితోనూరి శరీరమునకు మర్దింపించినను — మంచుగడ్డవంటి చల్లనినీరు త్రాగినను జిల్లేడుపాలను త్రాగుటచే గలిగిన బాధ నివర్తించును.

౭ జీడిగింజలు.

చిత్రమూలవేళ్ళ రసమునందు కండచక్కెరగలిపి త్రాగినచో జీడిగింజలచే జనించిన వికారము శాంతించును.

జీడిగింజల ధూమము సోకినచో శరీరమునకు వాపెక్కును. దానికొరకు: చిత్రమూల, ఆవాలు రెండేసితులములు గైకొని మెత్తగనూరి రెండుతులముల వెన్నలో గలిపి శరీరమునకు బట్టింపవలయును.

ఆవాలు, తుంగముస్తలు, దేవదారు, సమభాగము

మార్గముసరించి వెన్నలో గలిపి శరీరమునకు బట్టింపవలయును. ఆవుపాలలో కండచక్కెరను గలిపి శరీరమునకు బట్టింపవలయును.

నువ్వులను మెత్తగనూరి వెన్నలో గలిపి శరీరమునకు రాచవలయును.

## ౮ నల్లమందు.

ఆవుపాలలో ప్రాకుడువేరు రసముకలిపి ౪ తులములు త్రాగినను—వస, పిప్పళ్ళు, మంగకాయ, సైంధవలవణము సమభాగములుగాగొని వేడినీటిలో నూరి త్రాగినను నల్లమందును తినుటచే గలిగిన వికారము శాంతించును.

మైలతుత్తము, వెలిగారము సమముగా గలిపి అన్నసేతితో తగుమాత్రము సేవించినచో వమనమై బాధ నివారణమగును.

## ౯ నేపాళము

౧ కండచక్కెరను, ధనియములను సమభాగములుగా గలిపి నూరి పెరుగులో గలిపి త్రాగినచో నేపాళమువలన గలుగు వికారము శాంతించును.

ఎచ్చరిక—నేపాళముచే ముఖ్యముగా విరేచనములగును. వాంతులగుటయు సహజమే. పై యౌషధము శైత్యమును జేయును కావున కాలమును, ప్రకృతినిగని పెట్టి అతిమాత్రము

కాకుండ వాడవలయును.

౧౦ ముష్టిగింజలు.

నేతిలో కలకండనుచేర్చి కొంచెము తేనెగలిపి కొన్నిదినము లుపయోగించినచో విషముష్టివలన గలిగిన బాధ హరించును.

---

# ౨ జంగమవిషములు.

## ౧ పాములు.

(కడుపులోనకిచ్చు మందులు)

---

౧ నేలతాటిగడ్డల రసమునందు కొంచెము నెలిగారము గలిపి త్రాగవలయును.

౨ చేమబీరవేళ్ళు, నేలతాటిగడ్డలు కలిపి నూరి, రసముదీసి త్రాగవలయును.

3 ప్రత్తజీవికాయల లోపలిగుజ్జును చల్లని నీటిలో నూరి త్రాగవలయును.

౪ ఎద్దునాలుకచెట్టు రసము బుచ్చుకొనుము.

౫ తరిగొట్టుఆకు రసము త్రాగవలయును.

౬ ఆగసిచెట్టు రసము పుచ్చుకొనవలయును.

౭ వెక్కుడుతీగె రసమును ద్రాగవలయును.

౮ మైలతుత్తుకు, ముంగళాయ్య, వస కొంచెము కొంచెము గైకొని నీటిలోనూరి ఆవుపాలలో గలిపి త్రాగవలయును; వమనముగలిగి విషము హరించును.

౯ కానుగువిత్తులు, దిరిసినవువిత్తులు, చేదు ఆనపువిత్తులు, చేదు బీరవిత్తులు సమముగా గోమూత్రముతో నూరి గోమూత్రముతో గలిపి పుచ్చుకొనవలయును.

౧౦ చేదుబీర, వస, ఇంగువ, శొంఠి, పిప్పలి, మిరియములు, తెల్లజిల్లేడు వేరు, పాలకొడిసె వీనిని మేకమూత్రము తో నూరి మేకమూత్రములో గలిపి పుచ్చుకొనవలయును.

౧౧ నాగముష్టి (నాగముసిడి) ని నూరి త్రాగవలయును.

౧౨ మిరియములను చూర్ణించి నేతిలోగలిపి కొంచెము వెచ్చచేసి తినవలయును,

౧౩ అడవిమల్లెఆకు గాడిదగణపరఆకు, నేలవేము ఆకును కొంచెము నీరుపోసి నూరి రసముదీసి త్రాగవలయును. చప్పిడి పథ్యము చేయవలయును.

౧౪ నాగమల్లె, ఉడుగు, తిప్పతీగె, పుట్టపావరు, నీలి,

వస్త్రఘాళితము, తీగముష్టి, పీనివేరులను మిరియములను సమభాగములుగా నీరుబోసినూరి కూరుడు గింజలంత మాత్రలు చేసి ఉదయము సాయంతన ముడుకునీటితో దొక్కొక్కమాత్ర పుచ్చుకొని చప్పిడిపథ్య మాచరింప వలయును. ఈమందు పాడపాములకాటుకు చెప్పబడినది.

౧౫ నాగముష్టి, ఇండుప్ప, తిప్పతీగె, మారేడు, నీలి, నెరిజ, తెల్లజిల్లేడు, దిరిసెనము వీని వేరులను, మిరియములను సమానభాగములుగాగొని నీటితో నూరి మాత్రలుచేసి భుజించి పథ్యము చప్పిడిగా చేయవలయును. ఉల్లిపాముల విషము శమించును.

౧౬ కూరుడుచెట్టు వేరును నూరి కూరుడుగింజంత మాత్రచేసి తినిపించినచో వమనముద్వారా విషముపడిపోవును,

౧౭ ఊడుగువేరు పట్టను కలిగంజితో నూరి త్రాగింప వలయును.

౧౮ కోష్టు, గ్రంధితగరము, తేనె, నేయి వీనిని సమభాగములుగాగలిపి త్రాగింపవలయును. దీనిని పానము చేయుచుండినచో పాములు కుట్టవనియు, కుట్టినను విషమెక్కదనియు చెప్పెదరు,

౧౯ మిరియములు, అల్లము, పిప్పళ్ళు, సైంధవలవణము, నీటిలోనూరి తేనె, నేయి వెన్నకలిపి త్రాగించిన యెట్టిఘోర

సర్పవిషమైనను హరించును.

౨౦ పుష్యమి నక్షత్రముతోఁ గూడిన ఆదివారమునాడు తెచ్చిన తెల్లగలిజేరు వేరును అరగదీసి కాని, నూరి గాని, బియ్యము కడిగిన నీటితో యీయవలయును.

---

## పాముకాటునకు లేపనములు

౧ పుత్రజీవికాయల గుజ్జు చల్లని నీళ్ళతో నూరి లేపన మొనరింపవలయును.

౨ ఇంగువను, వసను మెత్తగ నీటితో నూరి చేతులయందు పాదములయందును లేపనము జేయవలయును.

3 పాముగఱచిన వెంటనే చేరెడు వెడలుపు వేపచెక్కను గాయముపైవైచి కట్టవలయును.

౪ పాముగఱవగనే కాటుపై అగ్నిశిఖ నొనరింపవలయును.

౫ మేకపంచితముతో పెన్నేరు సమూలమునూరి లేపన మొనరింపవలయును. ఇది చాసరిపాముకాటుకు చక్కగ పనిజేయును.

౬ బోడకాకరవేరును నూరిపూసినచో సర్పవిషము శమించును. బోడకాకరనే ఆకాకర, బొంతుకాకర యందురు.

౭ జముడు, జల్లేడు, పుట్టపోదరు, నాగముల్లె, తీగ

ముష్టి, పరిమ — గీనిపేళ్ళను, మునిగె చిగుళ్ళను సమభాగము లుగాగొని నూరి చిట్టాముదము గలిపి లేహ్యపక్వముగా నుడికించి— మిరియములు, కాచు, చెంగల్వకోష్టు ఒక్కొక్క భాగము గుగ్గిలము మూడుభాగములు చూర్ణముచేసి పైనుద్దలో వేసి మర్దించి గాయముపై వేసి కట్టినచో గాయముమానును

౮ మారేడాకైనను, జిల్లేడాకైనను నూరి గాయముపైవేసి మూడుదినములు కట్టుగట్టి పిమ్మట, దిరిసెనము, పుట్టపొదరు, జిల్లేడు ఆకుల రసములో మిరియాల చూర్ణముగలిపి లేపన మొనరించినచో పాముకాటువలన గలిగిన వాపు మానిపోవును.

---

పాము కాటునకు (అంజనములు)

౧ పుత్రజీవికాయలలోని గుజ్జును చలిసీటనూరి కనుల కంజనము పెట్టవలయును.

౨ కుంకుడుకాయ ౧ భాగము, మిరియములు ౧॥౦ భాగములు, మంగపిత్తులు ౮ భాగములు నిమ్మపండ్ల రసముతో నూరి కడ్డీలుచేసి యెండించి పాము గఱచినవారి కండ్లకు కడ్డి కలికొ గాని, నిమ్మపండ్ల రసముతో గాని అరగదీసి కలికము వేయవలయును. ( ఇది సన్నిపాతములయందును కలికమునకు వాడెదరు (

3 నిమ్మపండ్ల రసముతో నేపాళపు పలుకులను ౨౧ పారులుసూరి కడ్డిగట్టి యెండించి యుంచుకొని సమయము వచ్చినపుడు ఉమ్మెత్తో అరగదీసి కలికము వేయవలయును.

౪ తాటిబెల్లము ౧ భాగము, శుద్ధిచేసిన నేపాళములు ౧ భాగము, శుద్ధిచేసిన రసము ౪ భాగములు, కొబ్బరికాయ పెంకు కాల్చినబూడిద ౨ భాగములు, వీనిని కొబ్బరికాయ లోని నీటిచే ౩౬ గంటలు మర్దించి మాషప్రమాణ మాత్రలు జేసి పాముగఱచినవారి కనులకు కలికము వేయుటయేగాక నాలుకకును రాచవలయును సకలవిధ సర్పములకు పనిచేయును.

౫ శొంఠి, వెలిగారము, మిరియములు, పగడములచూరు, సజ్జాకారము వీని ప్రత్యేకప్రత్యేకము సమభాగములుగా చూర్ణించి అన్నియునుకలిపి చిన్నపిల్లవాండ్రమూత్రముతో మర్దించి యుంచుకొని కలికము వేయవలయును.

౬ కారుమునగ విత్తులను మెత్తగనూరి దిరిసినపువ్వుల రసముతో తడుపుచు నీడనెండించుచు నేడుసారులు చేసి కలికము వేయవలయును.

౭ నేపాళపు గింజలను లక్క-రసము చేతను, నిమ్మరసము చేతను ఏడేసిసారులు మర్దించి యుంచుకొని కలికము వేయవచ్చును.

పాముకాటునకు నశ్యము

౧ పుత్రజీవికాయలలోని గుజ్జును చూర్ణము చేసి నస్యమువలె ముక్కున నెక్కించవలయును.

---

## ౨ తేళ్లు.

(తేలుకాటునకు లేపనములు.)

౧ పాలఇంగువ, జిల్లేడుపాలు సమభాగము నూరి రాచవలయును,

౨ నల్లమందు, సోరుప్పు, వేసవిత్తులు, నల్లయుమ్మెత్తవిత్తులు, గచ్చపలుకులు, తెల్లయుప్పిపట్ట, శంఖపాషాణము సమభాగములుగా జిల్లేడుపాలతో నూరి మాత్రలుగట్టి యెండించి యుంచుకొని తేలుగరచినచోట (మాత్రనరగదీసి) లేపనమొనరింపవలయును.

3 మోదుగుమాడలను జిల్లేడుపాలతో గంధముదీసి పూసినచో తేలుమంట చల్లారును

౪ నేపాళముగింజను నీటితో నరగదీసి పూసినచో నుంశమించును,

౫ నవాచారమును, హారిదళమును నీళ్ళతో నూరి

ఘాసినచో మంట శమించును.

౬ కాచిన ఆవునేయియందు సైంధవలవణము గలిపి పూసినచో విషము విరుగును.

౭ జీలకఱ్ఱను మెత్తగ నీటితో నూరి దానిలో తేనె, నేయి, సైంధవలవణము గలిపి పూయవలయును.

౮ కుట్టినచోట కార్బాలిక్ ఆసిడ్ చుక్క చీపిఱిపుల్లతో పెట్టవలయును.

౯ ఇప్పపూవు, కందగడ్డ, తుంగముస్తె పిప్పిని సమభాగములుగా తెచ్చి కొబ్బరకాయపెంకులో నునిచి జిల్లేడుపాలు పోయుచు ౨౦ దినములు నానవిచ్చి పిమ్మట నూరి బిళ్ళలు చేసి యెండించి తేలుకుట్టినచోట నంటింపవలయును.

---

(తేలుకాటునకు నస్యము.)

౧ పిన్నేరుగడ్డ నెండించి మెత్తగ చూర్ణమొనరించి వస్త్రఘాళిత మొనరించి నస్యము చేయించవలయును.

---

(తేలుకాటునకు ధూపము.)

౧ నెమలియీకె, కోడియీకె, సైంధవలవణము, నేయి, నూనె పోసిని ధూపము వేయవలయును.

---

( తేలుకాటునకు కడుపులోనకిచ్చు మందు )

౧ చిత్రికూర రసము, వెంపలిరసము, కండచక్కెర వీనిని కలిపి త్రాగవలయును.

---

# 3 ఎలకలు.

౧ వెంపలిరసము, కండచక్కెర రెండేసితులములు చొప్పున గలిపి సూర్యోదయముకాక పూర్వము త్రాగగా ఎలకగఱచిన విషము శమించును.

౨ కాటుగలచోట వెన్నను రాచి పిల్లితో నాకింపవచ్చును.

3 తెల్లఎలుక శరీరమునకు త్రాకినచో గ్రంథులుపుట్టి ప్రాణాపాయము చేయును. కావున, అట్టిగ్రంథులను కత్తితోగోసి దానిపై గాడిదెమాలమును పూయవలయును.

౪ తుంగగడ్డలు, దూలగొండికాయలు, కటిసూపము, గురిగింజలు, జిల్లేడుకాయలు, తెల్లఆవాలు వీని చూర్ణము నింటిలో ధూపము వేసినచో ఎలుకలు, బల్లులు, ఈగలు, దోమలు పారిపోవును.

## ౪ తొండ.

౧ తొండ, ఊసరవల్లి కరచినచో వస, జిల్లేడువేరు సమముగా చూర్ణముచేసి చల్లని నీటిలో గలిపి త్రాగవలయును

## ౫ బల్లి.

౧ కానుగవిత్తులు, పిప్పళ్ళు, శొంఠి, సైంధవలవణము మిరియములు, మ్రానిపసుపు, మంచిపసుపు, దురదగొండివిత్తులు, నూరి నీటితోఁగలుపుకొని త్రాగవలయును. దీనినే లేపన మొనరింపవలయును.

## ౬ వెఱ్ఱికుక్క.

౧ కలబందరసము, నేయి కలిపి కొంచెము కాచి బాగుగా చల్లారనిచ్చి దానియందు సైంధవలవణము గలిపి ఉదయమును, సాయంకాలము మూడుదినములు పానముచేయించవలయును.

౨ నువ్వులను వేచి నూరినపొడి, పాతబెల్లము, జిల్లేడుపాలు ఈ మూటిని నీటిలోగలిపి త్రాగినచో గాయము మానును.

## ౭ కందిటీగలు.

వెలిగారము, వెన్న రెంటిని సమభాగముగా కలిపి శరీరమునకు పట్టించినచో కందిటీగలు, తుమ్మెదలు మొదలగువాని విషము హరించును.

---

## ౮ జోఱ్ఱీగ.

౧ చెవిలో జోఱీగ జొరబడినచో మంచినూనెలో గోమూత్రము కలిపి కొంచెము వెచ్చజేసి చెవిలో విడువవలయును.

౨ ఆవురేక పేడను గుడ్డలో పెట్టి పిండినరసమును చెవిలో విడువవలయును.

---

## ౯ పేనులు.

వాయువిడంగములు, శిలాజిత్తు, గంధకము వీనినిమూడింటిని ఆవనూనె, గోమూత్రములను చేర్చి పట్టించినచో పేనులు ఈరులు, చీడపేనులు నశించును.

---

# 3 కృత్రిమవిషములు.

—)**(—

## (పెట్టుమందులు)

---

పెట్టుమందులను గురించి శార్ఙ్గధరుడు సంహితయందు చెప్పినవిధ మీక్రింద వ్రాయుచున్నారము, ఆంగ్లేయ వైద్యశాస్త్రవేత్త లీపెట్టుమందు లున్నవని నమ్మరు; అయినను ఆయుర్వేదశాస్త్ర చికిత్సలు వ్రాయుచుండుటచే వానిని వ్రాయుచున్నాము.

పెట్టుమందుల భుజించినవాని శరీరము క్రమముగా కృశించును. ముఖము వెలిబారును, పొట్టమాత్ర ముబికి దానిపై పచ్చనరములు కానవచ్చుచుండును, వాతము ప్రకోపించును. దగ్గు, గుండెనొప్పి, దుర్బలము, అగ్నిమాంద్యము గలుగును. వికారస్వప్నములు వచ్చుచుండును.

ఆహారముతో బాటు పెట్టుమందులు, కడుపులో జీర్ణించినమొదల వెండ్రుకలు, గోరులు రాలును. జ్వరము, దేహ

తాపము, అలసట, చెమట, నిద్రమైకము, పలువరింతలు, శరీరమునందు వాపెక్కుట గలుగును.

విషాన్నము నోటికి తగిలినచో పెదవులు తిమురెక్కును. నాలుక చిమచిమలాడును. దంతములు జివ్వుమనును, నక్కళ్ళు పట్టుబట్టుట, చొంగగారుట, మూర్ఛ యివికలుగును.

విషాన్న మామాశయమును జేరినచో కడుపుబ్బు, మూర్ఛ, చెమట, గుర్రాట, దాహము, వాంతి, రొమ్ములందు కనులయందు నొప్పి, భ్రమగలుగును.

విషాన్నము పక్వాశయమును జేరినచో బొబ్బలుబట్టుట వికారవర్ణములతో గూడిన వాంతి, శరీరము పండుబారుట, అతిసారము, అతిమూత్రము కునుకుపాటు దుర్బలము గలుగును,

అన్నము విషమిశ్రిత మైనచో చిక్కబారి యుండును. శీఘ్రకాలమున పక్వము గాజాలదు. పక్వమైన మెనుక నాయన్నము పాచియన్నమువలె నుండును. అన్నమునుండి నెగలు ఆవిరి నెమలికుత్తుకవంటి వర్ణముకలిగి యుండును. వాసనలేక వివర్ణముగా నుండును. కూరలలో విషమిశ్రితమైనచో నవి కషాయవర్ణములు, అరుచిని గలిగి నరుగొక్కినట్లు, ఎడినట్లు బుగ్గలు తేలినట్లు కానుపించును

ఇట్టి విషమిశ్రిత పదార్థములను నిప్పులలో వైచినచో మంటమండక నెమలికుత్తుకవంటి వర్ణపు పొగ వెడలును. ఆపొగ

దుర్గంధయుక్తముగా నుండును. ఆ యన్నమును మనుష్యుడు చూచినచో నోట నీరూరును. ఒక్కొకసారి మూర్ఛయుగలుగును. ఈగవ్రాలెనేని వెంటనే చచ్చును. కాకు లాయన్నమును చూచి వికారస్వరముతో మర్బలముగ గూయును. పావురాయి, చిలుక కాకి/ కోకిల యివి ప్రాణముల విడచును. కోతి భయముచే మలమును విడచును.

## చికిత్సలు.

౧ పచ్చిపసుపును పొడిచేసి పాతనేతితోనైనను, గోమూత్రముతోనైనను, నరమూత్రముతోనైన నీయగా స్థావర జంగమ విషములన్నియు శమించును.

౨ కటిషూపము, గుగ్గులము, మహిసాక్షి, పెన్నేరుగడ్డ, చిర్రికూర చెట్టు వేరులను ఆవుమూత్రముతో నూరి శరీరమునకు పట్టింపవలయును.

౩ ఏలకులు, మిరియములు, వట్టివేరు, పిప్పళ్ళు లొద్దుగు, పసిమిజాజు నీటితో నూరి శరీరమునకు పట్టింపవలయును

౪ చిర్రికూర వేళ్ళను బియ్యముగ కడిగిన నీటితో నూరి త్రాగింపవలయును.

౫ గోరోచనము, కరక కాయలు, కలువగడ్డలు, కోష్టు,

తులసి, పాలకొడిసె, పుల్లప్రబ్బలిచేవు, సుగంధిపాల, మంజిష్ఠ, వరికెగడ్డ, ముత్తువపులగము, చల్లపిల్లిగడ్డ, విషము, తామరకింజల్కములు, జిల్లేడాకు, నూరి నేయియు, క్షీరములు నాలుగు భాగములు పోసి లేహ్యపక్వముగా నుడికించి, చల్లారినపిమ్మట నేతికి సమభాగముగా తేనెను కలిపి దీనిని కడుపులోకీయవలయును. నస్యమువలె ముక్కున కెక్కింపవలయును, అంజనముగా వాడవలయును, అభ్యంజన సమయమందు తలకు శరీరమునకు బట్టింపవలయును, దీనిచే సమస్తవిషములు పెట్టుమందులు గలిగించు బాధ నివారణమగును.

౬ పుష్యమి నక్షత్రమునాడు మొదలుచేసి యొక సంవత్సరమువరకు తెల్లగలిజేరువేరు పులిగడుగుతో నూరి ద్రాగుచుండినచో విషబాధలు కలుగవు.

౬ పావురపుపిట్ట చేదు (పిత్తాశయము), పుష్కరమూలము కర్పూరములు సమభాగములుగా గొని వండి చల్లని నీటితో సేవించినచో కృత్రిమవిషములు హరించును.

౭ నేలవేము, అడ్డసరము, చేమపాట్ల ఒక్కొక్కతులము గొని ౨౮ తులముల నీరుపోసి కాచి, నాల్గవభాగమగునంతదించి దిగిన కషాయమునకు సమభాగము ఆవునేయి, ఆవునేతికి సమముగా కరకకాయల రసము పోసి చిక్కగ నగునంతసే పుటికించి పుచ్చుకొనగా విషబాధలు శమించును.

౮ పర్పాటకి మూలమును దంచి కషాయముగాచి త్రాగిన సకలవిషములు హరించును.

౯ కటిదూషము, మట్టి, పసుపు, చిట్టిపేరు, చెంగల్వ కోష్టు, మర్దించి కర్షప్రమాణ మూవునేతితో సేవించవలయును

౧౦ జీడి, చిట్టి, దిరిశనము సమముగా మర్దించి వెన్నలో గలిపి దేహమునకు మర్దించవలయును.

౧౧ పచ్చిపసుపు ఆవుపాలలో వేసి కషాయము చేసిగాసి—చెన్నచెర్లగడ్డను నీళ్లతో నూరి నస్యము చేసినను—తుంగగడ్డలను, వెలిగారమును నూరి సేవించినను—జల్లేడు వేరు నూరి త్రాగినను—పాపర వేళ్ళ రసము త్రాగినను—ఊర్వ్యగవృక్షమును సమూలము రసముదీసి త్రాగినను—స్థావరజంగమాది విషములు హరించును.

---

# విరుగుడులు

| | |
|---|---|
| ఆలుకులు | సైంధవలవణము |
| ఆవపిబీర | తుంగముస్తలు |
| అనుములు | చెంగనము |
| అన్నము | ఆవాలు(ఆవాలు వేడినీరు) |

| | |
|---|---|
| ఆకాలు | ఉసిరికపప్పు |
| ఇంగువనూనె | మొగిలిరసము |
| ఉమ్మెత్తవిత్తులు | నిమ్మరసము, జీలకఱ్ఱ |
| ఉమ్మెత్తపసరు | బియ్యపుకడుగు; తామర చూర్ణము, పుల్లనావిలి. |
| ఊడుగు | కరకకాయ |
| కందగడ్డ | తమలపాకు |
| కర్పూరము | గుంటగలగర |
| కొబ్బరి | బియ్యము |
| గన్నేరు | కరకకాయ |
| చల్ల | చిల్లగింజ |
| చింతపండు | పసుపు |
| చేతరాసి | విరికినార |
| జమ్మిడుపాలు | తంగేడు ఆకు |
| జిల్లేడుపాలు | చెంచెలి, నీలిఆకు |
| జీడిగింజ | మోదుగుపూవు |
| జీడి (తాకిన) | దూలగోవిల |
| తాంబూలపుతిక్క | చింతపండు |
| తెగడ | తుమ్మచెక్క |
| తెలకపిండి | నూనెతేట |

| | |
|---|---|
| తేనె | నీరు |
| నల్లమందు | శొంఠి, అల్లము |
| నాభి | చిత్రమూల వేరు |
| నిమ్మపండు | ఖర్జూరము |
| నువ్వులు | మొగిలిరసము |
| నేయి | నీరు, పులిచల్ల |
| నేరేడుపండు | పాలు |
| పనసపండు | శొంఠి |
| పాషాణము | ప్రత్తిగింజలరసము |
| పిప్పళ్ళు | కూరాటికడుగు |
| పెరుగు | వేడినీరు |
| పెసలు | చల్లగుమ్మడి |
| పొత్తిగడ్డ | శొంఠి |
| బలురక్కసి | ఉలిమిడి ఆకు |
| బెల్లము | చల్లగుమ్మడి |
| మామిడిజీడి | నారికేళము |
| మిరియములు | కూరాటికడుగు |
| ముసిడి (విషముష్టి) | నేరేడు వెంగిలి చెక్క |
| వసనాభి | చిత్రమూల వేరు |
| శొంఠి | కూరాటికడుగు |

సున్నము

తిప్పతీగ, పసుపు

# ౮ శంకావిషములు.

పాములు మొదలగునవి కఱవకున్నను, విషములు మున్నగునవి భక్షింపకున్నను కఱచినట్లుగాని, భక్షించినట్లుగాని అనుమానము దృఢముగా గలిగెనేని ఆయా విషము లెక్కినప్పుడేయే చేష్టలు పైన వ్రాసియుంటిమో అవియే కలుగును. వీనినే శంకావిషము లందురు. కావున ఈ శంకావిష చేష్టలే విషచేష్టలకు సమాన రూపములుగా నుండునో ఆ నిజవిషముల కొనరింపవలసిన చికిత్సల నొనరింపవలయును. కాని సాధారణముగా శంకావిషముల దిప్పుట సులభసాధ్యము కాదు.

# అనుబంధము ౧

## వస్తికర్మ (ఇంజక్షన్)

ఔషధములు ప్రాయికముగా జీర్ణకోశముగుండ నడచి అక్కడ జీర్ణించి క్రమముగా అన్నసారముతో కలిసి రక్తములోనికి పోయి గుణమిచ్చుట అందరికు తెలిసియున్న విషయమే పదార్థము జీర్ణించుటకు కొంతకాల మవసరము. అట్లుగాక ఔషధము తొందరలో గుణము కలుగజేయు వలయునని చో దానిని రక్తమార్గమున లోనికి పంపుట యెక్కువ లాభకారియని సుప్రసిద్ధులగు వైద్యులు కనుగొన గలిగిరి. ఇంతకు పూర్వమే ఆయుర్వేదశాస్త్ర నిర్మాతలగు మన ఋషులు రక్తములోనికి మందు నెక్కించు విధానమును వస్తికర్మయని పాడుటకతంబున ఇప్పుట ఇంజెక్షన్ అను పదమునకు వస్తి అను పదము ప్రయోగింపబడినది. రోగి పదార్థము లోనికి తీసుకొనలేని స్థితియం దున్నప్పుడు, వ్యాధి ఉద్రేకముగా నుండి ఔషధము జీర్ణించి రక్తనాళములలోనికి వచ్చి పనిచేయునంతటి విరామము లేనప్పుడు ఈ వస్తికర్మ చాల ఉపకరించును. ఇది నాలుగువిధములుగా నుండును:—

౧ చర్మవస్తి—ఈ ఇంజెక్షన్ (వస్తి) చర్మముక్రింది రక్తమందు చేయబడును. (హైపొడెర్మిక్ ఇంజెక్షన్)

2 మాంసవస్తి— ఈ ఇంజక్షన్ మాంసఖండరముల క్రింది రక్తమందు చేయబడును. (ఇంట్రామస్క్యులర్ ఇంజక్షన్)

3 సిరావస్తి— ఈ ఇంజక్షన్ రక్తనాడులలో చేయబడును. నాడులు ధమనులనియు, సిరలనియు రెండువిధములుగా నుండును. ధమనులయందలి రక్తము ఎఱ్ఱగ మెఱయుచుండును. సిరలయందలి రక్తము నలుపుబారిన ఎఱుపుగలదిగా నుండును హృదయకోశమునుండి ధమనులు పరిశుద్ధ రక్తమును తెచ్చి దేహముయొక్క సమస్తభాగములందు తిరిగి తనయందుగల జీవపదార్థములను అంగకము కిచ్చి తాను చెడి నల్లబడి సిరలను పచ్చనరములగుండ ప్రవహించి హృదయమునకు చేరుకొనును. హృదయమునుండి యీ చెడిన నెత్తురు పుప్పుసముల (దొబ్బ, లేకదొమ్మ)యందు పరిశుద్ధమయి యెఱ్ఱని రక్తముగా మారి హృదయము మార్గముగా ధమనులలోనికి వచ్చి శరీరముయొక్క వివిధభాగములకుబోవును. కావున సిరావస్తి సిరలయందు చేసిన నది వెంటనే హృదయములోనికి వెళ్ళి అచ్చట పరిశుద్ధ రక్తములో కలిసి దేహముపయి పనిచేయుటకు మొదలిడును. (ఇంట్రావీనియస్ ఇంజక్షన్)

4 సుషుమ్నావస్తి— వెన్నెముక (కశేరుక) లో నుండు సుషుమ్నానాడి (వెను పాము—స్పైనల్ కార్డు) యందు చేయబడు వస్తి. ఈవస్తితక్షణము మెదడుపయి పనిచేయు

(ఇంట్రాస్పైనల్ ఇంజెక్షన్)

తొలిజాగ్రత

పయిన చెప్పబడిన నాలుగువిధములగు ఇంజక్షన్ (వస్తికర్మ) లలో దేనినొనరించినను క్రిమిహరవిధానము ముఖ్యముగా గమనింపదగినది. అనగా మన కనుల కగుపడకుండ సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) తో చూడదగినంత చిన్న జంతువులు మనము తినునట్టియు, వాడుకొనునట్టియు వ్రేపదార్థములయం దుండును. అతిపరిశుద్ధముగా నీవస్తువు కలదని యెంచిన ఒక పదార్థమును సూక్ష్మదర్శినివలన చూచితిమేని దానియందు పెక్కుకోట్ల సూక్ష్మజీవులు మనకు కనబడును. నరులకు కలుగు వ్యాధులలో నూటికి తొంబదివంతున నిట్టి సూక్ష్మజీవులవలననే కలుగుచున్నది దోమకాటుమూలమున రక్తములో ప్రవేశించిన మలేరియా సూక్ష్మజీవి తరముమూలిన చలిజ్వరము తెచ్చిపెట్టును. సన్నదోమ కాటువలననే యింత వైపరీత్యము కలిగినపుడు పెద్దసూదివలన సూక్ష్మజీవులు రక్తములో ప్రవేశించిన నెంత నష్టమో పాఠకులు యోచింపవచ్చును.

ఇంజక్షన్ చేయుటకుముందు వస్తి (పిచకారి)ని దానికి సంబంధించిన బోలుసూదిని 5 పాళ్ళు కార్బాలికుఆసిడు 95 పాళ్ళునీరుకలిపి తపనపాత్ర (స్టెరిలైజర్ అనగా పిచకారి మొదలగునవి కాచుట కనుపగు పాత్ర) యందానీటినుంచి దాని యందు

పిచకారిని సూదిని మునుగునట్లుంచి కళపెళ కాగునట్లు స్పిరిటుదీపముపయి అయిదునిమిషములు కాచవలయును, అటుపిమ్మట సూదిరంధ్రమునందుగాని, పిచకారియందుగాని ఏవేని సూక్ష్మజువులు లేకుండుటకుగాను పైనజెప్పిన మందునీటితో పిచకారిని నింపి సూదిమార్గముగా నాసిరు వెడలిపోవునటుల చేయువలయును. ఇటుల నొనరించునపుడు నీటివేగముతో పిచకారికిగల సూది యూడిపోవచ్చును, కావున సూది నొకచేత బట్టుకొని నీటిని వెడలగొట్టవలయును, ఆటుల రెండుమూడు తేపల నొనరించి ఆట్టి మందునీటితో వస్తిని నింపి అరగంట యుంచి వెడలింపవలయును. వస్తి నొనరింపవలసిన భాగము చర్మమును మొదలు సబ్బుతో బాగుగా కడుగవలయును. అటుపయిన చర్మముపయినగల జిడ్డుపోవుటకుగాను ఈథర్ లేక బెంజైన్ రుద్దవలయును. అటుపయిన అచట క్రిమిహారమగుటకుగాను టించర్ అయొడిన్ రాచవలయును. టించర్ అయొడిన్ కుబదులు పిక్రిక్ ఆసిడ్ నీటితో కలిపిసైతము కొందరు రాచెదరు.

ఎచ్చరిక— ఇంజక్షన్ చేయునపుడు గాలిబుడగలు పిచకారియందు లేకుండ చూడవలయును. గాలిబుడగలు మందునందున్నయెడల నెంతయు నపాయము కలుగును. కావున కొన్ని చుక్కలమందు సూదికిగల రంధ్రమార్గమున వెడలిపోవునటుల సిరంజిరాడ్ (పిచకారిలోని ఖడ్డి) ను పైకెక్కించి పైపనుల

చేయవలయును.

# చర్మవస్తి.

(హైపోడెర్మిక్ ఇంజక్షన్)

చర్మవస్తికిగాను తరుచుగా దండచేతిచర్మము ఉపయోగింపబడుచున్నది. కాని అంసఫలకము (భుజబొక్క) క్రిందిచర్మమునందును, పొత్తికడుపు ప్రక్కచర్మమునందును, కాళ్ళవేళ్ళయందు పిరుదుల చర్మములయందు ఇచ్చుట గలదు.




చర్మము బొటనవేలు తర్జనివ్రేలుతో పటమునందు చూపించిన ప్రకారము పైకి లాగిపట్టవలయును. అనంతరము సూది మొన కలుగువలెనుండు భాగము మీదికినుంచి గుచ్చవలయును. పొడుచునప్పుడు కదలకుండ నెమ్మదిగా చర్మముక్రింది మాంసములోనికి చక్కగ మడత నడిమినుండి పోవునట్లు గ్రుచ్చవలయును. సూది పడుకొనబెట్టి అరఅంగుళము లోతునకు పోనీయవలయును. ఇంజక్షన్ చేయునపుడు తొందర పడకూడదు. సాధ్యమయినంత నెమ్మదిగా నొప్పిపెట్టకుండ చేయవలయును. తరువాత సూదిని నెమ్మదిగా వెనుకకు

లాగుచు పిచకారియందున్న మందును వస్తి చేయవలయును. అనంతరము వస్తి చేసిన ప్రదేశము వ్రేలితో నణచి మందు మీదికి ఎక్కునట్లు నెమ్మదిగా వ్రేలికొనలతో రాచవలయును.

## మాంసవస్తి.

### (ఇంట్రామస్కులర్ ఇంజక్షన్.)

మాంసవస్తి పిరుదులకు పయిభాగమున కండరమునందు నరములు రక్తపేశికలు లేనిస్థలమును చూచి చేయవలయును




పటమునందు చూపబడిన ప్రకారము పిరుదునకు పైభాగము కటికక్రింది భాగమునగల మాంసకండరము నందు చేయవలయును. అచట సూదిని నిలువుగా దింపవలయును. ఎక్కువలోతు దించినయెడల బొమికకు తగులును. కావున మాంసమును కనిపెట్టి ఒక పాతికఅంగుళము మాంసములోనకు పోవునట్లు గుచ్చవలయును. ఈ విషయమందు మీదిమీదవస్తి చేయగూడదు. చర్మమునందు కాని

క్రొవ్వుపొరయందుగాని అటులనే మీదమీద మాంసకండరములలో చేరవలసిన మందు చేరుటచే వాచుట, తోలు గట్టిపారుట, పోటు, గడ్డకట్టుట మొదలయిన దుర్గుణములు బయలుదేరును. ఒకసారికంటె యెక్కువగా మాంసవస్తి చేయవలసి వచ్చినయెడల మొదటిసారి చేసిన ప్రదేశమునకు రెండుఅంగుళముల ప్రదేశము వదలిపెట్టి వస్తి చేయవలయును. చర్మవస్తివలెనే దీనికిని సూదిని మెల్లగా లాగుచు మందును ఇంజక్షన్ చేయవలయును,

## సిరావస్తి.

(ఇంట్రావీనస్ ఇంజక్షన్)

మొదలు దండచేతిమీద వెండ్రుకలు లేకుండ క్షురకర్మనొనరించి మోచేతి మడతనుండి పైకి క్రిమిసంహారకరములగు



మందులు మెతిలేటెడ్ స్పిరిటు గాని, టించర్ అయొడిన్ గాని, రాచ వలయును. అటుపయిన పిడికిలిపట్టి చేతిని తొందరతొందరగా అయిదారు సార్లు మడచి తీయుటకు చెప్పవలయును ఈలాగు చేసిన యెడల


రక్తమునకు ఉద్రేకముగలిగి నరములనుండి రక్తము పొంగి ప్రవహించును. కావున దండచేతిమీది సిరలు ధారాళముగా నల్లగా కనబడును. సుమారుగా గుండ్రముగా నున్న రబ్బరు గొట్టమును దండచేతి పైభాగమున పటములో కనబరచినటుల కట్టవలయును. అప్పుడు సిర మీదికి ఉబికి కనబడును. సామాన్యముగా నందరు దండసిర (దండచేతిమీద కనబడు పొడుగైన పచ్చనరము = బాసలిక్ వెయిన్) యందే చేయుదురు. ఈనరము మోచేతి మడతదగ్గరనుండి 3 అంగుళములదూరములో రెండుగా చీలిపోవును. కొందరకు మడతలోనే చీలియుండును. కావున ఆచీలిపోయి కనబడుచున్న సిరలోనికి సూదిని పదుండబెట్టి గుచ్చవలయును సూదిని గుచ్చునపుడు సిరపారలకుండ ఎడమ చేతి పెద్ద వ్రేలుతో సూదిని గుచ్చస్థలమున కొంత ఇంచి దూరముపైన నణచిపట్టి సూదిని గుచ్చవలయును. సూది సిరయందు ప్రవేశించినది తెలియుట యేలాగన పిచకారిలోనికి ఒకటిరెండు చుక్కలు రక్తము వచ్చును. అప్పుడు చేతికి కట్టబడియున్న రబ్బరును విప్పి ఇంజక్షన్ చేయవలయును. ఒకవేళ సిరావస్తి చేసినయెడల వస్తిచేయబడిన ప్రదేశము వాచినయెడల అది సిరయందు చేయబడక చర్మముక్రింది పొరలో యింజక్షన్ చేయబడినదని తెలిసికొనవలయును. అప్పుడు ఆప్రదేశమునుండి సూదిని బైటకి అదేసిరకు కొంచెము పైకియో క్రిందికియో

లేక రెండవ సిరలో మందు ప్రయోగించవలయును.

## సుషుమ్నావస్తి.

(ఇంట్రిస్పైనల్ ఇంజక్షన్)

ఎవరికి ఈయింజక్షన్ చేయదలచుకొందుమో ఆతనిని మంచిగా వెలుతురుగల ప్రదేశమున సమానమైన ప్రదేశమున పడకపయి ప్రక్కవాటుగా పరుండబెట్టి మోకాళ్ళుముడియున



టులజేసి తొడలు పొత్తికడుపునకు అంటుకొనునటుల ముడుచుకొని పరుండునటుల జేయువలయును. తలయును చేతులును ముందరికే వంచుకొనవలయును. అప్పుడు వీపు గుండ్రముగాను ముడుచుకొని గూనిదేలినట్లగపడును. అప్పుడు నడుముపూస నాల్గవ అయిదవ పూసలనడుమ కుడివైపుచర్మముగుండా సూదినిగ్రుచ్చవలయును. ఈసూది సామాన్యముగా పయిన చెప్పబడిన ఇంజక్షనులు జేయు సూదులవలె సన్నగానుండక కొంచెముదొడ్డుగా

నుంచ వలయును. క్రిమిహారవిధానమం దీవస్తికర్మకు యొక్క
వ శ్రద్ధగొనవలయును ఏలయన ఈమందు కేవలము మెదడున
కు పోవును గావున ఇంతగా చెప్పవలసివచ్చినది. సూదియందు
గల రంధ్రములోనుంచు సన్ననితీగె (స్ప్రైలెటు) ను తీయకనే సూ
దిని గ్రుచ్చవలయును. మొదలు కొంచెము నిలువుగాగ్రుచ్చి వె
న్నుపూసల నడిమినుండి ప్రవహించు సుషుమ్నామార్గములోనికి
పోవునటుల సూదిని పాయుమార్గముప్రక్కకు కొంచెము వంచ
వలయును. అపుడు లోనగల సన్ననితీగెను వెలుపలికి తీసినయెడ
ల తెల్లని గుజ్జువంటి పదార్థము సూదినుండి వెలుపలికి వచ్చిన
యెడల ఆసూది సుషుమ్నామార్గమున నున్నదని తెలిసికొన
వలయును. అట్లుగాక రక్తమువచ్చినయెడల అది సరియైనమార్గ
మున లేక యేదో సిరకు తగిలియున్నదని భావింపవలయును.
సూదిగ్రుచ్చునప్పుడు తిన్నగా లోనికిపోవుచున్న సరియే. లేక ప
దేని ఎముకకు తగిలియున్నయెడల అటులనే బలమును వినియో
గించి గ్రుచ్చక సరియైనత్రోవనుండి ప్రవేశించులాగున జేయువ
లయును. నిమ్మళముగా ఒకసారిగాకున్న మరియొకసారియైనను
ప్రయత్నించి నెమ్మదిగా పనిజేయవలయునే కాని తీవరింపగూడ
దు, సరియైనమార్గమున ప్రవేశించినదే మందును వస్తియొనరిం
చి రోగియొక్క తల క్రిందికియుండులాగునను నడుము మీదికి
యుండులాగునను ఏర్పాటొనరించి 2 గంటలకాలముపరుండబెట్ట

వలయును. శాలురకీయింజక్షన్ చేయవలసియున్నప్పుడు ఈథర్, క్లోరోఫారం మొదలగు స్మృతితప్పించువస్తువుల నుపయోగించి ఇంజక్షన్ చేయుట మంచిది. లేదేని వారలకు కదలిన ఫ్రాసలనకుమ సూదివిరిగి చాల బాధ యగును. ఈనస్త్రీర్మకు ఎంతయోపికయున్న నంతమంచిది.

# అనుబంధము. ౨

## శ్వాసనిరోధము.

ఎప్పుడు ఉచ్ఛ్వాసనిశ్వాసములు బొత్తిగా ఆగిపోవునో ఆట్టిస్థితిని శ్వాసనిరోధమని యందురు.

## చికిత్సకు సామాన్య ముఖ్యవిషయములు.

శ్వాసనిరోధమందీక్రిందివిధములు గమనింపదగినవి.

శ్వాసనిరోధకము కలుగుటకు మనోవైకల్యము, విస్మృతి యీరెండు కలసిననేకాని వీలుపడదు. ఉదాహరణముగా కార్బానిక్ ఆసిడుగ్యాస్ (ఉచ్ఛ్వాసవాయువు) యొక్కువ గ్రహింపబడుటవలనగాని, ఆమ్లజని (నిశ్వాసవాయువు) ఎక్కువ వెడలిపోవుటవలనగాని యిది యేర్పడును.

విస్మృతి స్వతంత్రాంగకములకు పక్షవాతము కలిగినప్పుడు తప్పక కలుగును. అనగా శ్వాసనాళములు స్వతంత్రాంగకములే కావున దానికి పక్షవాతము వచ్చినయెడల విస్మృతి కలుగును.

అన్ని అంగములు చలనముడిగినపిమ్మటగూడహృదయము

కొంత వరకు పని చేయు చుండును. గావున అంగచలన మూ
గిపోయినపిమ్మటగూడ చికిత్సవలన హృదయచలనము గలిగించు
ట కవకాశము గలదు.

శ్వాసకోశసంబంధమైన రక్తపరిసారమడ్డుపడి రక్తము యొక్క తోపుడు ఎక్కువయి ఈయెక్కువ హృదయకోశము యొక్క మాంసకండరములలో బలవంతముగా జొచ్చుకొని పోవును. అది ప్రాణవాయువు (ఆక్సిజన్) తక్కువగాకలిగియుండుట వలన తన సంపూర్ణప్రసారము కలిగింపనేరదు. కాబట్టి నాడీచలనము నెమ్మదియై హృదయముయొక్క కుడిభాగము మీదికి ఉబ్బును. అకస్మాత్తు మరణమున కీహృదయముయొక్క పైకుబ్బుటయే కారణమగుచున్నది. ఇవి ముఖ్యసూచనలు. కావున చికిత్సకొఱకు ఈక్రిందివిధాన మవలంబింపనైనది. ౧ సాధ్యమైనంత త్వరలో శ్వాసనిరోధకముయొక్క కారణమైన దానిని తొలగించుట, ౨ హృదయముయొక్క పైకుబ్బబడినదానిని నుండి పుపుసములయందలి సిరానాళికలయందు రక్తము సులువుగా నచ్చి ప్రసరించునట్లు చేయుట, ౩ రక్తమునందు తిరిగి ప్రాణవాయువు కలియునట్లు చేయుట. పుపుసము (రొప్ప) లనుండి రక్తము ప్రసరించుట మరియు దానిని సరిపరచుట, కృత్రిమశ్వాసమూలకమున కలుగును.

# కృత్రిమ శ్వాసకల్పనము.

కృత్రిమశ్వాసకల్పనమందు అనేకవిధములుగలవు. అందు ముఖ్యోపయోగములైనవి: 1 ప్రొఫెసరు స్కాఫరుయొక్క విధానము, 2 డాక్టర్ సిల్వెస్టర్ విధానము, 3 డాక్టర్ బెంజమిన్ హవార్డు యొక్క ప్రత్యేకవిధానము, 4 డాక్టర్ మార్షలుహాలుగారియొక్క సిద్ధవిధానము, 5 లేబోర్డువిధానము లనుష్ఠేయములైయున్నవి. ఈగ్రంథమున మొదటి మూడువిధానములే యావసరములుగాన నంతవరకే వివరించనైనది.

ఈపయిన జెప్పబడిన కృత్రిమశ్వాసకల్పనమునందు దేనియైనను ఈక్రింద చెప్పబోవు విధులను మనస్సునందు చక్కగా నుంచుకొనవలయును. అవియేవన:— 1 కృత్రిమశ్వాస కల్పనము శ్వాసననుసరించియుండవలయును. అనగా శ్వాస కల్పింపబడవలసిన మనుష్యుని వయస్సునుబట్టి ఇది నిర్ణయింపవలసియుండును. సామాన్యముగా వయసువచ్చినవారలు నిమిషమునకు పదియేనుసారులు ఉచ్ఛ్వాసనిశ్వాసములు జేయుదురు. బాలురు నిమిషమునకు ఇరువదిసారులు చ్ఛ్వాస నిశ్వాసముల జేయుదురు. 2 కృత్రిమశ్వాస కల్పనము సేయునపుడు మెల్లగాను బలముగాను చేయవలయును. బలముగాననుటలో బాధితునకు

ఆయాసము గలుగునట్టుల గాకుండజూడవలయును. ౩ శ్వాస కల్పింపబడి నడుచుచున్నప్పుడు బాధితుని చెంత గూర్చుండి చాల కాలము దాక కాచుచుండవలయును. ఒక్కొకసమయములో ఏర్పడిన శ్వాసగూడ నిలిచిపోవుటగలదు, అట్టిసమయములో మరల కృత్రిమ శ్వాస కల్పింపవలసియుండును.

---

## ప్రొఫెసర్ స్కాఫర్ యొక్క విధానము.


ఈ విధానమందు ఫలితములు గమనింప బడినవి. ౧ సామాన్యముగా ఫలితము కనబడుట, ౨ ప్రకృతిసంబంధమైన సహాయము కృత్రిమ శ్వాస కల్పనము నందు యుద్భవమైన మాంసకండరములయొక్క ప్రయత్నము లేకుండనే లభించుట ౩ కంఠములో నాలుక వెనుక గాలివచ్చు మార్గమునందు (రక్తము ముద్దకట్టి) నల్లబడు నవకాశము లేకుండుట, ౪ కంఠనాళమునందు నీరుగాని, కఫముగాని తట్టుకొని ఊపిరాడకున్నయెడల దానిని తొలగించుట, (ఇది సాధారణముగ బావులలో బడి నీళ్ళలో మునిగినవారలకు సంభవించును.) ౫ శ్వాసవాయువునందు గొప్ప మార్పుకలుగుట, ౬ హృదయముయొక్క పైనుండు కోశమునకు బలమైన త్రోపిడి కలిగి దానికదివరకు కలిగినజబ్బును

తొలగించి హృదయమునకు ఉద్రేకము కలిగించుట, 2 కాలేయమునకు పైత్తికమునకు సంబంధించిన అంగకములకు, స్వద్మవులకు, (బహిరంగబొక్కలకు) యెక్కువ ఒత్తిడి కలుగకుండ యుండుట.



విధానము:— బాధితుని శరీరమునకుగల బట్టలన్నియు వదులుగా సవరింపవలయును. బాధితుని బోరగిల పరుండబెట్టి ముఖము ప్రక్కకు త్రిప్పవలయును. ఒక చేతిని క్రిందికి మలచి పటములో చూపించినరీతిగ తలక్రిందికి యెత్తుగా పెట్టుము. అతని ముఖము (ప్రక్కకుద్రిప్పి బోరగిల పెట్టబడినది) భూమినుండి కొంచెము పైకియుండి గాలి, నీరు ముక్కులనుండి నోటినుండి ధారాళముగా వెడలునట్లు ఉంచుము. పిదప అతని పైనగాని, ప్రక్కన గాని అతని దేహమునకు తగులకుండ అతసితల వెలుగు ముఖము

పెట్టి మోకాళ్లను నేలపూని కూర్చుండుము. నీచేతులను చాచి ఆతనివీపుయొక్క క్రిందిభాగము అనగా క్రిందిప్రక్కవ్రుల చెంత రెండుచేతులను నెత్తియొక్కప్రక్కన నుంచుము. అంతట మెల్లగా నీయొక్క శరీరభారమును బాధితునియొడలిపై బడున



ట్లు చేసి ఆ చేతుల ఆతని రొమ్ముసూటిగా వచ్చువఱకు ముందునకు జరుపుము. నీశరీరభారము పడుటయానగా బాధితుని బొక్కలకు బాధ కలుగకూడదు. ఇట్లు జేయుటయునగా గాలి అతని పుపుసములలోనికి నెట్టబడును. అనంతరము నీశరీరముయొక్క బరువును తీసివైచి నీచేతులను అటునుండి తీసివేయుము. రెండవపటము చూడుము. ఇటుల చేయుటవలన వెలుపలి గాలి తిరిగ లోపలికి వచ్చిచేరును. ఇటులనే వెనుకకుముందునకు

మిగులునకు ౦గి పాకులవొప్పున నీశరీరబలము నుండి ముందరకి నెట్టుట, నీశరీరభారము తగ్గించి వెనుకకువచ్చుట, ఈరీతిని శ్వాస కలుగునట్టి యత్నము చేయుచుండుము.


---

## డాక్టర్ సిల్వెస్టరువిధానము.

ఈవిధానముయొక్క అననుకూలములు:

(1) ఓపిక మిక్కిలి గావలసి యుండుట


(2) వెలకలపరుండబెట్టినయెడల నాలుక లోనికి కీ[illegible]కొనిపోవుట. శ్వాస కొద్దిగానవచ్చుట. ముక్కుపుటముల నుండియు, గొంతునుండియు, నోటినుండియు, శ్వాసనాళముల నుండియునీరు, కఫము, నురుగు, వాంతి మొదలగునవి వచ్చుట



విధానము — నోటిలో నీరు నురుగు మొదలగునవిదీసి

శుభ్రపరచవలయును. బాధితుని భూమిమీద సమస్థలమున వెల్లకిలగ పరుండబెట్టవలయును, శరీరమునగల బట్టలన్నియు అనగా మెడ మొదలు నడుమువరకుగల బట్టలన్నియు వదులు చేయవలయును. కట్లన్నియు విప్పవలయును. బాధితుని భుజముల క్రింద బట్టలు మడచి ఒక చుట్టమాదిరి చేసి పెట్టవలయును. ( హృదయము పైకియుండునట్లుగను, మెడ చాపియుండునట్లుగను తలక్రిందికి వాలియుండునట్లుగను చేయవలయును ) నాలుకను ముందునకులాగి లోనికి నెట్టుకొని పోకుండ ఏదయిన ఆధారము కల్పించి లేక తర్జని బొటనవ్రేళ్లతో ముందునకులాగి ఇండియారబ్బరుతో గాని దారముతో గాని గడ్డమునకు గట్టవలయును. ఇప్పుడు నాలుకను ముందునకులాగి పట్టుకొనుటకు సాధన మేర్పడినది. దీని నుపయోగించుట చాలసులభము.

అటుల చేసినపిమ్మట బాధితుని తలచెంత పటములో చూపింపబడినరీతి మోకాళ్లపై కూర్చుండుము. అతని దండచేతులు తలమీదనుండి పటములో చూపబడిన ప్రకారము వచ్చునట్లు చేయుము. ఇది లోనగల గాలిని బైటకు వెడలజేయుటకు సాధనమగును. ఈస్థితియందు రెండుసెకండ్ల కాలముంచి మరల ముందటికి స్పర్శ్వు ! ( ఒరెంక బొక్క ) లను రాదుకొనుచు మోచేతి మడతలు కదుపున కానుకొని పట్టలుమొదలుకొని వాణులు హృదయము పైకి యుండునట్లు ఈక్రింది



పటములో చూపింపబడినట్లు కూర్చుండి నీబలమును వినియో
గించుచు ముందరికి తెచ్చి రెండు సెకండ్లు ఉంచవలయును. ఇప్పు
డు వెలపలిగాలి లోపలికి చొరగబడినదని భావింపవలయును. ఇ
టుల నిమిషమునకు పదునైదు సారుల చొప్పున జాగ్రత్తగా సా
వధానముగా యథార్థ శ్వాసవచ్చువరకు చేయుచునేయుం
డవలయును. ఇది బాధితుని కొంచెముకొంచెముగా శ్వాసకలి
గింప జేయును అంతట కదలించుట జరుపుచునే యుండవల
యును; ఎగురుజొమ్ము ఎగురుట, గుండెకొట్టుకొనుట, కంఠనా
ళమునుండి శ్వాసవెడలుట, శ్వాసవచ్చుటకు నిదర్శనము. సూ
క్ష్మముగా శ్వాసవచ్చుచున్నది లేనిది కనుగొనుటకు ముఖ
ముపై ఒక చూచుకొనుటద్దము పెట్టిన దానికి ఆవిరిపట్టును.
అట్లావిరిపట్టుటయే శ్వాస వచ్చుచున్నదనుటకు నిదర్శనము.

# డాక్టర్ బెంజమిన్ హౌవార్డుయొక్క ప్రత్యేక విధానము.

ఈవిధానము బాధితుని చేతుల కేదేని బాధతగిలి చేతులు పట్టలేని స్థితియందున్నపు డుపయోగకరమగును.

ఈవిధానము "సిల్వెస్టర్ విధానమునకంటె విపరీతమైనను సులభసాధ్యముగా దోచును. కాని నిపుణులు కానివారలతో బలవంతముగా నొక్కించి చూచుట అనగా ఒత్తించుట మొదలగునవి బాధితులకు మిక్కిలి అపాయకరములు. ముఖ్యముగా ఈవిధానము బావులలోపడి మునిగిన వారలకు అపాయకరమగును. కేవలము కార్జము వాచుట, లేక నెత్తురు గడ్డకట్టుట, కార్జము బద్దలగుట, ఇటువంటి అననుకూలములు సంభవించినప్పుడు వెలకిలపరుండబెట్టి పటములో చూపినరీతిగా చేయవలయును. కాని వెన్నెముకలకు ఈలవస్త సంభవించెనేని కష్టతరముగా నుండును.

విధానము:— ఉచితమైన స్థలమున బాధితుని వెలకల పరుండబెట్టుము. ఒకగుండ్రముగానుండు గట్టిదిండు అనగా చుట్టలు చుట్టలుగా చుట్టినదిండు. (సిల్వెస్టర్ విధానములో చూపిన తలగడకంటె పెద్దదిగా యుండవలయును) క్రిందివైపు

పెట్టవలయును. హృదయము క్రిందిభాగమున పెట్టిన యెడల రొమ్ము పైకి లేచును. ఈప్రకారము చెప్పి పెట్టించవలయును. బాధితుని ముంజేతులు లలాటమువరకు వచ్చునట్లు లాగవలయును. నడుము మెడ మొదలగు అవయవములలోనుండు బట్టలను తొలగించవలయును. జాగ్రత్తగా నాలుక లోనికి పోకుండ లాగి పట్టుకొనవలయును. బాధితుని సరిగ పడుండబెట్టి కాళ్ళు ముంచిగ చాపునట్లు చేయవలయును. అభిముఖముగా నుండునట్లతనిముఖము సవరించవలయును బాధితుని చేతులవద్ద వ్రేళ్ళతో దుద్దవలయును. స్పర్శ్యవులమీద ఉబికియున్న భాగమున రుద్దుచుండవలయును. కడుపుమీద బొట్టనవ్రేలితో రుద్దబడకుండ జాగ్రత్తగ తోమవలయును. బాధితుని ఇరుప్రక్కలు తోముచుండవలయును. తోము వారి బరువు కొద్దిగా మూపుమ పిదప తనబరువు బాధితునిమీద ప్రవేశపెట్టుచు బాధితునినోరు మూసిబడునరకు రెండుసెకండ్ల కాలము (అనగా మూతబడినపిదప) తోముచుండవలయును. మోకాలు సరిగ చేయబడినపిదప శ్వాస ఆడుచుండును.

ఈ ప్రకారముగా పదునైదు నిముసములవరకు జరుపగ శ్వాస బాగుగా ఆడును. ఉచ్ఛ్వాసనిశ్వాసములు సరిగా ఆడు యొక విధానము.

# అనుబంధము 3

## బార్లీవాటరు.

మంచి బార్లీగింజలను ౨ ఔన్సులు తీసుకొని చల్లని నీట బాగుగా కడిగి ౨ సేర్ల నీళ్ళుబట్టుగిన్నెయందుంచి ఒకటిన్నరపౌండ్ల చల్లని నీరుపోసి అర్ధగంటసేపు మందాగ్నియందు తిన్నగా కాచవలయును. ఈ నీటియందు పాలు పంచదార కలిపిగాని, చల్లార్చి నిమ్మపులుసు ౨౦ లేక ౩౦ చుక్కలువిడిచి కొంచెము పంచదారచేర్చిగాని ఉపయోగింపవచ్చును.

## ఆరోరూటుగంజి.

ఆరోరూటుపిండిని పెద్ద చంచానిండయెత్తి కొంచెము కొంచెము పాలుపోసి పల్చగా కలుపవలయును. $\frac{1}{2}$ పైంటు పాలలో కొంచెము చక్కెరచేర్చి కాచుచు నవి బాగుగా కాగినపిమ్మట నీ ఆరోరూటుపిండిని దానియందు పోయుచు చిక్కనగువరకు కలియబెట్టుచు దింపి త్రాగించవలయును,

## బీఫ్ టీ.

ఇదిపాశ్చాత్యదేశమున గొడ్డుమాంసముతో చేయుదురు

ఇండియాయందు గొడ్డుమాంసము వాడుకయందు లేదు.
కావున దానికిబదులు గొఱ్ఱెమాంసము వాడుదురు. ఒక పౌ
వఃశుభ్రమైన గొఱ్ఱెమాంసము క్రొవ్వు మొదలయినవి లేకుం
డ తీసుకొని చిన్నగా ముక్కలుసరికి మూతయున్న బాణీయందుం
చి చల్లనిసీటిని ఒక పైంటుపోసి బాగుగామూసి పెనముపయిపె
ట్టి పెనముక్రింద మంటయుంచవలయును. లేక ఒక గిన్నెయం
దుంచి మూసికూడ చేయవచ్చును ఇది లోలోన కుములవల
యునే కాని కళపెళ యుడుకగూడదు. అప్పుడప్పుడు కుదిలించు
చు బాగుగా ఉడికినపిమ్మట వడియబోయవలయును. వడియబో
యుట యనగా వెడల్పురంధ్రములుగల వడియబోయుటకనువ
గు సాధనమునుండి వడియబోయవలయును. ఇది చిక్కగా నుం
డును కావున బట్టనుండి వడియబోయ వీలుపడదు వడియబో
సినపిమ్మట వెడలుపు పళ్ళెరమునందుంచి బాగుగా చల్లారనీ
యవలయును. అప్పుడుక్రొవ్వుపదార్థమేమయిన యున్నయెడల
మీదికి అట్టువలె తేలును. ఆ యట్టును తీసివైచి దానియందు
రుచి సువాసన యుండుటకుగాను కొంచెము ఉప్పు, మిరియము
లపొడిని, ఎసెన్స్ ఆఫ్ లెమనును కొంచెము చేర్చవచ్చును. ఇవి
యెప్పటికప్పటికే చేర్చవలయును. కాని మూలపదార్థముతో
చేర్చగూడదు. ఇది యుచ్చునప్పుడెల్ల వెచ్చచేసి యిచ్చుచుండ
వలయును.

## లిన్సీడుటీ.

అరఔన్సు తెల్లఅవిసె (లిన్సీడు) గింజలను ఒకపైంటు తెర్లుచున్న నీటియందు వేసి బాగుగా మూసి రెండుమూడు గడియలు నిప్పుదగ్గరగాని రొట్టెలపొయి చెంతగాని యుంచి తీసి వడియబోయవలయును. దీనియందు నిమ్మరసము ౧౫, ౨౦ చుక్కలు వేసి కొంచెము పంచదార వేసి యీయవచ్చును. చాలాచిక్కగనున్న యెడలమరికొంచెము వేడినీటిని కలుపవలయును. ఇది వేడివేడిగానే ఉపయోగింపవలయును. గొంతు కుత్తికె చెడినవ్యాధుల కిది మంచిగా పనిచేయును.

## వేడినీటిసీసాలనుంచుట.

సీసాలలో సగమువరకు కళపెళ కాగుచున్న నీటినిపోసి దట్టముగా కార్కు (బిరడా) పెట్టి దానిపై దళమైనకంబళము, (ఫ్లానల్) బ్లాంకెటు, చుట్టి కాళ్ళుచేతులకు ఆనునట్లుంచవలయును దీనివలన ఉష్ణము కలుగును. కంబళము, బ్లాంకెటు చుట్టకున్న యెడల దేహము కాలి బొబ్బలెత్తును. ఇది రోగి స్మృతిదప్పియున్నప్పుడు ఉష్ణము కలిగించుట కుపయోగించును.


# నీలగిరి.

ఇది నైజాంరాష్ట్రములోని నల్లగొండ జిల్లా స్థానమునుండి ౧౨ పుటలపై ముద్రింపబడి చక్కగా నడుపబడుచున్న ప్రథమ వారపత్రిక,

సం॥ చందా ౩—౮—౦

అనేక రూపపటములును, అనేక వ్యాసములచే గూర్చుకొనిన నీలగిరి (రక్తాక్షి) ఉగాదిసంచిక వెలువడినది.
బ్రిటిషుఇలాకావారు ముందుగా మనిఆర్డరు పంపవలెను.
వివరములకు: నీలగిరిపత్రికాస్థానము నల్లగొండ—నైజాం.
అనివార్యము.


---

## భవానిఅండుకో

## నల్లగొండ-నైజాం

ఇంగ్లీషుఇలాకానుండిఅన్నివస్తువుల సప్లయిచేయుదుము.



ఎంతచిన్న ఆర్డరునైనను తీసికొనబడును. గడియారములేకాని ఎలక్ట్రిక్ లైటులేకా, అవిఇవి యననేల ప్రతిఒక వస్తువుచేయు గొప్ప వ్యాపారకంపెనీలకు మేము ముఖ్యఖాతాదారులము. అత్యద్భుతమైన పి. ఆర్. జె నాయుడుగారి మెజిక్ గ్రంథములను మెజిక్ సామానులను సప్లయిచేయుటలో సోలుయేజంటుగా నున్నాము. త్వరపడి ఆర్డర్ ఇవ్వవలెను.

# గోలకొండపత్రిక.

(సంపాదకుడు సురవరము ప్రతాపరెడ్డి బి. ఎ. బి. ఎల్. గారు)

ఇయ్యది మొట్టమొదట (నైజాంలో) వెలువడిన అర్ధవారపత్రిక. పెద్ద రాయల్ సైజు ౧౨ పుటలపై చక్కగా నడుపబడుచున్నది. సంవత్సరము చందా ౭—౮—౦

రెడ్డిమహాశయులును, భాషాభిమానులును దీనియెడ నాదరభావము చూపవలెను, పత్రిక నిరాటంకముగా నడుపబడుటకై ఈ క్రింది నిబంధనలను సంఘము వారలేర్పరచినారు. తప్పక ఆంధ్రసోదరులు వీనిని అంగీకరించవలెను.

౧౦౦ వందరూపాయలకన్న నెక్కువనిచ్చువారు రాజపోషకులు

౫౦ ఏబది రూపాయలకన్న నెక్కువ నిచ్చువారు పోషకులు

౨౫ రూపాయలకన్న నెక్కువ నిచ్చువారు అభిమానులు.

ఇట్టివారి నామములు ప్రతి పత్రికయందు ప్రకటింపబడును

సంవత్సరమువరకు పైనిబంధనలలో జేరువారి సేవలోకి పత్రిక నూరకయే సమర్పించుకుందుము. ఈ యుద్యమమునకు సాయపడి కార్యమును నిర్వహించెదరని ప్రార్థన.

గోలకొండప్రెస్ తూర్పుబజారు దక్షిణహైదరాబాదు.

ఈ ముద్రాక్షరశాల ఎలక్ట్రిక్ సహాయమున నడుపబడును. ఆర్డరిచ్చువారికి అనతికాలముననే ప్రింటుజేసి ఇచ్చెదము. అతి చౌకగా అచ్చువేసి ఇవ్వబడును. అనినకాలమునకు తప్పక అందనిచ్చెదము ఒకసారి ఆర్డరిచ్చి చూడుడు?

వివరములకు మేనేజర్ గోల్కొండ కార్యస్థానము.

రెసిడెన్సి హైదరాబాదు (దక్కన్)

# విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాల.

నెమలికొండ, (గజత్యాల)

1 ఈగ్రంథమాల యందు ప్రతి సంవత్సరము నాలుగు ఉత్తమగ్రంథములు ప్రకటింపఁబడును

2 ప్రతిగ్రంథము ఆయావిషయములయందనుభవ ప్రజ్ఞలు గలవారిచే వ్రాయింపఁబడును.

3 ఈగ్రంథమాల నుండి వెడలుగ్రంథములు 1 నవలలు 2 నాటకములు, 3 మహాపురుషుల జీవితములు; దేశచరిత్రలు, 4 శాస్త్రములు. [ శాస్త్రములనగా వ్యవసాయ, పారిశ్రామికాదికములు. ]

4 గ్రంథమాలకు శాశ్వతపు చందాదారుగా చేరినవారికి మొదటిపుస్తకమును సంవత్సరపు చందా మొత్తము నాలుగు రూపాయలు గ్రహించి పంపబడును, అథవా వి.పి.గా మొదటి గ్రంథమును బంపి తక్కిన మూఁడుగ్రంథములు రిజిస్టరుబుకుపోస్టు పార్సెలుగా బంపబడును.

5 సంవత్సరమున కొక యనుబంధగ్రంథము పాఠకుల కుచితముగా నొసగబడును,

6 ఇదివరకీగ్రంథమాలయందు ప్రకటింపబడిన రుద్రమదేవి, బ్రాహ్మణసాహసము (మొదటిభాగము) భక్తిసారచరిత, అనురాగవిపాకము, వీరావేశము, శౌర్యశక్తి, వరాహముద్ర, భ్రమర ఈ రు 6-10-0 వెలగల 8 గ్రంథములను శాశ్వతపు చందాదారులు కోరదలచిన టపాఖర్చులు భరించి 5-8-0 లకీయబడును.

7 శాశ్వతపు చందాదారులు తమ పేరులను రిజిష్టరుచే యించుకొనుటకుగాను 4 అణాలు ప్రవేశపురుసుము చెల్లింపవలయును. వెనకటి గ్రంథములగూడ వారికి రుసుమునియ్యనక్కర లేదు.

8 గ్రంథమాలయందలి గ్రంథములలో విషయప్రబోధకములగు పటములీయబడును. దళసరి కాగిదములపై ముద్రించి చక్కని రాపరు బైండు చేయబడును

9 ప్రస్తుతము కాగితపు వెలలనుబట్టి నూరుపుటలకు 12 అణాల వెల నిర్ణయింపనయినది. ముందుముందు కాగితపు వెల తగ్గినచో పుస్తకము వెల తగ్గింపబడును.

10 చందాదారులగువారికి పుస్తకములను బంపునప్పుడు టపాఖర్చు మేము భరింపగలము; ఇతరులు టపాఖర్చులను స్వయముగా భరింపవలసియుండును.

11 ఈ గ్రంథమాలకు పోషకవర్గముగా జేరినవారు క్రిందివిధమున ధనసహాయము నొనరింపవలసియుండును. వారినామములు ప్రతిపుస్తకమునందును ముద్రింపబడును. అట్టిపోషకులకు ప్రచురింపబడిన ప్రతిగ్రంథమొక్కటికి ఉచితముగా బంపబడును.

సంవత్సరమునకు 100 రూపాయలనిచ్చిన మహారాజపోషకులు
,, 50 ,, రాజపోషకులు
,, 25 ,, పోషకులు
,, 15 ,, సహాయులు

[గ్రంథములను వ్రాసియిచ్చువారు అభిమానులుగా పరిగణింపబడెదరు.]

12 ప్రకటనకర్తలు కోరెదరేని గ్రంథమాలయందలి గ్రంథములయందు వారి ప్రకటనలు ప్రకటించుటకు సగసమైన వెలలు తెలుపబడును.

# పింగిలి రెడ్డి అండ్ కో.

నెమిలి కొండ. తా॥జగత్యాల.

## మాకడదొరకు ఔషధములు.

(౧) అంటురోగ వైద్యౌషధము. ఇది అంటురోగముల
పు మాపుటలో పేరుబొంది యోగ్యతా పత్రికల బడసినది.
యునములలో పుండ్లగుట దేహముయందు పొడలు (మ
లు) పగుళ్ళు దేలుట ఇవన్నియు ఒకేవారములో నయమగును.
మాత్రలుగల బుడ్డి ౧ కి. రూ 3—0—0

(౨) శ్రీ రామప్రసాదగుళిక (౨౦, మేహములు బాపును,
క్షయముల మూమమాత్రలలో నయపరచును. గ్రహణుల న
మను. వీర్యవృద్ధి) 21 మాత్రల డబ్బి ౧కి రు 3—0—0

(3) సువర్ణగుళిక. ప్రతిఇంట నుండతగినది. బుడ్డి
వెల రు 3—0—0

(౪) వసంతహో క్రీం. ఇది వెంట్రుకలకు పనికివచ్చు వేస్
ఆమోఘమైన గుణము. పిక్కిలి సువాసన. చక్కని మ
మాత డబ్బి, సహా రు 0—౮—0 మాత్రమే!

(౫) సుగంధి. ఈపాకెట్టును బట్టపెట్టెలో నుంచిన జిర
మొ॥ కీటకములనుండి గాపాడుటయేగాక అమితమగు
వాసనచే మలదూగునట్లు జేయును మరియు మొ॥ పురుగులకు ను

దురదఁ గజ్జి, మూత్ర కృఛ్రిములకును. ఔషధముగా వాడ వచ్చును. పాకెట్ ౧కి ౦-౨-౦ అణాలు. డజను పాకెట్లును తక్కువ పంపఁబడవు.

(౬) కోమలు హేర్ టానిక్— సువాసనకు వలువనిచ్చి వెంట్రుకల క్రిందముఁ గూర్చి మనోల్లాస కరమగు పరిమళము వెదజల్లు తలనూనె. చక్కని బుడ్డి వెల రు౦-౧౨-౦

(౭) సువాసన చంద్రికా దంతధావన చూర్ణము:— దీనిని వాడుచుండిన, చిగుళ్ళ నొప్పులు; చీము రక్తము, మొదలగునవి మటుమాయమగును. డబ్బి వెల ౦—౮—౦

(౮) విరిక్తి:— ఇది సకల జ్వరములకు పెట్టినది పేరు.
బుడ్డి౧కి ఒకరూపాయి.

(౯) సుగంధ ముక్కుపొడి:— (తల, పార్శ్వపు నొప్పుల దరిమి) మిక్కిలి సువాసననిచ్చును.
రెండు ఔన్సుల బుడ్డి వెల రు ౦—౮—౦

(౧౦) రోమధ్వంసిని. (ద్రావికము) వెంటనే వెంట్రుకలూడును, సీసా ౧కి వెల రు౦—౮—౦

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
T HYDERABAD ( A. P. )

Cl. No. 615.9 Acc. No. 29401

R12V DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

**UNIVERSITY OF HYDERABAD, LIBRARY**

T Acc. No. 29401

Call No. 615.9 R12V

Author [illegible]

Title [illegible]

# UNIVERSITY OF HYDERABAD

**LIBRARY**

**HYDERABAD (A. P.)**

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**